ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698


తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 09.09.2025 | సంపుటి :12 సంచిక : 51 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



# చరిత్రలో ఇలాంటి ఎన్నిక జరగలేదు



## సుదర్శన్‌రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకునే అవకాశాన్ని జారవిడవొద్దు

### చారిత్రక తప్పిదకులుగా మిగలొద్దు • తెలుగు రాష్ట్రాల ఎంపీలకు ఉండవల్లి అరుణ్‌కుమార్ విజ్ఞప్తి

'భారతదేశ చరిత్రలో ఇలాంటి ఎన్నిక మొదటిసారి జరుగుతోంది. ఇది రోటీన్‌గా జరుగుతున్నది కాదు. ధన్‌ఖడ్ ఎందుకు రాజీనామా చేశారో తెలియకుండా పదవి నుంచి తప్పుకున్నారు. ప్రధాని మోడీతో ఏదో జరిగి తప్పుకున్నారని అనుకోవాలి. ఎందుకంటే, మోడీతో ఇబ్బంది లేకపోతే రాజీనామా చేయాల్సిన పనిలేదు. ఒంట్లో బాగోలేకపోతే నాలుగు రోజులు చికిత్స చేయించుకుంటే సరి' అని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ధన్‌ఖడ్ విషయం ఓ మిస్టరీగా మిగిలిపోయిందని, ఇటీవలే ఇల్లు కూడా ఖాళీ చేసినట్టు తెలిసిందని, చాలా తీవ్రమైన మనోవేదనలో ఆయన ఉన్నట్టు స్పష్టమవుతోందని చెప్పారు. బీజేపీ వాళ్లను ఎవరు వ్యతిరేకించినా వారి శిరచ్ఛేదనం చేస్తారని, బీజేపీవారికి ప్రస్తుత రాజ్యాంగం పట్లగానీ, జాతీయ జెండాపైగానీ, సెక్యులర్ నిర్మాణం పట్లగానీ, హిందూ ముస్లింలు, క్రైస్తవులు కలిసుండాలనిగానీ నమ్మకం లేదన్నారు. వందేళ్ల నుంచి వాళ్ల ఐడియాలజీ ఇదే పద్ధతిలో కొనసాగుతోందని, ఆ భావజాలంతో విబేధించినవారు వారికే ఓటువేస్తే చరిత్రలో ద్రోహులుగానే మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. నేడు ఉపరాష్ట్రపతి ఎన్నిక నేపథ్యంలో టీడీపీ, వైసీపీ, జనసేన, బీఆర్ఎస్ పార్టీలనుద్దేశించి ఉండవల్లి పలు అంశాలను ప్రస్తావించారు.



- రాజ్యాంగం ఉండాలా..? బీజేపీ ఉండాలా..?
- రాజ్యాంగాన్ని పక్కనబెట్టి దేశాన్ని పాలించాలనుకునేందుకు మొదటిమెట్టు ఇది
- బీజేపీ పెద్దలతో తిరగబడి, నిలబడే శక్తిలేక ధన్‌ఖడ్ తప్పుకున్నారు
- ఆయనను పారిపోయేలా చేసి ఉపరాష్ట్రపతి ఎన్నికను తీసుకొచ్చారు
- దేశాన్ని ఆక్రమించే ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు ఇదే సరైన సమయం
- మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు

స్పెషల్ కరస్పాండెంట్, జనంసాక్షి : 'అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో సోషలిస్టులు భావాలున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో నిలబడ్డారు. ఏ పార్టీకి చెందినవారు కాదు. ఆయనతో నాకు స్వల్ప పరిచయం ఉంది. ఈ మధ్య కాలంలోనే రెండు సమావేశాల్లో కలిసి పాల్గొన్నాం. రాజ్యాంగం పట్ల నిపుణుడు. దానిపై పూర్తిగా అవగాహన కలిగివున్న సమర్థుడు. ఎన్‌డీయే కూటమి అభ్యర్థికి వ్యతిరేకంగా నిలబెట్టారు. ఇప్పుడు రాష్ట్రంలోని అందరూ ఎంపీలు మద్దతు తెలిపితే ఎలాంటి అభ్యంతరం ఉండదు. కూటమిలో మేము భాగస్వాములం కదా అని టీడీపీ కూడా అనుకోవక్కర్లేదు. ఎందుకంటే ఆ పార్టీ పేరే తెలుగుదేశం పార్టీ. తెలుగువాళ్ల కోసం ఎన్‌టీఆర్ పెట్టిన పార్టీ. ఎప్పుడైతే తెలుగు గడ్డ నుంచి సుదర్శన్ రెడ్డి అభ్యర్థిగా నిలబడ్డారో అప్పుడే ఆయనకు ఓటువేస్తామని మిగతా 2లో..

## నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక




- ఎన్‌డీఏ అభ్యర్థిగా రాధాకృష్ణన్..విపక్ష కూటమి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి
- ఉదయం 10 గం॥ నుంచి సాయంత్రం 5 వరకు కొనసాగనున్న పోలింగ్
- 6 గం॥ల నుంచి ఓట్ల లెక్కింపు..
- ఆ వెంటనే ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ(జనంసాక్షి): జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నికలను తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర మిగతా 2లో..

# గోదావరి జలాలను తరలిస్తాం.. హైదరాబాద్ దాహార్తి తీరుస్తాం




మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

### 'శ్రీపాద ఎల్లంపల్లి' కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కాదు

- మూసీ ప్రక్షాళనను చేపట్టి తీరుతాం
- ఈ ప్రాజెక్టుతో నల్లగొండకు ఊపిరి
- గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు– సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్ట పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు మిగతా 2లో..



### వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

2లో..

### మహిళా ఆర్చర్ చికితకు సీఎం రేవంత్ అభినందన

బంగారు పతకం సాధించేలా శిక్షణకు హామీ

### అందుబాటులోకి కోకాపేట్ నియోపోలీస్ ట్రంపెట్

లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

### రోడ్డు విస్తరణలో భాగంగా సీఎం ఇంటి ప్రహరీ కూల్చివేత

అందరికీ ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి

సిఎం రేవంత్ రెడ్డిపై పరువునష్టం కేసు..

### బీజేపీ పిటిషన్ డిస్మిస్

కొట్టివేసిన సుప్రీం కోర్టు

వివరాలు 12వ పేజీలో..



# 'తుమ్మిడిహట్టి'కి కట్టుబడ్డాం

### ఆనకట్ట నిర్మాణానికి డీపీఆర్, ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### మహారాష్ట్రతో చర్చల కోసం షెడ్యూల్ ఖరారు • అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

హైదరాబాద్(జనంసాక్షి): తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. తుమ్మిడిహట్టి కోసం సవరించిన డీపీఆర్, ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మహారాష్ట్రతో చర్చల కోసం షెడ్యూల్ ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. నీటిపారుదలశాఖ అధికారులతో ఉత్తమ్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. బ్యారేజీల భద్రత, వినియోగాన్ని నిర్ధరించేందుకు వర్షాకాలం ముందే చర్యలు తీసుకుంటున్నట్లు– మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని ప్రాజెక్టుల్లో దశలవారీగా పూడికతీతకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఉత్తమ్ సూచించారు. సమ్మక్క–సారక్క ఆనకట్ట విషయంపై ఈ నెల 23న టీఏసీ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు– తెలిపారు. నివేదిక సమర్పించడంతోపాటు– ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్‌వోసీ కోసం ప్రయత్నించాలని అధికారులకు సూచించారు. పీఎంకేఎస్‌వై పథకం ద్వారా నిధుల కోసం కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పునరుద్ధరణలో ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం ముందుకెళ్తామని అన్నారు. వరద తగ్గిన వెంటనే ఐఐటీ– లాంటి సంస్థలతో పరీక్షలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. పాలమూరు, రంగారెడ్డి, జూరాల, కల్వకుర్తి ప్రాజెక్టులను ప్రాధాన్యంగా పరిగణించాలి. 4 ప్రాజెక్టుల భూ సేకరణ, పునరావాసం, అటవీ అనుమతులు, పెండింగ్ సమస్యలపై దృష్టి సారించాలి. డిండి, ఎస్ఎల్‌బీసీ, పెండ్లిపాక, నక్కలగండి, కొడంగల్–నారాయణపేట ప్రాజెక్టుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. భూసేకరణ వేగవంతం మిగతా 2లో..

### ఉప రాష్ట్రపతి ఎన్నికలకు

# బీఆర్ఎస్, బీజేడీ డుమ్మా

హైదరాబాద్,భువనేశ్వర్(జనంసాక్షి): ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి నిర్ణయం తీసుకుంది. భాజపా, కాంగ్రెస్ పార్టీలకు సమాన దూరంలో ఉన్నందున ఈ పోలింగ్‌కు దూరంగా ఉండాలని పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఉపరాష్ట్రపతి పోలింగ్ మంగళవారం జరగనుంది. ఎన్డీయే అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పోటీపడుతుండగా.. విపక్ష కూటమి తరఫున తెలంగాణకు చెందిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం జరగనున్న నేపథ్యంలో పలు రాజకీయ పార్టీలు మిగతా 2లో..

### ఓటేయలేమని చెప్పడం

# విడ్డూరం

ఉపరాష్ట్రపతి ఎన్నికకు బీఆర్ఎస్ దూరంపై ఎంపి చామల విమర్శలు

2లో..

### ఇందిరమ్మ ఇళ్లకు, సాగునీటి రంగానికి

# రుణాలివ్వండి

- ఆస్తుల తాకట్టు–, ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో రైతులను ఒత్తిడి చేయొద్దు
- వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో ఆదాయంలో ముందంజ
- బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్(జనంసాక్షి): తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ అని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో తెలంగాణ తొలి స్థానంలో ఉందని చెప్పారు. కర్ణాటక, హరియాణాను అధిగమించి తెలంగాణ మిగతా 2లో..



### రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరం

- కేసీఆర్ వల్లే తెలంగాణలో ఆర్థికసంక్షోభం
- పాలనా పరంగా రాష్ట్రాన్ని నాశనం చేసిన బీఆర్ఎస్
- మేడిగడ్డ కుంగిందని చెబితే ఎదురుదాడి
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చరిత్రలో నిలుస్తుంది
- టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో భట్టి విక్రమార్క

9లో..

### రెండోదశ వడ్డింపులకు

# అమెరికా సిద్ధం

### మాస్కో నుంచి చమురు కొనుగోలు దేశాలనుద్దేశించి ట్రంప్ ప్రకటన

వాషింగ్టన్(జనంసాక్షి): రష్యాకు వ్యతిరేకంగా రెండోదశ ఆంక్షలను విధించేందుకు సిద్ధమవుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం ప్రకటించారు. మాస్కో నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలకు వీటి సెగ తగలొచ్చని ఆయన సూచనప్రాయంగా వెల్లడించారు. రష్యా ఉక్రెయిన్ పై అతిపెద్ద దాడి చేసిన తర్వాత ట్రంప్ నుంచి ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. ఈ దాడిలో ఉక్రెయిన్ ప్రభుత్వ కాంప్లెక్స్‌ను మాస్కో దళాలు ధ్వంసం చేశాయి. ఈసందర్భంగా శ్వేత సౌధంలో జరిగిన సమావేశంలో విలేకర్లు మాట్లాడుతూ రష్యా లేదా చమురు కొనుగోలు దేశాలపై చర్యలు తీసుకొంటారా..? అని ప్రశ్నించారు. దానికి ఆయన అవును అని సమాధానం ఇచ్చారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగడంపై అమెరికా ప్రభుత్వంలో నెలకొన్న అసంతృప్తి ఆయన వ్యాఖ్యల్లో కనిపిస్తోంది. తాజాగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ తాము రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై రెండోవిడత ఆంక్షలు విధించడానికి సిద్ధమవుతున్నట్లు మిగతా 2లో..



### మళ్లీ వీసా కావాలంటే స్వదేశానికి వెళ్లాల్సిందే..

భారతీయులకు అమెరికా మరో షాక్..

9లో..



సామాజిక మాధ్యమాలపై నిషేధంతో..

### అట్టుడుకుతున్న నేపాల్

దేశవ్యాప్తంగా యువత నిరసనలు

ఆందోళనల్లో 14 మంది మృతి..

ఖాట్మండు(జనంసాక్షి): నేపాల్‌లో అక్కడి జెడ్ జనరేషన్ మొదలుపెట్టిన ఉద్యమం అదుపు తప్పింది. సోషల్ మీడియా నిషేధం, అవినీతి వ్యతిరేకంగా ఖాట్మాండులో కొనసాగుతున్న ఆందోళనలు సోమవారం హింసాత్మకంగా మిగతా 2లో..

# బీజేపీ తెలంగాణ కమిటీ ప్రకటన

ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, 8మంది ఉపాధ్యక్షులను నియమించిన అధిష్ఠానం

2లో..

## 'తుమ్మిడిహట్టి'కి కట్టుబడి ఉన్నాం

చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. దేవాదుల ప్రాజెక్టు 3, 6 ప్యాకేజీల పనులు వేగవంతం చేయాలి. తదుపరి కేబినెట్ సమావేశానికి పురోగతి నివేదిక సమర్పించాలి.మరోవైపు ఎస్ఎల్‌బీసీ పనుల కోసం హెలిబోర్న్ సర్వే విషయంపై ఎన్జీఆర్ఐ, హిమాలయన్ హెలీ సర్వీసెస్, జేపీ అసోసియేట్స్ ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృశ్యమాధ్యమ సమీక్ష నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ వద్ద 2 హెలిప్యాడ్‌లను సర్వే కోసం ఉపయోగించు కోవచ్చని అధికారులు తెలిపారు. డీజీసీఏ, ఇతర అనుమతుల పక్రియను వేగవంతం చేయాలని ఉత్తమ్ ఆదేశించారు. క్షేత్రస్థాయి అధ్యయనాలు కొనసాగించాలన్నారు.


## రెండోదశ వడ్డింపులకు అమెరికా సిద్ధం

వెల్లడించారు. రష్యా ఆర్థికవ్యవస్థ కుప్పకూ లితేనే పుతిన్ చర్చల దారిలోకి వస్తారని వ్యాఖ్యానించారు. ఇక అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యేక అధికారాలను వాడి దేశాలపై పన్నులు విధించడం చట్ట విరుద్ధం అని అమెరికా ఫెడరల్ కోర్టు ఇటీవలే పేర్కొంది. దీనిపై ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిం చింది. అయితే అక్కడ కూడా న్యాయ మూర్తులు ఈ తీర్పును సమర్థిస్తే.. టారిఫ్‌ల రూపంలో వసూలుచేసిన సొమ్ములు వెనక్కి ఇచ్చేస్తారా..? అనే ప్రశ్న ఎదురైంది. దీనిపై ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ స్పందించారు. "మేము దాదాపు సగానికి పైగా టారిఫ్ సొమ్ములను తిరిగి ఇచ్చేయాల్సి వస్తుంది. ఇది ఖజానాపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. న్యాయస్థానం చెబితే మేము చేసి తీరాల్సిందే. కాకపోతే సుప్రీంకోర్టులో మేమే గెలుస్తాం" అని స్కాట్ విశ్వాసం వ్యక్తంచేశారు. 1977 అంతర్జాతీయ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్ కింద ట్రంప్‌నకు భారీ టారిఫ్‌లు విధించే అధికారం లేదని ఫెడరల్ కోర్టు తీర్పును ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే.. ట్రంప్ కార్యవర్గానికి అప్పీల్ చేసుకొనేందుకు సమయం ఇస్తూ.. అక్టోబర్ 14వ తేదీ వరకు ఈ ఆదేశాలను నిలిపివేసింది. ఈనేపథ్యంలో ట్రంప్ సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించి తమ వాదనలు వినాల్సిందిగా కోరింది.అమెరికా కొత్త టారిఫ్‌లు అమల్లోకి వచ్చిన నాటినుంచి కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం 70 బిలియన్ డాలర్లను వసూలుచేసింది. ఈ ఏడాది వసూలైన మొత్తం 180 బిలియన్ డాలర్లలో సగం కంటే ఇది తక్కువ. తాజాగా సుప్రీంకోర్టులో కేసు 2026 సంవత్సరం మధ్య వరకు కొనసాగి ప్రతికూల తీర్పు వస్తే.. అమెరికా ప్రభుత్వం చెల్లించాల్సిన మొత్తం 750 బిలియన్ డాలర్ల నుంచి 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ అంచనా వేశారు. ఇది అమెరికా ఆర్థిక పరిస్థితిని ఇబ్బంది పెడుతుందని పేర్కొన్నారు.

## ఓటేయలేమని చెప్పడం విడ్డూరం

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేయలేమని భారత రాష్ట్ర సమితి చెప్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే లోక్‌సభలో బీఆర్ఎస్‌కు సున్నా సీట్లు వచ్చాయని గుర్తు చేసిన ఆయన.. యూరియా ఇవ్వలేదు కాబట్టి ఎన్నికలకు దూరంగా ఉన్నాం, కాంగ్రెస్ పార్టీ భారత రాష్ట్రసమితిని ఇబ్బంది పెడుతోంది కాబట్టి ఎన్నికల్లో పాల్గొనడం లేదని ఉత్తుత్తి కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రెండు విధాలుగా వారు ఎన్నికల్లో పాల్గొనకుండా ఉన్న విధానాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. తెరాసగా ఆవిర్భవించి తెలంగాణ సెంటిమెంట్‌కు దూరంగా భారత రాష్ట్రసమితిగా పేరు మార్చినప్పుడే.. తెలంగాణ అంశాన్ని ఆ పార్టీ మర్చిపోయిందని విమర్శించారు. సుదర్శన్‌రెడ్డి ఏ పార్టీకీ చెందిన వారు కాదని, ప్రజాస్వామ్యం గురించి మంచి అవగాహన ఉన్న వ్యక్తికి ఓటు-వేయకపోవడం, ఎన్నికలకు దూరంగా ఉండటం చూస్తే లోక్‌సభ, రాజ్యసభలో కూడా భారాస అవసరం లేనిదిగా మారిపోయిందని ఎద్దేవా చేశారు.

# చరిత్రలో ఇలాంటి ఎన్నిక జరగలేదు





ధైర్యంగా ప్రకటించవచ్చు. నేరుగా వేయడం ఇష్టలేకపోయినా సీక్రెట్‌గా ఓటు వేయొచ్చు. దీంట్లో విప్‌లు ఉండవు. ఎవరు ఎవరికేశారో కూడా తెలియదు. ప్రతిభా పాటిల్ పోటీచేసినప్పుడు శివసేన పూర్తిగా కాంగ్రెస్ వ్యతిరేకి. అప్పుడు మేము ఎంపీలం. అపోజిషన్ బెంచీలో గట్టిగా మాట్లాడేవారంతా శివసేనలోనే ఉన్నారు. అట్లాంటివారు యూపీఏ అభ్యర్థి ప్రతిభా పాటిల్‌కు ఓటువేస్తామని డైరెక్టుగా చెప్పారు. మహారాష్ట్ర ఆత్మగౌరవం కోసం పుట్టిన శివసేన ఈ గడ్డ బిడ్డకే మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ ఎంపీలు కూడా ఏమాత్రం మొహమాటం లేకుండా జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారికి ఓటేయొచ్చు. దానివల్ల ఏ నష్టమూ ఉండదు' అని సూచించారు.

**గతంలో అలా.. ఇప్పడెందుకిలా..?**

గతంలో చంద్రబాబు కూడా బీజేపీవాళ్లతో చాలా విబేధించారు. ఈ దేశంలోనే మోడీని, బీజేపీని చంద్రబాబు విమర్శించినంతగా మరెవరూ విమర్శించలేదు. దక్షిణాది రాష్ట్రాల్లోనూ అంతే. కానీ ఆయన కాంగ్రెస్ కాదు. ఒక ప్రాంతీయ పార్టీ నుంచి బలంగా బీజేపీని వ్యతిరేకించారు. మసీదులు కూలగొట్టే పార్టీ అని నిలదీసింది చంద్రబాబు ఒక్కరే. కాబట్టి ఉప రాష్ట్రపతిగా తెలుగు బిడ్డను ఎన్నుకునే అవకాశాన్ని వదులుకోవొద్దు. ఇక జగన్‌మోహన్ రెడ్డి పార్టీ ఎన్డీయే అభ్యర్థికి మద్దతు తెలుపుతామని ఎలా ప్రకటించిందో అర్థం కావడం లేదు. రెండు పర్యాయాలు కూటమికి వ్యతిరేకంగా పోటీచేసి, ఇప్పుడు ఏ కారణం చేత బీజేపీకి ఓటేస్తామంటున్నారో తెలియదు. కాంగ్రెస్ పార్టీ ఇష్టం లేదేమో, కానీ సుదర్శన్ రెడ్డి ఏ పార్టీకి చెందినవారు కాదు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ఓ ప్రయత్నంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి నిలబడ్డారు. నిజంగానే నిలబెట్టగలిగే సత్తా ఉన్న వ్యక్తి. మరి ఇంతకన్నా ఆయనను ఎన్నుకునే అవకాశం ఎక్కడొస్తుంది..? వ్యతిరేకుల పట్ల కూడా సరైన నిర్ణయం చెప్పకపోతే ఎట్లా? వైసీపీ ఎందుకిట్లా చేస్తుందో మరి!

**అమిత్ షా కోర్టు ధిక్కరణ**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. కోర్టు తీర్పును జడ్డిగారికి ఆపాదించి మాట్లాడటం దారుణం. ఇది కోర్టు ధిక్కరణ. ఈ విషయంలో ఈపాటికే పార్లమెంటులో చర్చ జరగాలి. సల్వాజుడుం తీర్పును విమర్శించొచ్చుగానీ, తీర్పునిచ్చిన న్యాయమూర్తి కూడా నక్సలైట్ అని చెప్పడం ఏమిటీ? అసలు ఎటుపోతున్నాం మనం..? రాజ్యాంగంలో ఏముందో దానికనుగుణంగా తీర్పు వస్తుంది. తీర్పు తప్పనుకుంటే 2/3 మెజారిటీతో రాజ్యాంగాన్ని మార్చేయొచ్చు. తప్పుడు ఆలోచనతో తీర్పు ఇచ్చారని భావిస్తే పదేళ్ల నుంచి అధికారంలో ఉన్నవారు ఏం చేశారు? వెంటనే రాజ్యాంగ సవరణ చేసి కావాలనుకున్నవారికి ఆయుధాలు ఇవ్వొచ్చని చెప్పొచ్చు కదా..? ప్రైవేటు వ్యక్తులకు ఆయుధాలిస్తామంటే రాజ్యాంగం ఒప్పుకోలేదు. అందుకే సల్వాజుడుంను రద్దుచేస్తూ తీర్పునిచ్చారు. ఇది అందరికీ తెలుసు. రాజ్యాంగపరంగా ఆయుధాలను పట్టుకుని తిరిగే హక్కు కేవలం పోలీసులు, మిలటరీ, పారా మిలటరీ దళాలకే ఉంటుంది. కానీ కొన్ని బ్యాచ్‌లను తయారుచేసి నక్సలైట్లను చంపేందుకు వారికి ఆయుధాలిస్తున్నామని చెప్తే కుదరదు. అదే ప్రభుత్వంలో వాళ్లందరినీ పోలీసులుగా చేర్చుకుంటే ఎవరినీ తప్పుపట్టలేరు. అక్కడున్న గిరిజనులను స్పెషల్ పోలీసుల కింద చేర్చుకుని ఆయుధాలిచ్చుంటే ఆ గొడవ వేరు. కానీ ఎవరికివారు ప్రైవేటు సైన్యాన్ని తయారు చేసుకుంటే కుదరదు. ఇదంతా గుర్తించకుండా అమిత్ షావంటి సీనియర్ రాజకీయ నేత కోర్టు తీర్పును తప్పుబడుతూ మాట్లాడటం ఆశ్చర్యం కలిగించింది. ఎటుపోతున్నామో ఆలోచించుకోవాలి. మొత్తం వ్యవస్థలను చెప్పుచేతల్లో పెట్టుకునే ప్రయత్నంలో భాగంగానే ఈరోజు రాధాకృష్ణన్‌ను తీసుకొచ్చారు. ధన్‌ఖడ్ చేత కచ్చితంగా రాజీనామా చేయించారనే అంటాను. అందుకే ఆయన కూడా మాట్లాడటం లేదు. ఏ కారణమూ చెప్పడం లేదు. ఎన్నో అపోహలు వ్యాపిస్తున్నప్పటికీ సమాధానం చెప్పడం లేదంటే.. పైవాళ్ల ఆదేశానుసారమే ఆయన తప్పుకున్నారు. వాళ్లతో తిరగబడి, నిలబడే శక్తి లేక మౌనంగా మారిపోయారు. ఇంకొకర్ని తీసుకొచ్చారు. ఇది ఏరకమైన మార్పు..? నెగ్గలేని పరిస్థితిలో ఎన్నిక ఇదీ.. ఆలోచించండి ఒక్క విషయం మరిచిపోకండి, ఆర్ఎస్ఎస్ అనేటువంటి మాతృసంస్థ, దానికి సంబంధించినటువంటి భగవద్గీత, బైబిల్, ఖురాన్ ఏంటంటే.. పాంచజన్యం అని తెలుగులో ఉంది, బంచ్ ఆఫ్ థాట్స్ అని గురూజీ గోల్వార్కర్ ఏదైతే రాశారో అదే ఆదర్శం. వరుసగా దానిని అమలు చేస్తూ వస్తున్నారు. ముస్లింలు, క్రిస్టియన్లు ఈ దేశంలో ఉండటానికి అర్హత లేదని ఆయన స్పష్టంగా రాశారు. అలాగే కమ్యూనిస్టులు, సోషలిస్టులకు కూడా దేశంలో ఉండే హక్కులేదు. ఇది మన ప్రాథమిక సనాతన ధర్మానికి వ్యతిరేకం అని ఆయన చెప్పిన మాటలను టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్ అంగీకరిస్తే వారికి ఓటేయండి. ఇది చిన్న ఎన్నిక కాదు, ఇలాంటి ఎన్నిక భారతదేశంలో ఇప్పటివరకు రాలేదు. ఇది రాజ్యాంగం ఉండాలా..? బీజేపీ ఉండాలా అని తేల్చే ఎన్నిక..! రాజ్యాంగాన్ని పక్కనబెట్టి దేశాన్ని పాలించాలనుకునే బీజేపీ ఆలోచనకు మొదటి మెట్టు ఇది. ఇప్పటివరకు డెమోక్రటిక్‌గా వచ్చారు. వైస్ ప్రెసిడెంట్‌ను పారిపోయేలా చేసి ఎన్నిక తీసుకొచ్చారు. పూర్తి మెజారిటీ ఉన్న సమయంలో తీసుకురాలేదు. మీరు కూడా వేస్తే తప్ప నెగ్గని పరిస్థితుల్లో ఎన్నికను అనివార్యం చేశారు. ఆలోచన చేయండి.

**నాడు బ్రిటీషోళ్లు.. నేడు బీజేపోళ్లు..**

'బీజేపీవారి ఆలోచన కరెక్టు, ఆర్ఎస్ఎస్ భావజాలం కరెక్టు, గురూజీ గోల్వార్కర్ చెప్పింది చాలా కరెక్ట్ అని అనుకుంటే వాళ్లకే ఓటేయండి. నేను ఎవర్నీ తప్పుపట్టడం లేదు. బీజేపీ ఎలాగో తమ ఐడియాలజీ ఇదే అంటుంది. అలాంటప్పుడు మనమేం అనగలం..? వాళ్లను పంపించేస్తాం.. ఈ భావజాలం ఉన్నవాళ్లను బతకనివ్వం అనడం సరికాదు. ఇది సెక్యూలర్ పాలసీ కాదు. కానీ బీజేపీవాళ్లు ఈడీ, సీబీఐ అంటూ భయపెట్టి.. ఏరకంగానైతే బ్రిటీష్‌వాళ్లు ఈ దేశాన్ని స్వాధీనం చేసుకున్నారో, ఏరకంగా గజినీ, ఘోరీ మహ్మద్ వంటివాళ్లు అక్కడిక్కడి గొడవలను ఆసరాగా చేసుకున్నారో.. అదేరకంగా దేశాన్ని బీజేపీ ఆక్రమణ చేసేందుకు ప్రయత్నిస్తుందేమోనని అనుమానం. ఇలాంటివి ఆపాలని అనుకుంటే ఇదే సరైన సమయం. సరైన అవకాశం. దయచేసి ఆలోచించండి. మీకు ఏది నచ్చితే అది' అంటూ ఉండవల్లి అరుణ్‌కుమార్ వ్యాఖ్యానించారు.

## ఉప రాష్ట్రపతి ఎన్నికలకు బీఆర్ఎస్, బీజేడీ డుమ్మా

తమ నిర్ణయాలను ప్రకటిస్తున్నాయి. ఈ ఎన్నికలకు దూరంగా ఉండనున్నట్లు ఇప్పటికే భారత రాష్ట్ర సమితి ప్రకటించగా.. తాజాగా ఒడిశాలోని ప్రధాన ప్రతిపక్షపార్టీ బిజూ జనతాదళ్ సైతం అదే వైఖరిని అవలంబిస్తూ నిర్ణయం తీసుకుంది. మంగళవారం జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నిక ఓటింగ్‌లో తమ పార్టీ ఎంపీలు దూరంగా ఉంటారని బీజేడీ రాజ్యసభ ఎంపీ సస్మిత్ పాత్రా దిల్లీలో వెల్లడించారు. పార్టీ ఎంపీలు, రాజకీయ వ్యవహారాల కమిటీ(పీఏసీ)తో సంప్రదింపుల అనంతరం బీజేడీ అధినేత, మాజీ సీఎం నవీన్ పట్నాయక్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు దిల్లీలో ప్రకటించారు. భాజపా నేతృత్వంలోని ఎన్డీయే, కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమిలకు తమ పార్టీ సమాన దూరం కొనసాగించాలనే విధానంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తమ దృష్టి అంతా రాష్ట్రాభివృద్ధి, 4.5 కోట్ల మంది ప్రజల అభ్యున్నతిపైనేనని పాత్రా స్పష్టం చేశారు. బిజూ జనతాదళ్‌కు రాజ్యసభలో ఏడుగురు ఎంపీలున్నారు. ఉపరాష్ట్రపతి పోలింగ్ మంగళవారం జరగనుంది. ఎన్డీయే అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పోటీపడుతుండగా.. విపక్ష కూటమి తరఫున తెలంగాణకు చెందిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి బరిలో ఉన్న విషయం తెలిసిందే.

## నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు.అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు- భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు- లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ- చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు.ఉభయసభల్లో ఎన్డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది.


తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
**ఫారం -7**
కలెక్టరు/సంయుక్త కలెక్టర్/ ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ)/ ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ)
(చట్టం 30/2013లోని సెక్షన్ 19(1)లోని సబ్ రూల్ (1) రూల్ 25 ప్రకారం)
**రూఢీ ప్రకటన**

గెజిట్ నెం.67/2025 తేది:03-09-2025
జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.ఙ4/2302/2025 తేది:28-08-2025
ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), తేది:26-08-2025
యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.ఎ/18/2025

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్ యాదాద్రి-భువనగిరి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్టపరిచిన యాదాద్రి-భువనగిరి జిల్లా భువనగిరి మండలం నందనం గ్రామములో విస్తీర్ణము ఎ.6-28½ గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాది గాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమై యున్నదని నిర్ణయించినారు.

కావున యాదాద్రి-భువనగిరి జిల్లాలో భువనగిరి మండలం నందనం గ్రామములో విస్తీర్ణం ఎ.6-28½ గుంటల భూమి ప్రయోజనార్థం బునాది గాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ భూమి అవసరమైనందున ఈ క్రింది చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన (డిక్లరేషన్) జారీచేయనైనది.

షెడ్యూలు

జిల్లా:యాదాద్రి భువనగిరి మండలం: భువనగిరి గ్రామం: నందనం

| సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | చెట్లు/ కట్టడములు |
|---|---|---|---|---|
| 52 ఖుష్కి/లావుని పట్టా 0.01½ | జిట్ట మైసిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి | జిట్ట మైసిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి | 0.01½ | మోదుగ (02) |
| 85 ఖుష్కి/పట్టా 1.25½ | గొర్ల కవిత భర్త వైకుంఠం | గొర్ల కవిత భర్త వైకుంఠం | 0.15½ | - |
| | యెల్లంల బాలయ్య తండ్రి బాలయ్య | యెల్లంల బాలయ్య తండ్రి బాలయ్య | 0.10 | శీతాఫలములు(10) |
| | గొర్ల మల్లమ్మ భర్త బిక్షపతి | గొర్ల మల్లమ్మ భర్త బిక్షపతి | 0.20 | - |
| | గొర్ల వైకుంఠము తండ్రి పర్వతాలు | గొర్ల వైకుంఠము తండ్రి పర్వతాలు | 0.20 | - |
| 86 ఖుష్కి/పట్టా 03.07½ | యెల్లంల బాలయ్య తండ్రి బాలయ్య యెల్లంల ఆయిలయ్య తండ్రి రామయ్య | యెల్లంల బాలయ్య తండ్రి బాలయ్య యెల్లంల ఆయిలయ్య తండ్రి రామయ్య | 0.30½ | వేప (02), శీతాఫలములు(08) |
| | గొర్ల వైకుంఠము తండ్రి పర్వతాలు | గొర్ల వైకుంఠము తండ్రి పర్వతాలు | 0.20 | శీతాఫలములు(04) |
| | గొర్ల మల్లమ్మ భర్త బిక్షపతి | గొర్ల మల్లమ్మ భర్త బిక్షపతి | 0.25 | - |
| | గొర్ల భారతమ్మ భర్త బాలయ్య | గొర్ల భారతమ్మ భర్త బాలయ్య | 0.25 | - |
| | గొర్ల బాలయ్య తండ్రి మల్లయ్య | గొర్ల బాలయ్య తండ్రి మల్లయ్య | 0.25 | - |
| | నోముల బిక్షపతి తండ్రి సోమయ్య | నోముల బిక్షపతి తండ్రి సోమయ్య | 0.20 | పెద్ద మాను (01) |
| 92 ఖుష్కి/పట్టా 0.31 | యెల్లంల రామయ్య తండ్రి ఆదవయ్య | యెల్లంల రామయ్య తండ్రి ఆదవయ్య | 0.09 | - |
| | గొర్ల రామయ్య తండ్రి నర్సయ్య | గొర్ల రామయ్య తండ్రి నర్సయ్య | 0.12 | - |
| | గొర్ల నర్సయ్య తండ్రి యాదయ్య | గొర్ల నర్సయ్య తండ్రి యాదయ్య | 0.10 | - |
| 93 ఖుష్కి/పట్టా 1.03 | నేలపట్ల కిష్టయ్య తండ్రి యాదయ్య | నేలపట్ల మల్లయ్య తండ్రి కిష్టయ్య ఎన్. సోములు, పుండరీకం | 0.10 | [illegible] |
| | గొర్ల మల్లయ్య తండ్రి మల్లయ్య | గొర్ల భగవంతు తండ్రి రామయ్య గొర్ల నర్సయ్య తండ్రి మల్లయ్య | 0.08 | [illegible] |
| | గొర్ల లక్ష్మి ప్రసన్న భర్త శ్రీశైలం | గొర్ల లక్ష్మి ప్రసన్న భర్త శ్రీశైలం | 0.06 | - |
| | గొర్ల మల్లయ్య తండ్రి మల్లయ్య | గొర్ల లక్ష్మి ప్రసన్న భర్త శ్రీశైలం | 0.03 | - |
| | గొర్ల పరమేష్ తండ్రి నర్సయ్య | గొర్ల రాములు తండ్రి నర్సయ్య | 0.16 | - |
| | | మొత్తం విస్తీర్ణం | 06-28½ | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునరావాసం కల్పించబడు విస్తీర్ణం శూన్యం.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యాదాద్రి-భువనగిరి జిల్లా నందు కార్యాలయపు పనివేళల నందు చూసుకొనవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ (ప్రాజెక్టు), యాదాద్రి భువనగిరి జిల్లా | సం/- జాయింట్ కలెక్టర్ యాదాద్రి భువనగిరి | సం/- జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR RO.No.586/LA/PP/Advt/Pub/2025-26


## ఇందిరమ్మ ఇళ్లకు, సాగునీటి రంగానికి రుణాలివ్వండి

రికార్డు సాధించిందని పేర్కొన్నారు. వార్షిక రుణ ప్రణాళికలో రాష్ట్రం మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం సాధించింది. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు ఇవ్వాలి. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వండి. ఆస్తుల తాకట్టు-, ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో రైతులను ఒత్తిడి చేయవద్దన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావిస్తున్నాం. అన్నదాతల పక్షాన రుణమాఫీ, రైతుభరోసా పేరిట బ్యాంకులకు రుణాలు జమ చేశాం. రూ.30 వేల కోట్లు- రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్రప్రభుత్వం జమ చేసింది. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అని భట్టి విక్రమార్క తెలిపారు.

## రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరం

హైదరాబాద్(జనంసాక్షి):బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై భట్టి విక్రమార్క మరోసారి నిప్పులు చెరిగారు. పాలన పరంగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నాశనం చేసిందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మేడిగడ్డ అంశంపై తాము మాట్లాడితే.. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని తెలిపారు. మేడిగడ్డ కుంగిందని వాస్తవాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నేతలు తప్పుపడుతున్నారన్నారు. హరీష్ రావు, సంతోష్ రావులు కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకోవడం వల్లే.. కేసీఆర్ రెండో సారి తన కేబినెట్‌లో హరీశ్ రావును అవకాశం ఇవ్వలేదని ఆయన వివరించారు. తెలంగాణలో పాలనతోపాటు- ఆర్థిక పరంగా గాడిన పెడుతున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళు పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు.. అధికారంలోకి రాగానే రుణ మాఫీ చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- రైతు భరోసా కింద ఇచ్చామన్నారు. దేశంలోనే రైతులకు ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. దాదాపు రూ. లక్ష కోట్లు- సంక్షేమ కోసం ఖర్చు చేసిందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ కుల గణన చేస్తామన్నారని.. ఆ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కుల గణన చేసి చూపించామని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇక స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల కోసం బిల్లులు తీసుకొని వచ్చామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. రిజర్వేషన్లకు ముకుతాడు వేసిందని విమర్శించారు. ఎల్లంపల్లి, నెట్టెంపాడు ,శ్రీశైలం, నాగార్జున సాగర్, దేవాదుల ప్రాజెక్టులు మనమే నిర్మించామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసికట్టు-గా పనిచేసి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వ పదవిలో ఏదో ఒకటి తప్పకుండా వస్తుంది. కాంగ్రెస్ పార్టీ అజేయంగా ఉండేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేపట్టే ప్రతి పనికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు-కేబినెట్ అంతా అండగా ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించేందుకు, సవాళ్లను ఎదుర్కొని న్యాయం చేసేందుకు ముందుకు వెళ్తున్నాం. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని భారత రాష్ట్ర సమితి పెట్టింది. 42 శాతం రిజర్వేషన్ బిల్లును భాజపా రాష్ట్రపతి దగ్గర ఆపింది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి, భాజపా కుట్ర దాగి ఉందని భట్టి విమర్శించారు.

# గోదావరి జలాలను తరలిస్తాం.. హైదరాబాద్ దాహార్తి తీరుస్తాం



కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళుతున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారుపేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా. హైదరాబాద్ నగరంలో డ్రైనేజీల నీరు, కంపెనీల కాలుష్యం మూసీలో కలవకుండా ఈ నిర్ణయం తీసుకున్నాను. ఆ నీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీలు పెట్టడం జరిగిందన్నారు. గేట్ వే ఆఫ్ డిల్లీ, గేట్ వే ఆఫ్ ముంబై ఉంది. ఇప్పుడు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ కూడా ఉంటది. హైదరాబాద్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలి. అందుకు మీ అందరి సహకారం కావాలి. రాబోయే రోజుల్లో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేద్దాం. ఎవరు అడ్డుకున్నా మన ప్రభుత్వం తిప్పికొడుతుందన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం, పేదోళ్ల రాజ్యం. పేదోళ్లకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాను. 2014 నుంచి బీఆర్ఎస్ ఒక్క చుక్క నగరానికి తీసుకు రావాలనే ఆలోచన చేయలేదని, తాము మరలా అధికారంలోకి వచ్చాక గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు చేసి ముందుకెళుతున్నామన్నారు.తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకున్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళ్ళు తీసుకువస్తామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

## వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

**హైదరాబాద్(జనంసాక్షి):** మేడారం, బాసర ఆలయాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మేడారం అభివృద్ధి పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని, ఈ వారంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని అధికారులకు చెప్పారు. జాతరకల్లా సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మేడారం అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండాలన్నారు

## సామాజికి మాధ్యమాలపై నిషేధంతో అట్టుడుకుతున్న నేపాల్

మారాయి. ఇప్పటిదాకా 14 మంది మరణించగా.. వంద మందికి పైగా గాయాలయ్యాయి. దీంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ఆర్మీని రంగంలోకి దించాల్సి వచ్చింది.నేపాల్ రాజధాని ఖాట్మాండులో జెడ్ జనరేషన్ యువత పెద్ద ఎత్తున అవినీతి, సోషల్ మీడియా నిషేధంపై నిరసనకు దిగారు. అయితే ఇది కేవలం ఖాట్మాండుకే పరిమితం కాలేదు. పోఖరా, బుట్వాల్, ధరణ్, ఘోరాహీ వంటి ప్రధాన నగరాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ ఆందోళనల్లో ఇప్పటిదాకా 14 మృతి చెందగా.. వంద మందికిపైగా గాయపడ్డట్లు సమాచారం.సోమవారం ఉదయం ఆందోళనకారులు పార్లమెంట్ వద్ద బారికేడ్లు తోసుకుని లోపలికి చొచ్చుకుపోయే ప్రయత్నం చేశారు. పార్లమెంట్‌లో పలు చోట్ల నిప్పు పెట్టేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నంలో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పింది. రబ్బరు బుల్లెట్లు, టియర్ గ్యాస్ భారీగా ప్రయోగించడంతో.. పలువురు మృతి చెందారు. నిరసనకారులు మరింత రెచ్చిపోవడంతో ప్రభుత్వం సైన్యాన్ని రంగంలోకి దించింది. ప్రధాని కె.పి. శర్మ ఓలి స్వస్థలం ధమాక్‌కూ ఈ నిరసనలు విస్తరించాయి.కిందటి ఏడాది ఆగస్టు/సెప్టెంబర్ సమయంలో నేపాల్ సుప్రీం కోర్టు.. అన్ని సోషల్ మీడియా సంస్థలు నేపాల్‌లో నమోదు కావాలి అని ఆదేశించింది. స్థానిక ప్రతినిధిని నియమించాలని, గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ ఆఫీసర్.. కంప్లయన్స్ ఆఫీసర్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. అయితే సుప్రీం కోర్టు తీర్పు అమలు విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై విమర్శలొచ్చాయి. ఈ ఏడాది మార్చిలో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు 30 రోజుల గడువు ఇచ్చింది. ఆపై ఆగస్టు 27న చివరికి.. 7 రోజుల గడువుతో అధికారిక నోటీసు ఇచ్చింది. చివరకు సెప్టెంబర్ 4న 26 అప్లికేషన్‌లను(యాప్‌లను) బ్లాక్ చేసి పడేసింది.ప్రభుత్వ చర్యలను యువత సెన్సార్‌షిప్‌గా, అవినీతిని కప్పిపుచ్చే ప్రయత్నంగా అభివర్ణిస్తోంది. ఈ క్రమంలో నేపాల్‌లో కోర్టు తీర్పు ప్రకారం రిజిస్టర్ అయిన టిక్‌టాక్ లాంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. అదే సమయంలో.. రాజకీయ నాయకుల పిల్లలు విలాసవంతమైన జీవితం గడుపుతున్న వీడియోలు వైరల్ చేస్తున్నారు. పొలిటికల్ నెపోటిజానికి తాను వ్యతిరేకమని చాటి చెబుతున్నారు. నేతల పిల్లలకేమో బంగారు భవిష్యత్తు అని.. మరి తమ పరిస్థితి ఏంటని? నిలదీస్తున్నారు. ఈ క్రమంలో.. రోడ్డెక్కి ఆందోళనలకు దిగారు. కొసమెరుపు ఏంటంటే.. టిక్‌టాక్‌ను కిందటి ఏడాది నేపాల్ బ్యాన్ చేసింది. అయితే ప్రభుత్వ మార్గదర్శకాలను అనుగుణంగా వ్యవహరించడంతో ఆ బ్యాన్‌ను ఎత్తేసింది. ఇప్పుడు అదే ప్లాట్‌ఫారమ్ ప్రభుత్వ వ్యతిరేక నిరసనలను ఉవ్వెత్తున సాగేలా చేస్తోంది.నిరసనల్లో.. ఆందోళనకారులపై పోలీసులు వాటర్ క్యానన్‌లు, టియర్ గ్యాస్, రబ్బర్ తూటాలు ప్రయోగించారు

## బీజేపీ తెలంగాణ కమిటీ ప్రకటన

**ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, 8మంది ఉపాధ్యక్షులను నియమించిన అధిష్టానం**

హైదరాబాద్(జనంసాక్షి):బీజేపీ తెలంగాణ కమిటీని ప్రకటించింది. 8 మందికి వైస్ ప్రెసిడెంట్లుగా.. ముగ్గురికి ప్రధాన కార్యదర్శులుగా అవకాశం ఇచ్చింది. వీరితో పాటు- 8 మందిని కార్యదర్శులుగా నియమించింది. ఒకరికి -ట్రెజరర్, మరొకరు జాయింట్ -ట్రెజరర్ గా నియమించింది. వైస్ ప్రెసిడెంట్లుగా బూరనర్సయ్య గౌడ్, కాశం వెంకటేశ్వర్లు యాదవ్, బండారి శాంతి కుమార్, జయశ్రీ, కొల్లి మాధవి, గోపి, రాఘునాథ్ రావు, బండ కార్తీక రెడ్డిలను నియమించారు. ఇక ముగ్గురు గౌతమ్ రావు, తూళ్ల వీరేందర్ గౌడ్, వేముల అశోక్ లను ప్రధాన కార్యదర్శులుగా నియమించింది. బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలిగా మేకల శిల్పా రెడ్డి, యువ మోర్చ అధ్యక్షురాలిగా గణేశ్ కుండె, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బస్వాపురం లక్ష్మీనర్సింహా, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా క్రాంతి కిరణ్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా నేనావత్ రవి నాయక్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా గంధమల్ల ఆనంద్ గౌడ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా సర్దార్ జగన్మోహన్ సింగ్ ను నియమించింది.

## మొసలి కన్నీరు కార్చడంలో
# కెటిఆర్ దిట్ట

**ములుగు ఘటనపై మంత్రి సీతక్క ప్రకటన**

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** ములుగు మల్టిపర్పస్ వర్కర్ మైదం మహేశ్ జీతం ఆలస్యానికి ప్రభుత్వానికి సంబంధం లేదని, జీతాన్ని ప్రాసెస్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరిని విధుల్లోంచి తొలగించామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఈ మేరకు ఇవాళ ఒక ప్రకటన విడుదల చేశారు. మైదం మహేశ్ మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం కేటీఆర్ వాడుకుంటున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు రాక సమ్మెలు చేసిన రోజులు ప్రజలు మరిచిపోలేదని అన్నారు. సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా కలెక్టరేట్ల ఎదుట పారిశుధ్య కార్మికులు నిరసనలు చేస్తే పట్టించుకోని కేటీఆర్ ఇవాళ మొసలి కన్నీరు కారుస్తున్నారని చెప్పారు. వేలాది పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల్లాగే ప్రతి నెల జీతాలు చెల్లిస్తున్నామన్నారు. ఇందుకోసం గ్రీన్ ఛానెల్ విధానాన్ని ప్రవేశపెట్టి, జీతాలు ఆలస్యం కాకుండా సమయానికి చెల్లించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడు జీతం వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. మైదం మహేశ్ జీతం ప్రాసెస్ చేయడానికి కారకులైన పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశామని, బిల్ కలెక్టర్ ను విధుల్లోంచి తొలగించామని, అదే విధంగా మహేశ్ కుటు-ంబానికి ఆర్థిక సాయం కూడా అందించామని చెప్పారు. ములుగు నూతన మున్సిపాలిటీగా ఏర్పాటైయ్యిందని, ఈ క్రమంలో పంచాయతీ పద్దు నుంచి మున్సిపాలిటీ శాఖలోకి కార్మికులను మార్చి జీతాల చెల్లింపు పక్రియ కొనసాగుతోందని తెలిపారు.

# అంగన్‌వాడీలకు ఫుడ్ గ్యాప్ ఉండొద్దు

- సకాలంలో సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలి
- గుడ్ల సరఫరాలో లోపాలు జరిగితే కఠిన చర్యలు
- మహిళల భద్రతపై త్వరలో సదస్సు
- మహిళా శిశు సంక్షేమ శాఖ సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క



హైదరాబాద్ (జనంసాక్షి) : అంగన్వాడీలకు ఫుడ్ గ్యాప్ ఉండొద్దని, సకాలంలో సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరుపై మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క సోమవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, డైరెక్టర్ సృజన, సిబ్బంది పాల్గొన్నారు. శాఖలో జరుగుతున్న పనుల పురోగతిపై, అమలవుతున్న పథకాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. సమీక్ష సందర్భంగా మంత్రి సీతక్క అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు సకాలంలో అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. గుడ్లు, పాలు, పప్పు, మంచినూనె, స్నాక్స్, బాలమృతం సరఫరాపై సమీక్ష జరిపారు. అధికారుల నివేదిక ప్రకారం పాలు మినహా మిగిలిన వస్తువులన్నీ 98 శాతం పైగా సరఫరా అవుతుండగా, పాలు మాత్రం గత నెలలో 58 శాతం మాత్రమే సరఫరా అయ్యాయని తెలిపారు. పాల సరఫరా లోపంపై మంత్రి సీరియస్‌గా స్పందించి, పాలతో సహా ఎక్కడా ఫుడ్ గ్యాప్ లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. గుడ్ల సరఫరా విషయంలో మంత్రి సీతక్క అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. 5 జిల్లాలు మినహా మిగిలిన 28 జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు టెండర్లు ఖరారు చేసినట్లు అధికారులు తెలియజేశారు. గుడ్ల సరఫరాలో కలర్ కోడింగ్ తప్పనిసరి అని మంత్రి స్పష్టం చేస్తూ, ప్రతి పది రోజులకు ఒకసారి ఏజెన్సీలు గుడ్లు సరఫరా చేయాలని ఆదేశించారు. లేనిపక్షంలో కాంట్రాక్టులను రద్దు చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం త్వరలో బ్రేక్‌ఫాస్ట్ స్కీం ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. 1261 అంగన్వాడీ భవనాల నిర్మాణానికి లక్ష్యాన్ని నిర్ణయించగా, 1181 కేంద్రాలకు స్థలాలు గుర్తించామని అధికారులు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించి నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి లోపు భవనాల నిర్మాణం పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. స్థానిక కాంట్రాక్టర్లు ముందుకు రాకపోతే నిర్మాణ బాధ్యతలను ఏజెన్సీలకు అప్పగించాలని సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో బల్లలు, సిబ్బంది యూనిఫాంలు, చిన్నారుల యూనిఫాంలు తక్షణం సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహిళల భద్రత అంశంపై కూడా మంత్రి దృష్టి సారించారు. త్వరలో ప్రభుత్వ ఉద్యోగినులు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతో మహిళా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, మహిళల భద్రత కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించనున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. ఈ నెల 19,20 తేదిల్లో మహిళా భద్రత పై చర్చించేందుకు రౌండ్ టెబుల్, మహిళా సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

# చర్లపల్లిలో డ్రగ్స్ పట్టివేత సిగ్గుచేటు

- మహా పోలీసులు వచ్చే వరకు మన పోలీసులకు తెలియదా?
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** మహారాష్ట్ర పోలీసులు వచ్చి 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ ను పట్టుకుంటే తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 12 వేల కోట్ల డ్రగ్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముడుపులు ముట్టాయా అని నిలదీశారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి, ఇక్కడి కంపెనీలో కార్మికులుగా చేరి, నెలల తరబడి పనిచేసి అక్కడ డ్రగ్స్ తయారు చేస్తున్నారని నిర్ధారించారని కేటీఆర్ తెలిపారు. ఆ తర్వాత నీకు, పోలీసులకు సమాచారం లేకుండా 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ పట్టుకున్నారని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. 21 నెలల నుంచి ఆ డ్రగ్స్ కంపెనీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమైనా ముడుపులు ముట్టాయా అని నిలదీశారు. ఇంత మొత్తంలో డ్రగ్స్ దొరకడం భారతదేశంలోనే ఇది రెండో ఘటన అని కేటీఆర్ తెలిపారు. గతంలో గుజరాత్‌లో 21వేల కోట్ల డ్రగ్స్ దొరికాయని కేటీఆర్ గుర్తుచేశారు. దాని తర్వాత ఇప్పుడు హైదరాబాద్ చర్లపల్లిలో 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ దొరికాయని తెలిపారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఇంత డ్రగ్స్ పట్టు-కున్నప్పటికీ తెలంగాణ పోలీసులకు సమాచారం లేకపోవడం సిగ్గుపడాల్సిన విషయమని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి ముడుపులు అందాయేమో, అందుకే చూసి చూడనట్టు ఉన్నారని అనుమానం వ్యక్తం చేశారు. లేదంటే ఎవరు పోస్టులు పెడుతున్నారు.. ఎవరు రీట్వీట్‌లు పెడుతున్నారో చూడటం, గణేశుల దగ్గర కేసీఆర్ పాటలు పెట్టిన డీజే బాక్సులు తీసుకుపోవడంలో బిజీగా ఉన్నారేమో అని ఎద్దేవా చేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్08 (జనంసాక్షి) :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులతో సమీక్షిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక సర్వే త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలనీ సూచించారు. ఇప్పటికే జిల్లాలో 98 శాతం మొక్కలు నాటినట్లు చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ విద్యాసంస్థల్ని సందర్శించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కమర్షియల్ టాక్స్, మైనింగ్ శాఖల రాబడుల్లో పెరుగుదల

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

కమర్షియల్ టాక్స్ శాఖలో 4.7%, మైన్స్ శాఖలో 18.6 శాతం పెరుగుదల కనిపిస్తున్నది ఇతర శాఖల్లో ఆదాయ సమీకరణలో వెనుకబాటు కనిపిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఆదాయ వనరుల సమీకరణ సబ్ కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కమిటీ సభ్యులు, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. భారీ సాగునీటి ప్రాజెక్టుల్లో పూడికతీత పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ పూడిక తీత పనులతో సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుంది, ఇసుక ద్వారా రాష్ట్రానికి ఆదాయం సమకూరుతుందనీ మంత్రి ఉత్తమ్ వివరించారు. మొదట ఒక ప్రాజెక్టులో పూడికతీత కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక తవ్వకం పనులను పూర్తిగా ట్రైబల్ ఏజెన్సీల ద్వారా నిర్వహించాలని మంత్రులు సూచించారు. గిరిజనులకు యంత్ర సామాగ్రి అందుబాటులో ఉండదు ఈ నేపథ్యంలో ఐటీడీఏలోని ఇంజనీరింగ్ విభాగం యంత్ర సామాగ్రి సహాయం అందించాలని మంత్రులు సూచించారు. దీని ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమల తరలింపునకు మూడు వారాల్లో విధి విధానాలు రూపొందించాలని మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణా రావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్, కమర్షియల్ ట్యాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మైన్స్ డైరెక్టర్ శశాంక, స్టాప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం వైఫల్యం వల్లే యూరియా కొరత

- బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారి మద్దతు
- రైతులు ఆందోళన చెందుతున్నా రాజకీయాలు చేస్తున్నారు
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** కేంద్రప్రభుత్వం యూరియా ఇవ్వలేదని, అందుకే సమస్యలు వస్తున్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే యూరియా కొరత వచ్చిందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావుకి ఎరువుల గురించి ఏవిరీ తెలియదని విమర్శించారు. రాంచందర్ రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. ఆయనకు రాజకీయ విమర్శలు తప్పా, రైతుల సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. యూరియా కోసం ఎప్పుడ్కెనా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారా..? అని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డితో సహా మంత్రులు, ఎంపీలు యూరియాపై కేంద్ర ప్రభుత్వం పెద్దలను కలసి విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. యూరియా ఉత్పత్తి, సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని చెప్పుకొచ్చారు. సోమవారం) గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు పాజిటివ్‌గా ఉన్నారని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని.. దాన్ని ఆసరాగా చేసుకుని బీజేపీ, బీఆర్ఎస్‌లు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఆపేశారని గుర్తుచేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు యూరియా కొరతకు బాధ్యత వహించాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. యూరియా సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎరువుల అంశంపై సంబంధిత కేంద్ర మంత్రి స్పందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున పోరుబాట పడుతామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఎరువుల కొరతతో రైతులు ఆందోళనలో ఉన్నారని మంత్రి తెలిపారు. ఎరువుల విషయంలో తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. ఎరువుల తయారీ, సరఫరాపై పూర్తి ఆధిపత్యం కేంద్రానిదే అని రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత రావాలనేది ఉద్దేశం కాదని చెప్పారు. బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎరువుల సమస్య ఉందనేది వాస్తవం అని పేర్కొన్నారు. ఎరువుల బాధ్యత వహించాల్సిన వాళ్లు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. రైతులకు సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఏవిరీ లేదని అన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్దేశపూర్వకంగా 4 నెలలుగా ఉత్పత్తి జరగట్లేదని విమర్శించారు. రామగుండం కర్మాగారం ఉత్పత్తి చేసి ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, రాష్ట్రానికి 11 లక్షల టన్నులకు గాను 5.2 లక్షల టన్నుల ఎరువులే వచ్చాయని తెలియజేశారు. ఎరువుల వైఫల్యం బాధ్యత బిజెపి తీసుకోవాల్సిందేనని రాజకీయ కక్ష ఉంటే రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై తీర్చుకోవాలని సూచించారు.

## టోల్ ప్లాజా వద్ద కంటైనర్ దగ్ధం

**నిజామాబాద్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** జిల్లాలోని ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద కంటైనర్ లారీ ప్రమాదవశాత్తు దగ్ధమైంది. డీజిల్ ట్యాంక్ నుంచి మంటలు రావడంతో ఈ ప్రమాదం సంభవించింది. మంటలు భారీగా ఎగసిపడ్డాయి. వాటిని ఆర్పేందుకు టోల్ ప్లాజా సిబ్బంది ప్రయత్నించారు. అనంతరం సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. కంటైనర్ హైదరాబాద్ నుంచి నాగపుర్‌కు పార్సిల్స్ తీసుకెళ్తున్నట్లు గుర్తించారు.

## రద్దయిన నోట్లు భారీగా పట్టివేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలో రద్దయిన పెద్ద నోట్లు భారీ మొత్తంలో పట్టుబడ్డాయి. నారాయణగూడ శాంతి థియేటర్ ఎదురుగా ఉన్న కెనరా బ్యాంక్ వద్ద ఇద్దరిని, వాటర్ వర్క్స్ కార్యాలయం వద్ద ఇద్దరిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 3 బ్యాగుల్లో తనిఖీలు చేయగా.. రూ. 2 కోట్లు విలువ చేసే రద్దయిన రూ.500, రూ.1000 నోట్లను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. తదుపరి విచారణ నిమిత్తం నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# జూబ్లీహిల్స్‌లో తప్పుల్లేని ఓటర్ల జాబితా

- సమగ్ర తుది ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి
- హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితా సమగ్రంగా సిద్ధం చేసేందుకు అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా సెప్టెంబర్ 2, 2025న ప్రచురించామనీ అన్నారు. ముసాయిదా జాబితా ప్రకారం మొత్తం 139 లొకేషన్‌లు, 407 పోలింగ్ స్టేషన్లు ఉండగా 3 లక్షల 92 వేల 669 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈ జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేసినట్లు, అలాగే తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ వెబ్‌సైట్లలో కూడా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి, పారదర్శకంగా, ఖచ్చితంగా జాబితా సవరణలో భాగస్వాములు కావాలని పార్టీ ప్రతినిధులను కోరారు. సెప్టెంబర్ 17 వరకు దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణకు అవకాశం ఉందన్నారు. జూలై 1, 2025 నాటికి 18 ఏళ్లు పూర్తిచేసుకున్న అర్హులైన పౌరులు, సెప్టెంబర్ 17లోపు తప్పనిసరిగా ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలన్నారు. జాబితాలో ఏమైనా సవరణలు, మార్పులు చేర్పులు చేయాల్సి ఉంటే సెప్టెంబర్ 17లోపు సంబంధిత దరఖాస్తు ఫారాలు సమర్పించాలని చెప్పారు. ఇప్పటి వరకు ఫారం-6, 6ఏ, 7, 8 ద్వారా వచ్చిన 2,855 దరఖాస్తులు , అభ్యంతరాల్లో 8.62 శాతం దరఖాస్తులను పరిష్కరించామని, మిగతా దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని కర్ణన్ తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతి అర్హులైన ఓటరును జాబితాలో చేర్చేందుకు, తప్పులేని ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు రాజకీయ పార్టీల సహకారం అత్యంత అవసరమని అన్నారు. తుది ఓటర్ల జాబితా సెప్టెంబర్ 30, 2025న ప్రచురించ బడుతుందని పేర్కొన్నారు. సమావేశానికి ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కాంటోన్మెంట్ బోర్డు జాయింట్ సీఈఓ పల్లవి విజయవన్ శి, అదనపు కమిషనర్ (ఎలక్షన్స్) మంగళతాయారు హాజరయ్యారు. రాజకీయ పార్టీల తరపున నందేశ్ కుమార్ (బహుజన సమాజ్ పార్టీ), పి. వెంకటరమణ, పవన్ కుమార్ (భారతీయ జనతా పార్టీ), విజయ్ మల్లంగి (ఆమ్ ఆద్మీ పార్టీ), ఎం. శ్రీనివాసరావు (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా-మార్క్సిస్టు), రాజేష్ కుమార్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), వై. జయసింహ, కె. మాధవ్ (భారత్ రాష్ట్ర సమితి), కె. జోగేందర్ సింగ్, ప్రశాంత్ యాదవ్ (తెలుగుదేశం పార్టీ), సయ్యద్ ముస్తాక్ (ఎఐఎంఐఎం) తదితరులు హాజరయ్యారు. సమావేశానికి ముందుగా, హైదరాబాద్ జిల్లాలో జీఐఎస్ ఆధారిత నజరి నక్ష తయారీ కార్యాచరణ ప్రణాళికపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు.

# జాయింట్ పట్టాలకు మోక్షం లేదా?

- జాయింట్ పట్టాల వివరాలు అధికారులకే తెలియకపోవడం విడ్డూరం
- ధరణిలోనూ ఆప్షన్ ఇవ్వలేదు
- భూభారతిలోను అప్షన్ లేక రైతుల తిప్పలు.



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** రేవంత్ సర్కార్ రైతుల కోసం భూభారతి చట్టాన్ని తెచ్చింది. భూభారతి చట్టం అమలు కోసం జీపీఓలను నియమించింది. భూభారతి చట్టం ద్వారా అన్ని రకాల భూ సమస్యల పరిష్కారానికి ఆన్లైన్ లో అప్షన్లను ఇచ్చింది. కాని జాయింట్ పట్టా దారులకు మాత్రం నిరాశే మిగిల్చింది. జాయింట్ పట్టా విడదీయడానికి ఎలాంటి అప్షన్ ఇవ్వక పోవడంతో జాయింట్ పట్టాదారులైన రైతుల్లో ఆందోళన నెలకొంది. భూభారతి చట్టంలో అన్ని సమస్యల పరిష్కారానికి అప్షన్లు ఇచ్చి జాయింట్ పట్టాదారులను మాత్రం విస్మరించడంతో రైతులు నిరాశ చెందుతున్నారు.

ఒక సర్వే నెంబర్ పై ఒకరికంటే ఎక్కువ మంది పట్టాదారుగా ఉంటే అట్టి భూమి జాయింట్ పట్టా అంటారు. ఉదాహరణకు ఇద్దరు, అంతకంటే ఎక్కువ మిత్రులు కలిసి ఒక భూమిని కొనుగోలు చేసి జాయింట్ పట్టా చేసుకునే సందర్భం, ఒకే ఇంట్లోని సోదరులు వివిధ కారణాల వల్ల కుడా జాయింట్ పట్టా చేసుకున్నారు. గతంలో గ్రామాల్లో జాయింట్ పట్టాలు మాములుగా ఉండేవి. అవి ఒక రెవెన్యూ గ్రామంలో చాలా తక్కువగా ఉంటాయి. ఒక్కో రెవెన్యూ గ్రామంలో కేవలం పదుల సంఖ్యలో మాత్రమే జాయింట్ పట్టాలు ఉన్నాయి. మరికొన్ని గ్రామాల్లో అయితే అవి కూడా లేవు. జాయింట్ పట్టాదారులకు పట్టాదారు పాసు పుస్తకం ఇవ్వరు. కేవలం రెవెన్యూ రికార్డుల్లో మాత్రమే వారి పేర్లు కొనసాగుతాయి. ధరణి పోర్టల్ వచ్చాక మాన్యూవల్ రికార్డుల నిర్వహణ లేక పోవడం వల్ల ఆ జాయింట్ పట్టాల వివరాలు కూడా అసలుకే కనబడేవి కావు. అప్పుడు అసలు పట్టాలకు, సాధాబైనామా లకే దిక్కులేదు. ఇంకా జాయింట్ పట్టాల గురించి పట్టించుకున్న నాధుడే లేడు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్ ను రద్దు చేసి భూభారతి చట్టాన్ని తెచ్చింది. కాగా భూభారతి చట్టం అన్ని భూ సమస్యలకు పరిష్కార మార్గాలు చూపెట్టింది కాని జాయింట్ పట్టాలకు ఎలాంటి పరిష్కార మార్గం చూపకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది నష్టపోనున్నారు. జాయింట్ పట్టా కారణంగా పట్టా పాసు పుస్తకాలు రాలేదు. పట్టా పాసు పుస్తకాలు లేని కారణం రైతుబందు, రైతు భీమాకు దూరమయ్యారు. తీరా ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితే ఏర్పడనుంది. జాయింట్ పట్టా దారులు ఇప్పటికి ఉన్నప్పటికీ జాయింట్ పట్టా విడదీయడానికి ఎలాంటి అప్షన్ ఇవ్వక పోవడంతో ప్రజా ప్రభుత్వం అయినా మమ్మల్ని కనికరించాలని కోరుతున్నారు. జాయింట్ పట్టాదారులు దరఖాస్తు చేసుకుంటే పట్టాదారుల ఏకభిప్రాయంతో పట్టా విడదీసి ఎవరికి చెందాల్సిన వాటా వారికి పట్టా చేయాలి. ఒకవేళ పట్టాదారులు మరణిస్తే వారి వారసులందరి ఏకభిప్రాయంతో అయినా పట్టా విడదీస్తే వేలాది మంది రైతులకు ఉపయోగం అవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జాయింట్ పట్టాదారుల సమస్య పరిష్కారం కోసం జాయింట్ పట్టా స్ప్లిట్టింగ్ అప్షన్ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

### జాయింట్ పట్టాపై ఎందుకీ వివక్ష...

ప్రజా ప్రభుత్వం అన్ని భూ సమస్యలకు పరిష్కారం చూపించింది. సాధాబైనామా లకు మోక్షం కలగనుంది. ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న రైతులకు అసైన్మెంట్ కమిటీ ద్వారా భూ పంపిణీ శ్రీకారం చూడతామని ప్రభుత్వం ప్రకటించింది. మరి జాయింట్ పట్టాలపై ఎలాంటి పరిష్కారం చూపకపోవడంతో జాయింట్ పట్టాదారుల్లో ఆందోళన నెలకొంది. జాయింట్ పట్టాల సమస్య పరిష్కారానికి మార్గం చూపెట్టాలని ౧ైతులు కోరుతున్నారు. జాయింట్ పట్టాదారుల వివరాల కోసం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల తహసీల్దార్ పిప్పర శ్రీనివాస్ ను వివరాలు అడగగా జాయింట్ పట్టాల గురించి మాకేం తెలుసు. ఆ వివరాలు మా దగ్గర ఎందుకు ఉంటాయి. ఆ వివరాలు మాదగ్గర లేవు, అవి ఎన్ని ఉన్నాయో కూడా మాకు తెల్వదు. అయినా వాటి గురించి వివరాలు మీకెందుకు అంటూ చిర్రబుర్రులాడారు. రైతులకు న్యాయం చేయాల్సిన అధికారులే ఇలా జాయింట్ పట్టాల విషయాన్ని బహిర్గతం కాకుండా తొక్కిపెట్టి జాయింట్ పట్టాదారులకు అన్యాయం చేస్తున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
9 సెప్టెంబర్ 2025

# కాళోజీ చేసిందే చెప్పిండు..
# చెప్పిందే చేసిండు!



కాళోజీ అనే మూడు అక్షరాలు తెలుగు సాహిత్యం లోకాన్నే కాదు, యావత్ సమాజాన్ని ప్రభావితం చేశాయి. ఆయనది సామాన్య నిరాడంబర జీవితం. ఆయన సామాన్యుల్లో అసామాన్యుడు. తనకు గుర్తింపు కావాలని ఆయన ఏనాడు కోరుకోలేదు. రాజకీయాల్లో ఉంటే ఎన్నో పదవులు పొందేవాడు. అది ఊహాజనితమైన విషయం. అధికారం అంటే ఒక్కరికే లక్షణం ఆయనకు లేదు. అధికారం అంటే ఒత్తిళ్లు, దర్పం, అధికారం మిత్రుల మీద ఉపయోగించడం వంటివి ఉంటాయి. వాటికి ఆయన పూర్తి విరుద్ధం. కాళోజీ ఒక ప్రవక్త, ఒక సూఫీ వేదాంతి, ఒక కబీర్. హక్కుల నేతగా...నీ అభిప్రాయం నేను ఏకీభవించకపోవచ్చు గాని మీ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా ప్రకటించుకునే మీ హక్కు కోసం అవసరమైతే నేను నా ప్రాణం ఫణంగా పెట్టి పోరాడుతానని అన్న ఫ్రెంచ్ మేధావి వోల్టేర్ మాటలు కాళోజీ ఆచరించారంటే అతిశయోక్తి కాదు.

'ఇది పలుకుల భాష కాదు పలుకుబడుల భాష కావాలనేవాడు." తెలంగాణ భాష ఆయనకు ఎంతో ఇష్టం. ఎవరి వాడుక భాషలో వారు రాస్తే బాగుంటుందని చెప్పేది ఆయన సిద్ధాంతం. రిక్షావోడితోనైనా, రాష్ట్రపతితోనైనా ఒకే రీతిలో సంభాషించేవాడు. 'నా గొడవతో' రాసిన కవిత్వమంతా ప్రజల గొడవే. అన్యాయం ఏ రూపంలో ఉన్నా, ఎక్కడ ఉన్నా ఎదిరించడమే ఆయన నైజం. "అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి, అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి" అన్న గొప్ప వ్యక్తి. తన 90 ఏళ్ల జీవితంలో చెప్పిందే చేసేది. చేసింది చెప్పింది. అందుకే ఆయన విశ్వమానవుడు.

కాళోజీకి మనిషన్న, బతుకమన్న చాలా ఇష్టం. మనిషి మనిషిలా జీవిస్తే, ఇంకో మనిషిని మనిషిలా గౌరవిస్తే ప్రపంచం బాగుపడుతుందన్న ఆలోచన ఉన్నవాడు. ఆయన తపనంతా మనిషి కోసమే. "ఈశ్వరుడుని కల్పితంగా నమ్ముతాను. నేను ఆచరించి తీరుతాను. జరిగిందానిని వగచను. జరిగేదానిని తలవను. జరగనున్నది అని ఊహాగానాలు చేయను. వర్తమానంలోనే బతుకుతాను" అంటారు కాళోజీ. బతికినంత కాలం ఆత్మగౌరవంతో బతికిండు. అన్యాయాన్ని, పీడనని ఎదిరించి బతికిండు. నిజాంకి వ్యతిరేకంగా పోరాటాల్లో పాల్గొన్నడు. 1952లో హనుమకొండ పార్లమెంటుకు కాంగ్రెస్ తరఫున పోటీ చేసి ఓడిపోయాడు. తర్వాత ఏ పార్టీ తరఫున పోటీ చేయలేదు. 1958%-%60 మధ్య రెండున్నర సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా ఉన్నాడు. 1977లో ముఖ్యమంత్రి జలగం వెంగళరావు మీద పోటీ చేయడానికి ఎవరు ముందుకు రాకపోతే, కాళోజీ ధైర్యంగా పోటీ చేసి ఎదుర్కొన్నాడు. స్వతంత్ర భారతంలోనూ, తెలంగాణ ఉద్యమంలోనూ జైలుకు పోయాడు. తనకు నచ్చినట్లు బతికిండు. ఎమర్జెన్సీని ప్రశ్నిస్తూ కవితలు రాసిన ఏకైక వ్యక్తి కాళోజీ. విశాలాంధ్ర కావాలని తొలుత కోరుకున్నా, తర్వాత తెలంగాణ సంస్కృతి భాష, యాస వేళాకోళానికి గురైతే బాధపడి, ప్రత్యేక తెలంగాణను సమర్థించి పోరాటం చేశాడు. అతను ఒక మానవతావాది, వైతాళికుడు, ఒక ఓదార్పు, భరోసా కలిగించిన స్వచ్ఛమైన మనిషి. ఒకానొక సమయంలో మాజీ ప్రధాని పీవీ. నర్సింహా రావు మాట్లాడుతూ కాళోజీ ప్రభావం నా మీద గాఢంగా పడిందని ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే కాళోజి ఏమంటాడో అనే భయం వెంటాడుతుందని, నా ఆత్మగా కూర్చున్నాడని అనేవాడంటే.. ఎంత నిక్కచ్చి మనిషి కాళోజీ మనం అర్థం చేసుకోవచ్చు.

నిత్య సత్యవాక్యాలు ఆయన కవిత్వంలో ఎన్నో ఉన్నాయి. "సాగిపోవుటే బ్రతుకు, ఆగిపోవుటే చావు", "ఉదయం కానే కాదనుకోవడం నిరాశ, ఉదయించి అట్లాగే ఉండాలనుకోవడం దురాశ", "హెచ్చు తగ్గులున్న చోట చచ్చిపోవు సమభావం, సమభావం లేని చోట సామ్యవాదం అవుత" ఇలాంటి మాటలు ఎన్నో. అధికార దాహాన్ని, రాజ్యకాంక్షను, తన చేతికర్రతో అదిలిస్తూ, ప్రజల గొడవలన్నీ నా 'గొడవల'ని చేతి సంచిలో వేసుకుని అన్యాయం ఎదిరిస్తూ, ప్రతి ఒక్కరి గుండెల్లో స్వేచ్ఛ పతాకాన్ని ఎగరేయాలని, పరితపించిన ప్రజాకవి కాళోజీ. తన జీవనగీతం అనంత చరణాలతో నిరంతరం బడుగుల బతుకులు అభిషేకించిన వైతాళికుడు కాళోజీ. ఆయన కవిత్వం అంతా ఆయన జీవిస్తున్న సమాజంలో జరిగిన, జరుగుతున్న సంఘటనలకు, ఎప్పటికప్పుడు స్పందించి వేమన వలె చేసిన అభిప్రాయ ప్రకటనలే. "నేను కవిని కావాలని కవిత్వం రాయలేదు. ఆనందమో, విషాదమో కలిగినప్పుడు, నాకు తోచిన మాటలు రాసిన. అది విన్నవాళ్లకు నచ్చింది. అందులో కవిత్వం ఉన్నదని నేను అనలేదు. ఉన్నదని మీరంటే సంతోషమే" అనేవాడు. మనిషిని కేంద్రంగా చేసుకొని, బతుకులు ఆధారం చేసుకుని రాసిందే ఆయన కవిత్వమంతా. ఒకానొక సమయంలో తన ఆరోగ్యం పై డాక్టర్లు సభల్లో మాట్లాడితే చచ్చిపోతావు అంటూ హెచ్చరిస్తే నేను మాట్లాడకుండా ఉంటే ఇప్పుడే చచ్చిపోతాను అని పీడీతుల పక్షపాతిగా నిలిచిన కాళన్ 13,నవంబర్ 2002లో కన్నుమూశారు, తన పార్థివదేహాన్ని వరంగల్ కాకతీయ వైద్యకళాశాల విద్యార్థుల ఉపయోగం కోసమే దానం చేసిన మానవతావాది.

ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిక నేను ఓలక పోసింది సీసాలకొద్ది కాదు పీపాలకొద్దీ. అయినా బుద్ధి జీవుల మెదడు కదలదే. అంటూ నిరాశ భావాన్ని వ్యక్తం చేసారు. ప్రాంతేతరుడు మోసం చేస్తే,


ప్రాంతం పొలిమేరల వరకు తరమికొడుతం.ప్రాంతం వాడు మోసం చేస్తే, ప్రాంతం లోపల పాతిపెడతాం అన్న ప్రజాకవి కాళోజీ నారాయణ రావు 'ఇదీ నా గొడవ' అనే పేరుతో తన ఆత్మకథ రాసుకున్నారు. ఆయా కలలు సజీవ సాక్షాలుగా నిలిచాయి. కేసీఆర్ ప్రభుత్వం వరంగల్ లో నెలకొన్న ఆరోగ్య విశ్వవిద్యాలయానికి అతని పేరు పెట్టి గౌరవించింది. అలాగే హన్మకొండ పట్టణంలో కాళోజీ కళాక్షేత్రం పూర్తి చేయక అవమానం చేసింది. రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొద్దీ రోజుల్లోనే పూర్తిచేసి అభిమానం చాటుకుంది. వరంగల్ నగరానికి నగిషీలా నిలిచింది.

(ప్రజాకవి కాళోజీ జయంతి సందర్భంగా )



**డాక్టర్ సంగని మల్లేశ్వర్,**
విభాగాధిపతి, జర్నలిజం శాఖ,
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్,
సెల్-9866255355

# ఆత్మహత్యలు లేని...
# సమాజం నిర్మించాలంటే!



నేటి సమకాలీన ప్రపంచంలో ఆత్మహత్యలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి.దీనికి కారణాలేంటి? దీనికి కారణం ఎవరు? ఆత్మహత్య చేసుకోవడానికి,ఆ దిశగా ఆకర్షితులు కావడానికి ఎవరైనా ప్రేరేపిస్తున్నారా అనేది ఒక సారి దీనిని మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇందులో ముఖ్యంగా ఆత్మహత్యలతో ఎక్కువగా ఉంటున్నవారిలో యువత శాతం ఎక్కువగా ఉంటుంది.ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 10న జరుపుకుంటారు.ప్రపంచ వ్యాప్తంగా ఆత్మహత్య లను నివారణకోసం ప్రజల్లో అవగాహన కలిగించడానికి 2003 వ సంవత్సరం నుండి ఈ దినోత్సవం నిర్వహించ బడుతుంది.దీనిని అంతర్జాతీయ ఆత్మహత్య నివారణ సంఘం, ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య సహకారంతో నిర్వహిస్తారు. ప్రపంచంలో ఎవరికైనా తమ జీవితంలో వెనక్కి తీసుకోలేనిది గడిచిపోతున్న కాలం. రెండవది ప్రాణం.నేటి ఆధునిక ప్రపంచంలో మనిషి క్షణికావేశంలో ప్రాణం తీసుకుంటున్నాడు.గెలవడం ధ్యేయం కావాలి.కానీ, ప్రతి ప్రయత్నం గెలుపే కావాలని లేదు.ఓటమి ఎదురైనపుడు జీవితం వృధా అనుకుంటే,భవిష్యత్ శూన్యంలా కనిపిస్తుంది.ఆత్మహత్య ప్రయత్నాల వెనుక అత్యంత ముఖ్యమైన కారణాలలో ఒకటి వ్యక్తిగత కారణాలు.వ్యక్తుల మధ్య సంబంధాల విచ్ఛిన్నం చేస్తున్నాయి.ఒంటరితనం వల్ల,కొంతమంది వ్యక్తులకు,విపరీతమైన వేదనను ఎదుర్కొన్నప్పుడు ఆత్మహత్య అనేది చేసుకుంటారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం 2025 యొక్క థీమ్ "ఆత్మహత్యపై కథనాన్ని మార్చడం".

ఈ శక్తివంతమైన ఇతివృత్తం ప్రజలు ఆత్మహత్య గురించి ఆలోచించే మరియు మాట్లాడే విధానాన్ని సవాలు చేస్తుంది.బహిరంగ మరియు నిజాయితీ సంభాషణలను ప్రోత్సహిస్తుంది.ఇది కళంకం, పెంపుడు అవగాహన లేకుండా విముక్తి పొందుతుంది. సాంస్కృతిక వైఖరిని మార్చడం ద్వారా, నిరాశ, ఆందోళన, ఆత్మహత్య ఆలోచనలతో పోరాడుతున్న వారికి మరింత సహాయక మరియు ప్రతిస్పందించే సమాజాన్ని సృష్టించవచ్చు.ప్రపంచవ్యాప్తంగా జరిగే ఆత్మహత్యల్లో 73 శాతం తక్కువ మరియు మధ్య ఆదాయ దేశాలలో జరుగుతున్నాయి.ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచంలో యేటా ఎనిమిది లక్షల మందికి పైగా, అంటే ప్రతి 30 సెకనులకు ఒకరు ఆత్మబలిదానం చేసుకుంటున్నారు. ప్రపంచంలో జరిగే ప్రతీ నాలుగు ఆత్మహత్యలలో ఒకటి భారత్‌లోనే నమోదవుతోంది.కుటుంబ సమస్యలతో 33 శాతం,అనారోగ్యంతో 19 శాతం, మాదక ద్రవ్యాలు, మద్యంతో 7 శాతం, వివాహ సమస్యలతో 5 శాతం, ప్రేమలు, పెళ్లిళ్ల కారణంగా 5 శాతం, రుణభారంతో 4 శాతం,పరీక్షలలో వైఫల్యంతో 1 శాతం,నిరుద్యోగంతో 2 శాతం,కెరీర్ సమస్యలతో 2 శాతం,ఆస్తి వివాదంతో 1 శాతం,పేదరికంతో 1 శాతం ఆత్మహత్యలు నమోదవుతున్నాయి. సాధారణంగా చెప్పాలంటే నేటి కాలంలో ఎక్కువగా మానసిక కుంగుబాటుతో ఆత్మహత్యలు చేసుకొంటున్నారు.ఇందులో ఎక్కువగా 25-35 ఏళ్ళలోపు వారు 33%, 15-25 ఏళ్ళ వయసు గల వారు 23%,35-45 ఏళ్ళ వయసు గల వారు 21% ఉండటం ఆందోళన కలిగించే అంశం.అలాగే ఆత్మహత్యలకు పాల్పడే వారిలో 10-15% మంది క్షణికావేశంతో నిర్ణయం తీసుకుంటున్నారు. మరికొంత మందిని పరిశీలిస్తే పెళ్ళిళ్ళు చేసుకొని చాలీ చాలని జీతాలతో వారి జీవితాలను చీకటిపాలు చేసుకొంటున్నారు.ఎక్కువ మంది మానసిక వైకల్యం,కుంగుబాటు, ఆందోళన,దురలవాట్లకు బానిసవడం వంటి వాటితోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీరిలో ఆత్మహత్య అనే ఆలోచన అప్పటికప్పుడు రాదు.ఏదో ఒక సందర్భంలో సన్నిహితులు,స్నేహితులు కుటుంబ సభ్యుల వద్ద వారు పడుతున్న కష్టాలను వేదనను, వారి దృష్టికి తీసుకు వచ్చినపుడు వారి మాటలను ఇతరులు తేలిగ్గా తీసుకోవడం వల్ల అది ఆచరణ వరకు వస్తుంది. దీనికి ఇతరులు అప్పుడే ధైర్యం చెప్పి అండగా ఉంటే ఆత్మహత్యలు చేసుకునే వారి సంఖ్య ఉండనే ఉండదు.మహామహులకే తప్పలేదు అవమానాలు, అవరోధాలు, ఆటంకాలు అలాంటి వారు ఎలా పైకెదిగారు అనేది ఆలోచించాలి.మన టార్గెట్ ఏదైతే అనుకొంటామో ఆ టార్గెట్ మీద మనసు పెట్టు,జీవితం హాయిగా,ప్రశాంతంగా ముందుకు సాగుతుంది.అందుకే ఆత్మహత్యలు వద్దు,ఆప్యాయత, అనురాగాలే ముద్దు,ఇలాగే అన్నింటినీ భరిస్తు ఒడిదోడుకులను ఎదుర్కోని జీవితాన్ని ముందుకు సాగించాలి.అపుడే జీవితానికి ఓ సార్థకత వస్తుంది.అప్పుడే ఆత్మహత్యలు లేని సమాజం నిర్మితమవుతుంది.ఆ దిశగా అందరూ కృషి చేయాలి.



**డాక్టర్ మోటె చిరంజీవి**
సామాజికవేత్త, విశ్లేషకులు
సెల్ : 9949194327

# హైదరాబాద్‌లో సమగ్ర
# స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రామ్



హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర రాజధానిగా, దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరా ల్లో ఒకటి.ఇది 500 సంవత్సరాల పై చిలుకు చారిత్రక వారసత్వ గల కాస్మోపాలిటన్ నగరంగా ప్రసిద్ధి చెందింది. సాంకేతిక పురోగతికి,ఆర్థిక శ్రేయస్సుకు, ప్రపంచ నగరాల్లో "మోస్ట్ లివబుల్ సిటీ" గా కూడా ప్రసిద్ధి చెందింది. ఐనప్పటికీ ఈ నగరాన్ని కొన్ని సమస్యలు పీడిస్తున్నాయి.వాటిల్లో వర్షాకా లంలో వరదలు, జలాశయ నీటి నిర్వహణ సమస్యలు నగర జనజీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఈ సమస్య లను పరిష్కరించడానికి, తెలంగాణ ప్రభుత్వం "స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రామ్" (ఎస్.ఎన్.డీ.పీ)ను ప్రవేశపెట్టింది. ఈ వ్యాసం (ఎస్ఎన్ డీపీ) యొక్క వివరణ, దాని అమలు, మరియు అంతర్జాతీయ అనుభవాల ఆధారంగా హైదరాబాద్‌లో దీనిని ఎలా సమర్థవంతంగా రూపొందించి అమలు చేయవచ్చో విశ్లేషిస్తుంది.

**స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రామ్: ఒక అవలోకనం:**
(ఎస్ఎన్ డీపీ)అనేది హైదరాబాద్‌లో వర్షపు నీటి నిర్వహణను మెరుగుపర చడానికి, వరదలను నియంత్రించడానికి రూపొందించిన ఒక సమగ్ర పథకం. ఈ కార్యక్రమం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆధ్వర్యంలో అమలు చేయబడుతుంది. 2020లో హైదరా బాద్‌లో సంభవించిన తీవ్రమైన వరదల తర్వాత, నగరంలోని తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాలు, నీటి ఆధారిత నిర్మాణాలు, పాత డ్రైనేజీ వ్యవస్థల లోపాలు స్పష్టంగా కనిపించాయి. ఈ నేపథ్యంలో,(ఎస్ఎన్ డీపీ) ద్వారా 985 కోట్ల రూపాయలతో 60 ప్రధాన పనులను చేపట్టారు, ఇందులో 36 పనులు జీహెచ్ఎంసీ పరిధిలో, మిగిలినవి బయటి ప్రాంతాల్లో ఉన్నాయి.

**(ఎస్ఎన్ డీపీ) యొక్క ప్రధాన లక్ష్యాలు:**
**వర్షపు నీటి నిర్వహణ:** నగరంలోని ప్రధాన నాలాలను ఆధునీకరించడం, వాటి సామర్థ్యాన్ని పెంచడం. తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాలలో నీటి నిల్వను తగ్గించి వరద నియంత్రణ చేయటం నీటి కాలుష్యాన్ని తగ్గించి, సుస్థిర డ్రైనేజీ వ్యవస్థలను అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ సంరక్షణ చేయటం.నగర ఆధునీకరణలో భాగంగా రోడ్లు, వంతెనలు, ఇతర మౌలిక వసతులతో సమన్వయం చేయడం ద్వారా నగర సమగ్ర అభివృద్ధికి కృషి చేయటం. ఈ కార్యక్రమం ద్వారా, నగరంలోని 36 కీలక నాలాలను బలోపేతం చేసి, వర్షాకాలంలో నీరు పొంగిపొర్లకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటారు. ఈ పనులు నీటి ప్రవాహాన్ని మెరుగుపరచడం, చెరువులను రక్షించడం, ఇతర సీవరేజీ వ్యవస్థలను ఆధునీకరించడంపై దృష్టి సారించటం

**కొన్ని అంతర్జాతీయ అనుభవాలు:**
గ్లోబల్ డ్రైనేజీ వ్యవస్థల నుండి పాఠాలను, వారి అనుభవాలతో హైదరాబాద్ లో (ఎస్ఎన్ డీపీ) ని మరింత సమర్థవంతంగా రూపొందించడానికి, అంతర్జాతీయ అనుభవాలను పరిగణనలోకి తీసుకోవడం అవసరం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొన్ని నగరాలు విజయవంతమైన డ్రైనేజీ వ్యవస్థలను అమలు చేసి, వరద సమస్యలను పరిష్కరించాయి. వీటిని హైదరాబాద్‌కు కూడా అనువర్తింప చేయవచ్చు.

**1.సింగపూర్: ABC వాటర్స్ ప్రోగ్రామ్:**
సింగపూర్ యొక్క "ఆక్టివ్, బ్యూటిఫుల్, క్లీన్ వాటర్స్" (ఏబీసీ వాటర్స్) ప్రోగ్రామ్ ఒక ఉదాహరణ. ఈ పథకం ద్వారా, సింగపూర్ నగరంలోని కాలు వలు, నదులు, చెరువులను సమగ్రంగా అభివృద్ధి చేసింది. ఈ కార్యక్రమం నీటి నిర్వహణతో పాటు, పర్యావరణ సంరక్షణ అలాగే ప్రజలకు వినోద సౌకర్యాలను కల్పించడంపై దృష్టి సారించింది. హైదరాబాద్‌లో (ఎస్ఎన్ డీపీ) ఈ తరహా సమగ్ర విధానాన్ని అనుసరించవచ్చు, ఇందులో నాలాలను శుభ్రపరచడం, వాటి చుట్టూ గ్రీన్ స్పేస్‌లను అభివృద్ధి చేయడం, నీటి నాణ్యతను మెరుగుపరచడం మొదలైనవి ఉంటాయి.

**2.లండన్‌లో "సస్టైనబుల్ అర్బన్ డ్రైనేజీ సిస్టమ్స్" (ఎస్.యూ,డీయూ):**
లండన్‌లో అమలు చేయబడిన సస్టైనబుల్ అర్బన్ డ్రైనేజీ సిస్టమ్స్ (ఎస్ యూ.డి.ఎస్) వర్షపు నీటిని సహజంగా నిర్వహించడంలో విజయవంతమై ంది. ఈ వ్యవస్థలు గ్రీన్ రూఫ్‌లు, రెయిన్ గార్డెన్స్, పర్మియబుల్ పేవ్‌మెంట్‌లను ఉపయోగిస్తాయి. ఇవి నీటిని నేలలోకి ఇంకేటట్లు చేస్తాయి. హైదరాబాద్‌లో, ముఖ్యంగా కొత్తగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో, ఇటువంటి సాంకేతికతలను అమలు చేయడం ద్వారా వర్షపు నీటిని సమర్థవంతంగా నిర్వహించవచ్చు.

**3. టోక్యోలో :**
అండర్‌గ్రౌండ్ వాటర్ రిజర్వాయర్స్: టోక్యో నగరం తన అధునాతన భూగర్భ నీటి నిల్వ వ్యవస్థల ద్వారా వరదలను నియంత్రిస్తుంది. ఈ వ్యవస్థలు భారీ వర్షాల సమయంలో నీటిని నిల్వ చేసి, క్రమంగా విడుదల చేస్తాయి. హైదరాబాద్‌లోని మూసీ నది మరియు దాని ఉపనదుల చుట్టూ ఇటువంటి నిల్వ వ్యవస్థలను నిర్మించడం ద్వారా వరదలను తగ్గించవచ్చు.

హైదరాబాద్‌లో (ఎస్ఎన్ డీపీ ) అమలు కోసం కొన్ని సూచనలను సమర్థవంతంగా అమలు చేయడానికి, క్రింది వ్యూహాలను అనుసరించవచ్చు:

**1.సమగ్ర సర్వే, హైడ్రాలిక్ మోడలింగ్ (ఎస్‌యూడీఎస్) :** నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను జియో-రిఫరె న్స్ డేటాబేస్‌తో మ్యాప్ చేయడం అవసరం. హైడ్రాలిక్, హైడ్రోలాజికల్ మోడలింగ్ ద్వారా వరద ప్రమాద ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

**2.సస్టైనబుల్ డిజైన్‌లు:** (ఎస్‌యూడీఎస్) వంటి సాంకేతికతలను అను సరించి, గ్రీన్ రూఫ్‌లు, రెయిన్ గార్డెన్స్, మరియు పర్మియబుల్ ఉపరిత లాలను నగరంలోని కొత్త అభివృద్ధి ప్రాంతాలలో అమలు చేయాలి. ఇవి నీటి ఇంకుదలను ప్రోత్సహిస్తాయి మరియు వరదలను తగ్గిస్తాయి.

**3. నీటి నాణ్యత సంరక్షణ:** నాలాలలో కలిసే కాలుష్యాన్ని తగ్గించడానికి సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను నిర్మించాలి. ఉదాహరణకు, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వద్ద సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు నీటి నాణ్యతను మెరుగుపరుస్తాయి.

**4. సమాజ పాల్గొనడం :** స్థానిక సమాజాన్ని (ఎస్.ఎన్.డీ.పీ.) అమలులో భాగస్వామ్యం చేయడం ద్వారా, నీటి నిర్వహణపై అవగాహన పెంచవచ్చు. ప్రజలు నాలాలలో చెత్త వేయకుండా నిరోధించ డానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

**5. అంతర్జాతీయ సహకారం:** సింగపూర్, లండన్,టోక్యో వంటి నగరాల నుండి నిపుణులను ఆహ్వాని ంచి, వారి అనుభవాలను హైదరాబాద్‌కు అనువర్తించేలా సాంకేతిక సహాయం తీసుకోవచ్చు.

**6. మౌలిక సదుపాయాల సమన్వయం:** (ఎస్ఎన్‌డీపీ)ను హైదరాబాద్‌లోని ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో, ఉదాహరణకు (హెచ్-సిటీ) ఇనిషియేటివ్‌తో సమన్వయం చేయాలి. ఫ్లైఓవర్లు, రోడ్ విస్తరణలు, అలాగే డ్రైనేజీ పనులు ఒకదానితో ఒకటి సమన్వయంగా ఉండాలి.

**సవాళ్లు, పరిష్కారాలు:**
(ఎస్.ఎన్.డీ.పీ) .అమలులో కొన్ని సమస్యలు, సవాళ్లు ఉన్నాయి. వీటికి నిధుల కొరత చాలా ఎక్కువగా ఉంది. భూసేకరణ సమస్యలు, ఇతర సాంకే తిక నైపుణ్య కొరతల సమస్యలు ఉన్నాయి. ఈ సవాళ్లను అధిగమించడానికి, ప్రభుత్వ, ప్రైవేట్-పబ్లిక్ భాగస్వామ్యం (పీపీపీ) మోడల్‌ను అనుసరించ వచ్చు. ఇందులో ప్రైవేట్ కంపెనీలు వైసీపీకి నిధులు, అలాగే సాంకేతిక నైపుణ్యాన్ని అందిస్తాయి. అదనంగా, అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుండి రుణాలు లేదా గ్రాంట్‌లను కూడా పొందవచ్చు.

స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రామ్ హైదరాబాద్‌లో వరద సమస్యలను పరిష్కరించడానికి, సుస్థిర అర్బన్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మించడానికి ఒక ముఖ్యమైన అడుగు. అంతర్జాతీయ అనుభవాల నుండి స్ఫూర్తి పొంది, సమగ్ర సర్వేలు, సస్టైనబుల్ డిజైన్‌లు, మరియు సామాజిక సేవా సంస్థల భాగస్వామ్యం తో పాల్గొనడం ద్వారా, ఈ పథకం ద్వారా నగరాన్ని వరదల నుండి రక్షించడమే కాకుండా, పర్యావరణ సంరక్షణకు అలాగే జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది. హైదరాబాద్, "సిటీ ఆఫ్ లేక్స్"గా దాని గత వైభవాన్ని తిరిగి పొందడానికి (ఎస్ఎన్ డీపీ) ఒక దీర్ఘకాలిక పరిష్కార మార్గంగా నిలుస్తుంది.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
9849328496.

## పరిణామం

డ్రాగన్ మిత్రత్వం
గతంలోన శత్రుత్వం
రాచ భిన్నత్వం
మారిన తత్వం

రేడియమ్
9291527757

# ప్రాచీన గురుకుల విద్యా వ్యవస్థలో లోపాలు- బ్రిటిష్ వారి సంస్కరణలు

భారతదేశ ప్రాచీన విద్యా వ్యవస్థ, ముఖ్యంగా గురుకుల పద్ధతి, ఒకప్పుడు జ్ఞాన సంపదకు ప్రతీకగా నిలిచింది. వేదాలు, ఉపనిషత్తులు, ధర్మశాస్త్రాలు వంటి గ్రంథాల ఆధారంగా రూపొందిన ఈ వ్యవస్థలో విద్యార్థులు గురువు ఆశ్రమంలో నివసిస్తూ, జీవితాన్ని సమగ్రంగా అధ్యయనం చేసేవారు. అయితే, ఈ వ్యవస్థ ఎంత ఆదర్శవంతంగా కనిపించినా, దానిలో లోతుగా పరిశీలిస్తే కొన్ని లోపాలు కనిపిస్తాయి. ఈ లోపాలు సమాజాన్ని కులాల పరంగా విభజించి, విద్యను కొంత మందికే పరిమితం చేశారు. ఆధునిక అవసరాలకు తగినట్లు విద్యా విధానం అభివృద్ధి చెందకుండా చేశాయి. బ్రిటిష్ వలస పాలకులు ఈ లోపాలను గుర్తించి, తమ స్వార్థపరమైన లక్ష్యాలతో కూడిన విద్యా విధానాల ద్వారా వాటిలో కొన్నింటిని సవరించారు. కానీ ఈ సవరణలు నిజంగా భారతీయ విద్యను పూర్తిగా ఉద్ధరించాయాని చెప్పలేము.పైగా మరిన్ని సమస్యలను సృష్టించాయా అనేది విశ్లేషించదగిన అంశం. ఈ వ్యాసంలో గురుకుల లోపాలను పరిశీలించి, బ్రిటిష్ సంస్కరణల ద్వారా జరిగిన కొన్ని మార్పులను విమర్శనాత్మకంగా పరిశీలన చేద్దాం.

గురుకుల వ్యవస్థలో మొదటి, అతి ముఖ్యమైన లోపం దాని సామాజిక వివక్షతా ధోరణి. ఈ వ్యవస్థ కులాధారితంగా రూపొందింది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకు మాత్రమే విద్యావకాశాలు అందుబాటులో ఉండేవి. అది కూడా పురుషులకు మాత్రమే పరిమితంగా ఉండేది. 90 శాతం శూద్రులకు, జనాభాలో దాదాపు సగం భాగం 50 శాతం స్త్రీలకు ఈ విద్యా ఫలాలు లభించలేదు. ఇతర వర్గాలు ఈ వ్యవస్థ నుండి పూర్తిగా మినహాయించబడ్డారు. ఇది సమాజంలో అసమానతలను పెంచింది. విద్యను ఒక ప్రత్యేక వర్గానికి మాత్రమే సొంత విషయంగా మార్చింది. విశ్లేషణాత్మకంగా చూస్తే, ఇది జ్ఞాన వ్యాప్తిని పరిమితం చేసింది. సమాజ అభివృద్ధిని అడ్డుకుంది. ఉదాహరణకు, స్త్రీలు ఇంటి పనులకు మాత్రమే పరిమితమై ఉండాలి. వారి మేధస్సు వృధా అయింది. ఇలాంటి వివక్షత వల్ల భారతదేశం శతాబ్దాల పాటు సామాజిక సమస్యలతో పోరాడవలసి వచ్చింది. విమర్శనాత్మకంగా, ఈ లోపం గురుకులను ఒక ఆదర్శ వ్యవస్థగా చూడకుండా చేస్తుంది. దీనికి బదులుగా అధికార వర్గాలు తమ ఆధిపత్యాన్ని కొనసాగించడానికి విద్య కొంత మేరకు ఉపయోగపడిన సాధనంగా కనిపిస్తుంది.

మరొక ముఖ్యమైన లోపం వ్యవస్థ యొక్క అసమానత. దానిలో స్టాండర్డైజేషన్ లేకపోవడం. గురుకులంలో విద్య గురువు వ్యక్తిగత జ్ఞానం. అతని బోధనా పద్ధతుల మీద ఆధారపడి ఉండేది. ఫిక్స్డ్ కరిక్యులమ్, టైమ్ టేబుల్ లేదా ఏకరూప మూల్యాంకనం మొదలైనవి లేకుండా ఉండేవి. విద్యార్థులు వేర్వేరు గురుకులాల్లో, వేర్వేరు స్థాయిల్లో జ్ఞానాన్ని పొందేవారు. ఇది విద్యా నాణ్యతలో అసమానతలకు దారితీసింది. విశ్లేషణాత్మకంగా పరిశీలించి చూస్తే, ఇలాంటి అనిశ్చితత్వం వల్ల విద్యార్థులు ఆధునిక విజ్ఞాన శాస్త్రాలు, సాంకేతికత వంటి కొత్త రంగాలకు దూరమయ్యారు. గురుకుల కరిక్యులమ్ ప్రధానంగా వేదాలు, ధర్మం, యోగా, ఆధ్యాత్మికతపై కేంద్రీకృతమై ఉండటం వల్ల, పారిశ్రామిక విప్లవం వంటి ప్రపంచ మార్పులకు సిద్ధంగా లేకుండా చేసింది. విమర్శనాత్మకంగా చూస్తే, ఈ స్థిరత్వం గురుకులను ఒక స్థబ్దమైన వ్యవస్థగా మార్చివేసింది. ఇది సమాజ అవసరాలకు తగినట్లు మార్చుకోలేక పోయింది. అంతేకాక, విద్యార్థులు గురుకులంలో సరళ జీవనం, కఠిన శ్రమ వంటి ఆస్టెరిటీని అనుసరించాల్సి వచ్చింది. అందువల్ల, ఆధునిక సౌకర్యాలు, వాణిజ్య ఆకాంక్షలు ఉన్నవారికి ఇది పెద్దగా ఉపకరించ లేదు.

అలాగే, గురుకులంలో ఫార్మల్ సర్టిఫికేషన్ లేకపోవడం మరొక పెద్ద లోపం. విద్యార్థులు గురువు అనుమతితో మాత్రమే విద్యాభ్యాసం పూర్తి చేసేవారు. కానీ, ఇది ఉద్యోగాలు లేదా సామాజిక గుర్తింపుకు ఉపయోగపడేది కాదు. ఇది మాస్ ఎడ్యుకేషన్ కు అడ్డంకిగా మారింది. ఎందుకంటే గురుకులాలు చిన్న స్కేల్ లో మాత్రమే పని చేసేవి. విశ్లేషణాత్మకంగా చూస్తే, ఈ లోపాలు భారతదేశాన్ని ఆధునిక ప్రపంచంలో వెనుకబడి ఉంచాలా చేశాయి. ముఖ్యంగా యూరప్ లో జరుగుతున్న విజ్ఞాన విస్ఫోటనానికి సమానంగా భారతీయ విద్యా వ్యవస్థ స్పందించలేదు పోయింది.

బ్రిటిష్ వలస పాలకులు. వారు 18వ శతాబ్దం చివరి నుండి భారత విద్యా వ్యవస్థలో జోక్యం చేసుకోవడం ప్రారంభించారు. వారు గురుకుల లోపాలను తమ స్వార్థపూరితమైన లక్ష్యాలకు అనుగుణంగా మాత్రమే సవరించారు. మొదటి పెద్ద మార్పు 1835లో థామస్ మెకాలే మినిట్ ద్వారా వచ్చింది. ఇది ఇంగ్లీష్ మాధ్యమ విద్యను ప్రవేశపెట్టి, వెస్టర్న్ కరిక్యులమ్ ను అమలు చేసింది. గురుకుల యొక్క కులాధారిత వివక్షతను సవరించడానికి, బ్రిటిష్ వారు విద్యను మరిన్ని వర్గాలకు విస్తరించారు. అయితే ఇది పూర్తిగా సమానత్వం మాత్రం కాదు.అప్పటికే సమాజంలో అగ్ర కులాల వారికి, ఆర్థికంగా కొంత మేరకు బలంగా ఉన్న వారికి. ఇంగ్లీష్ జ్ఞానం ఉన్నవారికి మాత్రమే అవకాశాలు ఉండేవి. విశ్లేషణాత్మకంగా చూస్తే, ఇది గురుకుల యొక్క పరిమిత యాక్సెస్ ను సవరించి, మధ్యతరగతి భారతీయులను క్లర్కులుగా మార్చడం ద్వారా బ్రిటిష్ పాలనను బలపరిచింది.వారి పరిపాలన అవసరాల కోసం అనేక భారతీయ భాషలు వారికి నేర్చుకోవడం కష్టం కనుక వారి సొంత అవసరాలకోసం భారత దేశంలో ఇంగ్లీష్ భాషను ప్రవేశ పెట్టారు. కానీ విమర్శనాత్మకంగా చూస్తే, ఇది పరోక్షంగా భారతీయ సంస్కృతిని నిర్మూలించడానికి ఉపయోగపడింది. ఎందుకంటే స్థానిక భాషలు, గ్రంథాలు నిర్లక్ష్యం చేయబడ్డాయి.

కాలక్రమంలో, 1854లో చార్లెస్ వుడ్ డిస్పాచ్ ద్వారా మరిన్ని సంస్కరణలు వచ్చాయి. ఇది ప్రైమరీ, సెకండరీ, యూనివర్సిటీ స్థాయి విద్యను స్థాపించింది. గ్రాంట్-ఇన్-ఎయిడ్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. గురుకుల యొక్క అసమానతను సవరించడానికి, ఇది స్టాండర్డ్ కరిక్యులమ్, పరీక్షలు, సర్టిఫికేట్లను తీసుకొచ్చింది. విజ్ఞాన శాస్త్రాలు, సాంకేతికతను చేర్చడం ద్వారా, గురుకుల యొక్క సాంప్రదాయక (ట్రెడిషనల్) ఫోకస్ ను సవరించింది. 1857లో కలకత్తా, మద్రాస్, బాంబే యూనివర్సిటీల స్థాపన ఇందుకు ఒక ఉదాహరణ. 1882లో హంటర్ కమిషన్ ప్రైమరీ విద్యపై దృష్టి పెట్టింది. ఇది గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించింది. ఇది గురుకుల యొక్క స్కేలబిలిటీ లోపాన్ని పరిష్కరించింది.

మరిన్ని సంస్కరణలు 1904 ఇండియన్ యూనివర్సిటీస్ యాక్ట్ మరియు 1917-19 సాడ్లర్ కమిషన్ ద్వారా వచ్చాయి. ఇవి యూనివర్సిటీలను బలోపేతం చేశాయి. దీనివల్ల రీసెర్చ్, వొకేషనల్ ట్రైనింగ్ ను ప్రోత్సహించటం జరిగింది. కాలక్రమంలో, ఈ విధానాలు గురుకుల లోపాలను మరికొంత మేరకు సవరించింది. దీని వల్ల విద్యను మాస్ లెవల్ వరకు తీసుకెళ్లాయి. విశ్లేషణాత్మకంగా పరిశీలిస్తే, ఇవి భారతదేశాన్ని ఆధునికత వైపు నడపించాయి, సైన్స్, ఇంజినీరింగ్ వంటి రంగాల్లో పురోగతిని తీసుకొచ్చాయి. అయితే, విమర్శనాత్మకంగా చూస్తే, బ్రిటిష్ సంస్కరణలు నిజమైన ఉద్ధరణ లక్ష్యంగా కాకుండా, కలోనియల్ కంట్రోల్ సాధనంగా మారాయి. మెకాలే విధానం భారతీయులను 'ఇంగ్లీష్ ఇన్ టేస్ట్' గా మార్చడం ద్వారా స్థానిక సంస్కృతిని ధ్వంసం చేసింది. గురుకులాలు మూసివేయబడి, సంస్కృత పాఠశాలలు నిర్లక్ష్యం చేయబడ్డాయి. ఇది ఒక వైపు వివక్షతను తగ్గించినా, మరో వైపు కొత్త అసమానతలను సృష్టించింది. ఇంగ్లీష్ జ్ఞానం లేనివారు వెనుకబడ్డారు. అంతేకాక, బ్రిటిష్ విద్య రోట్ లెర్నింగ్, పరీక్షలపై ఫోకస్ చేసి, గురుకుల యొక్క హొలిస్టిక్ అప్రోచ్ ను కోల్పోయింది. ఫలితంగా, ఆధునిక భారత విద్యా వ్యవస్థలో మానసిక ఒత్తిడి, ఆత్మహత్యలు వంటి సమస్యలు పెరిగాయి.

గురుకుల లోపాలు భారత విద్యను స్థబ్దంగా ఉంచినా, బ్రిటిష్ సంస్కరణలు వాటిని సవరించి, ఆధునికతను తీసుకొచ్చాయి. కానీ ఈ మార్పులు స్వార్థపరమైనవి, భారతీయ గుర్తింపును దెబ్బతీశాయి. నేటి విద్యా వ్యవస్థ ఈ రెండింటి మిశ్రమంగా రూపొందాల్సి ఉంది. గురుకుల విద్యా వ్యవస్థ యొక్క నైతికత, బ్రిటిష్ యొక్క స్టాండర్డైజేషన్ కలిపితేనే... అప్పుడే నిజమైన పురోగతి సాధ్యం అవుతుంది.



**దండెబోయిన అశోక్ యాదవ్,**
గెజిటెడ్ హెడ్మాస్టర్, పెద్దమడూర్,జనగాం.
9440521990.

# ఎన్నికల హామీలను అమలు చేయాలి




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** తెలంగాణవ్యవసాయ కార్మికుల ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ షాద్ నగర్ ఆర్డిఓ సరిత కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు పరుస్తామని హామీ ఇచ్చిందని ఆరు గ్యారెంటీలు సక్రమంగా అమలు కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షలు ఇస్తామని ప్రొసీడింగులు ఇచ్చి ఐదు లక్షలు ఇస్తున్న పరిస్థితి ఉందని 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఫ్రీ అని కొంతమందికే అమలు అవుతున్న పరిస్థితి నెలకొందనీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 ఇస్తామని చెప్పి గ్రామాల్లో ఒకరు లేదా ఇద్దరికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్న పరిస్థితి ఉందని తెలిపారు ఆసరా పెన్షన్లు అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు 2000 వికలాంగులకు 4000 అదే పద్ధతిని నేటికీ కొనసాగిస్తున్న పరిస్థితి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ప్రకారం వికలాంగులకు 6000 వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు 4000 హామీ హామీగానే మిగిలిపోయిందని ఈ హామీ నీ ఎప్పుడు అమలు పరుస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు వర్షాల తుఫాను వల్ల గ్రామీణ ప్రాంతంలో రోడ్లన్నీ గుంతలమయమయ్యాయనీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే మరమ్మతులు చేపట్టాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యవసాయ కార్మికునికి 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఉపాధి కూలీలు ప్రమాదవశాత్తు చనిపోతే 25 లక్షల ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోందుర్గు మండల కేంద్రంలో 2007లో అప్పటి ప్రభుత్వం237 సర్వే నెంబర్ లో పేదలకు 100 గజాల చొప్పున75మందికి పట్టాలిచ్చారని అందులోనే ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని మండల కేంద్రంలో కూడా 2008లో అప్పటి ప్రభుత్వం సర్వేనెంబర్ 142లో 42 మందికి పట్టాలు తయారు చేసింది తప్ప పంపిణీ చేయలేదని అందులోనే పట్టాలున్న పేదలందరికీ అక్కడనే ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని కోరారు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకానికి రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు కేటాయించి రోజు కూలీ 700 ఇవ్వాలని రెండు వందల రోజులు పనులు కల్పించాలని దాంతోపాటు పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ కూడా వెంటనే విడుదల చేసి ఉపాధి కూలీల అకౌంట్లో వేయాలని అన్నారు గృహలక్ష్మి పేర తెల్ల రేషన్ కార్డు ఉన్న ఇంటి యజమాని మహిళకు నెలకు 2500 ఇస్తామని చెప్పి నేటికీ ఆ పథకాన్ని అమలు పరచలేదని యూరియా కోసం రాష్ట్రంలో ఉన్న రైతాంగమంతా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందినీ వెంటనే రైతులందరికీ యూరియా సప్లై చేసి ఆ సమస్యకు పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా తెలియజేశారు లేనియెడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనల కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బికేఎంయు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ యాదవ్ ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షులు రాములు కేశంపేట మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి కొందుర్గు మండల అధ్యక్షులు కే.వెంకటయ్య కొత్తూరు మండల నాయకులు షేక్ ఉస్మాన్ నాయకులు కిష్టయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో నిర్మించిన నిర్మాణాలు కూల్చివేత

- పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదులు
- ఎట్టకేలకు స్పందించిన రెవెన్యూ అధికారులు



**బోడుప్పల్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల పరిదిలోని మేడిపల్లి సర్వేనంబర్ 49/2లో గల ప్రభుత్వ భూమిని ఓ కబ్జాదారుడు ఆక్రమించి నిర్మాణం చేపట్టడంతో పాటు దర్జాగ కమర్షియల్ గా షెటర్ వేసి చికెన్ షాప్ నిర్వహిస్తున్నాడు. 800 గజాల ప్రభుత్వ స్థలం ఆక్రమించాడని పలుమార్లు ప్రజావాణిలో పీర్జాదిగూడ కమీషనర్ కు మేడిపల్లి ఎమ్మార్వోకు నగర ప్రజలు ఫిర్యాదులు చేశారు.

### ప్రభుత్వ స్థలంతో పాటు మురుగునీటి కాల్వ కబ్జా..

చెంగిచెర్ల ప్రదాన రహదారిలో ఉన్న ప్రభుత్వ భూమిని గమనించిన కబ్జాదారుడు ఎలాగైనా కబ్జాచేయాలని నిదానంగా ప్రభుత్వ భూమిలో వేస్జేజ్ నింపి ప్రక్కన ఉన్న కాల్వను కూడ కుదించి దానిపై దర్జాగ నిర్మాణం చేపట్టడంతో పాటు చికెన్ షాప్ కు కిరాయి ఇవ్వడం జరిగింది. గత కొన్ని నెలల నుండి జరుగుతున్న ఫిర్యాదులు చేసిన మున్సిపల్ అధికారులు,రెవెన్యూ అదికారులు స్పందించక పోవడం పలు అనుమానాలకు తావిచ్చింది. కానీ ప్రజల నుండి ఒత్తిడి,పత్రిక కథనాలు అధికారులు తలొగ్గక తప్పకపోవడంతో ఎట్టకేలకు మేడిపల్లి రెవిన్యూ అధికారులు స్పందించి కూల్చివేత చేపట్టారు.

## ప్రజావాణి ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించండి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** వివిధ సమస్యలతో ప్రజలు రైతులు ప్రజావాణిలో ఇస్తున్న ఆర్జీలను వెంటనే సంబంధిత శాఖ అధికారులు పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు సోమవారం నాడు ప్రజావాణికి (64) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ42 ఇతర శాఖలు22 మొత్తం64 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత వివిధ శాఖల జిల్లా అధికారులు మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ బలోపేతం..

- సాధ్య అసాధ్యాలపై అధ్యయనం
- కళాశాలలో మౌలిక సదుపాయాలపై
- ప్రభుత్వానికి సమగ్ర నివేదిక
- విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



**వికారాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** విద్యా వ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సమూల మార్పుల కోసం అధ్యయనం చేయడం జరుగుతుందని విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు.సోమవారం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి వికారాబాద్ లోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ , డైట్ కళాశాలలను కమిషన్ సభ్యులు పిఎల్. విశ్వేశ్వరరావు, డాక్టర్ చారుకొండ వెంకటేష్, జ్యోత్స్న శివారెడ్డి లతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేసి మౌలిక సదుపాయాలు, బోధన సిబ్బంది, విద్యార్థుల సంఖ్య పై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ... ప్రభుత్వ కళాశాలలోని మౌలిక వసతులు, చేపట్టాల్సిన పనులపై ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందజేస్తామన్నారు. ప్రభుత్వ కళాశాలలోని మౌలిక సదుపాయాలు, బోధన సిబ్బంది తదితర అంశాలను అధ్యయనం చేసేందుకు జిల్లా కమిషన్ సభ్యులతో కలిసి వచ్చామన్నారు. అధ్యాపకుల, విద్యార్థుల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. గెస్ట్ ఫ్యాకల్టీ సమస్యలు కూడా తమ దృష్టికి వచ్చాయని అధ్యాపకుల సమస్యలను కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని కమిషన్ చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) విద్యార్థులు తమకు ఇంగ్లీషు, ఉర్దూ పాఠ్యపుస్తకాలు అందుబాటు లేవని, వసతి గృహ సదుపాయాలు కల్పించాలని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కమిషన్ చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ పాఠ్యపుస్తకాల సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. డైట్ ఆవరణలో ఉన్న వసతి గృహంలో అన్ని మరమ్మత్తు పనులు చేపట్టి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నిర్వహించేందుకు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పాఠశాల స్థాయి నుండి డిగ్రీ కళాశాల వరకు చేపట్టాల్సిన విద్యాబోధన విధానం, చేపట్టాల్సిన విధి విధానాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులను శాలువాలతో సత్కరించారు. కమిషన్ చైర్మన్ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శంకర్ నాయక్, డీఈఓ రేణుకా దేవి, ప్రిన్సిపాల్ లు గీతా లక్ష్మీ పట్నాయక్, రామాచారి లు పాల్గొన్నారు.

## రైతుల ప్రయోజనాల కోసమే మార్కెట్ కమిటీలు పని చేయాలి

- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ముదిరెడ్డి కోదండరెడ్డి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** రైతుల ప్రయోజనాల కోసమే మార్కెట్ కమిటీ లు పని చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ శ్రీ ముదిరెడ్డి కోదండరెడ్డి అన్నారు. సోమవారం ఉదయం రైతు సంక్షేమ కమిషన్ సభ్యులతో కలిసి బాటసింగారం పండ్ల మార్కెట్ ను సందర్శించి సమీక్ష నిర్వహించి బత్తాయి రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం కోసమే పని చేస్తుందని రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు మార్కెట్ కమిటీలు చొరవ చూపాలని సూచించారు. సమావేశం అనంతరం బత్తాయి మార్కెట్ ను సందర్శించారు. ముఖ్యంగా రాష్ట్రంలో బత్తాయి దిగుబడి క్రమేపీ తగ్గుతుందని అయితే బాటసింగారం పండ్ల మార్కెట్లో బత్తాయి రైతులకు చెల్లించే గిట్టుబాటు ధర విషయంలో సంతృప్తి గా ఉందని తెఉద్యానవన పంటలను ప్రభుత్వం ప్రోత్సఇస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని మార్కెట్ల కమిటీల పనితీరును సమీక్ష చేస్తున్నామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ని సమీక్ష చేసామని కమిటీ అధికారుల పనితీరు చాలా బాగుందని కితాబు ఇచ్చారు. కోహెడలో ఏర్పాటు చేయబోయే మార్కెట్ నిర్మాణం అతి త్వరలోనే ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు సునీల్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ బాస్కర చారి,సభ్యులు అంజయ్య,బండి మధుసూదన్ రావు,రఘుపతి రెడ్డి,లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి,నర్సింహ,గణేష్ నాయక్,గోవర్ధన్ రెడ్డి,వెంకటేశ్వర్లు గుప్తా,ఇబ్రహీం, మార్కెట్ డి డి ప్రసాద్ రావు,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ,శ్రీనివాస్, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**వికారాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** జిల్లా లో భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను అన్ని మాడుల్స్‌లో పరిశీలించి పూర్తి చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తహసిల్దార్లకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అన్ని మండలాల తహసిల్దార్ల తో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సు లో అయన మాట్లాడుతూ జిల్లా లో రెవెన్యూ సదస్సుల ద్వార వచ్చిన దరకాస్తులను పూర్తి స్తాయి లో పరిశీలించి డేటా ఎంట్రి చేయాలనీ, గ్రామాలవారిగా రైతుల నుండి తీసుకున్న ప్రతి దరకాస్తులకు సంబంధించి సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన పెండింగ్ దరఖాస్తులను పరిష్కారం కు చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్ లను ఆదేశించారు.రెవెన్యూ సదస్సులు, భూభారతిలో వచ్చిన అప్లికేషన్లను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, రిజెక్ట్ అయిన అప్లికేషన్లు, పరిష్కరించిన అప్లికేషన్లు, పెండింగ్లో ఉన్న అప్లికేషన్ల వివరాలను మండలాల వారీగా సంబంధిత మండల తహాశీల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క అప్లికేషన్ ను పెండింగ్ లో పెట్టకుండా వెంటనే పూర్తి చేయాలని తహాశీల్దార్ లను ఆదేశించారు..రేషన్ కార్డు కోసము వచ్చిన దరకస్తులను పూర్తి స్తాయీ లో పరిశీలించి అర్హత కలిగిన వారికే రేషన్ కార్డు వచ్చేలా చూడాలని, ఏ ట్టి పరిస్థితిలో అర్హత లేని వారికీ రేషన్ కార్డు వెళ్ళకుండా చూడాల్సిన బాధ్యత తహసిల్దార్ల దేనని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మంగి లాల్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్ డి ఓ వాసుచంద్ర, అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించండి

- జిల్లాలో పెరిగిన మహిళ ఓటర్లు
- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** రాబోతున్న స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ కోరారు.సోమవారం జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లోని ఛాంబర్లో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, జిల్లాలో 2025, జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి ఓటరు జాబితానుసరించి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగింది.అలాగే పోలింగ్ బూత్ ల జాబితా, పోలింగ్ కేంద్రాల విషయం ఏవేని అభ్యంతరాలు ఉన్నట్లు అయితే తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలోని 594 గ్రామ పంచాయతీలలో 5058 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు . జిల్లాలో 6,98,478 ఓటర్లు నమోదు అయ్యారని, ఇందులో 343672 మంది పురుషులు, 354790 మంది మహిళలు, 16 మంది ఇతర ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీపీఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్లు, డ్రైనేజీలను వెంటనే నిర్మించాలి

- మున్సిపల్ కార్యాలయం ముందు సీపిఐ దర్నా

**బోడుప్పల్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రోడ్లు, డ్రెయినేజీలు వర్షాల కారణంగా దెబ్బతిన్నాయని వాటిని వెంటనే పునరుద్ధించాలని మున్సిపల్ కార్యాలయం ముందు మేడిపల్లి సీపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ అధ్వర్యంలో దర్నా నిర్వహించి అనంతరం కమీషనర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో భారీ వర్షాలకు అన్ని డివిజన్లో దెబ్బతిన్న రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్ హెూళ్లు దెబ్బతిన్నాయని వెంటనే మరమ్మతులు చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు.అలాగే ప్రధాన రోడ్లపై ఉన్న ఐమాక్స్ లైట్లు కొన్నిచోట్ల పనిచేయడం లేదని వాటికి సరిచేయాలన్నారు.

### సమస్యల వలయంగా భగత్‌సింగ్ నగర్



ఇటీవల కురిసిన వర్షాలు భగత్‌సింగ్ నగర్‌లో గుంతలలో ఇంకా నీరు నిల్వ ఉన్నాయని వాటి వలన అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది కాబట్టి నిల్వ ఉండనీయకుండా చేయాలి. అదేవిదంగా త్రాగునీరు రాక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని క్రమం తప్పకుండా నీళ్లు వదిలేలా చూడాలని తెలిపారు. దీంతో పాటు స్ట్రీట్ లైట్స్,సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో కూడ వినతి పత్రం ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి జే.లక్ష్మి,మేడిపల్లి మండల సహాయ కార్యదర్శిలు సిహెచ్ మాధవి,జి.నాగరాజు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, బీసీ సంఘం జిల్లా నాయకులు బాపురాజు, కె.ప్రమీల,బి కే యం యు మండల కార్యదర్శి అధ్యక్షులు కే మహాలక్ష్మి,బి ఐలయ్య మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారి,సోమరాజు,ఆండాలు, బొందయ్య,జ్యోతి, రమాతార, నర్సమ్మ, భారతి, మణెమ్మ, రాజమ్మ, నర్సమ్మ, లక్ష్మమ్మ, సరిత, సత్తమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య సాధ్యం



**టేక్మాల్, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** టేక్మాల్ మండల పరిధిలోని ధనురా గ్రామంలో కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి నీ పరిశీలించారు. మండలంలో 474 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా వివిధ దశలలో పురోగతిలో ఉన్నవని తొందరలోనే నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు మంజూరు అవుతున్నాయి అని కలెక్టర్ తెలిపారు. ఈ వారంలో జిల్లా వ్యాప్తంగా 378 లబ్ధిదారులకు గాను 3 కోట్ల 88 లక్షలు బిల్లులు జమ చేయడం జరిగింది అన్నారు. ఇల్లు బేస్మెట్ లెవెల్ కు వస్తే లక్ష రూపాయలు, రూఫ్ లెవెల్ మరొక లక్ష, స్లాబ్ పూర్తి చేసుకుంటే రెండు లక్షలు, పరిపూర్ణంగా ఇల్లు పూర్తయిన పక్షంలో లక్ష రూపాయలు మొత్తం 5 లక్షలువిడతల వారీగా ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు ముందుగా అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి నాణ్యతలో రాజీ పడకుండా మెనూ అందించాలని అన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు. హాజరు శాతం పెరగాలని ప్రతి ఒక్కరూ పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు.

# విష జ్వరాలతో కేజీబీవీ పాఠశాల విద్యార్థులు

- కుళ్ళిన టమాట,అరటిపండ్లు, పురుగుల బియ్యం
- ఆకస్మిక తనిఖీలు..అవాక్కు అయిన అధికారులు






**ఝరాసంగం, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల నిర్వహణ కోసం పలు రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, ఇక్కడి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల అస్తవ్యస్తంగా తయారైంది.ఆకస్మిక తనిఖీకి వచ్చిన అధికారులే అక్కడి సమస్యలను చూసి అవాక్కయ్యారు. సోమవారం డిప్యూటీ తహసిల్దార్ కరుణాకర్ రావు, ఎంపీడీవో మంజుల, ఆర్.ఐ.లు రామారావు, సాయికిరణ్, పంచాయతీ కార్యదర్శి వీరన్న సిబ్బందితో కలిసి పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. నిర్వహణ లోపం ఉండడంతో పాఠశాల ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతమంది విద్యార్థులకు విష జ్వరాలు వచ్చిన ఎందుకు పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాల ఆవరణలో ఉన్న సంపు,మరుగుదొడ్ల పైపులు లీకై ఆవరణ అంతా మురుగునీరు నిండడంతో ఆవరణ మొత్తం దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో పాఠశాల పరిసరాలన్నీ ఈగలు, దోమలు స్వైర విహారం చేస్తూ అపరిశుభ్రంగా దర్శనమిస్తోంది.అధికారులు పాఠశాల వంటగదిని పరిశీలించగా ఎలుకలు కొరికిన టమాటాలు,కుళ్లిపోయిన అరటి పండ్లు, బియ్యంలో పురుగులు దర్శనమిచ్చాయి.సమస్యలను చూసిన అధికారులే పూర్తిగా అవాక్కయ్యారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని మండల వైద్యాధికారి రమ్యను ఆదేశించడంతో సిబ్బందితో కలిసి ఆవరణలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను జిల్లా ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తామని డిప్యూటీ తహసిల్దార్ కరుణాకర్ రావు తెలిపారు. ఇదిలా ఉంటే విద్యార్థులకు జ్వరాలు రావడంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఇదిలా ఉంటే సిపిఐ (ఎం) మండల కార్యదర్శి చంద్రన్న పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఎస్సీ వర్గీకరణలో జీవో 99 వెంటనే సవరణ చేయాలి



**చిలప్‌చేడ్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణలో జీవో 99 చట్టాన్ని రద్దు చెయ్యాలని జిల్లాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడిని చేపట్టేందుకు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టనుండగా ఆయా మండలాల్లోని మండల అధ్యక్షులను, కార్యదర్శులను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బేగరి బాల్‌రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ సవరణలో జీవో 99ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి ఎస్సీ మాల ఉద్యోగస్తులకు విద్యార్థులకు ప్రభుత్వ రంగంలో గానీ ప్రైవేట్ రంగంలో గానీ 16 వ సంఖ్యను 22 కు పెంచే సరికి మాల సమాజానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. కనుక రాష్ట్ర ప్రభుత్వం జీవో 99 చట్టాన్ని రద్దు చేయాలని డిమాండు చేస్తూ నేడు ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి ఉన్నందున మండల పోలీసులు తెల్లవారుజామున నుండి ముందస్తు అక్రమ అరెస్టులు చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు బేగరి బాల్ రాజ్, కార్యదర్శి సత్యం, అనిల్, హరీష్ లు ఉన్నారు.

## ఎల్లుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి రాజనర్సింహా



**టేక్మాల్, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** టేక్మాల్ మండల పర్యటనలో భాగంగా ఎల్లుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ వైద్యాధికారులు సిబ్బందితో కలిసి మంత్రి పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరు ఆదర్శంగా ఉందని నాణ్యమైన వైద్య సేవలు ఆరోగ్య కేంద్రాల ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా హెల్త్ క్యాంపులు నిర్వహించుకుంటూ ఫీవర్ సర్వే పటిష్టంగా అమలు కావాలని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా వ్యవహరించాలని వైద్యాధికారులు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నవ్య, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ హర్షిత, సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**సిద్దిపేట బ్యూరో, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి 168 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఎంతో విశ్వాసంతో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను అందజేస్తారని వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఆమోదయోగ్యంగా ఎన్నికల ఏర్పాట్లు

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ హై మావతి

**సిద్దిపేట బ్యూరో, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** అందరికి ఆమోదయోగ్యమైన విధంగా ఎన్నికల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హైమావతిఅన్నారు.సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జడ్పిటిసి, యంపిటిసి ల సాధారణ ఎన్నికలు 2025 లను పురస్కరించుకుని ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమావేశాన్ని నిర్వహించారు. సిద్దిపేట జిల్లాలో 4 రెవెన్యూ డివిజన్లు 6 అసెంబ్లీ నియోజక వర్గాల్లోని 26 మండలాలకు గాను 230 ఎంపిటిసి స్థానాలలోని 3,21,766 పురుషులు 3,34,186 మంది మహిళా ఓటర్లు మరియు 6 ఇతరులు మొత్తం 6,55,958 మంది ఓటర్లు ఉన్నారని, వీరి కొరకు 1168 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.నియోజక వర్గాల వారీగా మండల మరియు జిల్లా పరిషత్ ల ఎలక్ట్రోరల్ రోల్ ను సెప్టెంబర్ 6, 2025 వరకు వరకు సిద్ధం చేసి, మండల జిల్లా స్థాయిలో పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశాలను నిర్వహించడం జరిగిందని. సెప్టెంబర్ 8 వరకు అభ్యంతరాలను స్వీకరించి, 9 న స్వీకరించిన అభ్యంతరాలను సరిచేసి 10వ తేదీన ఫైనల్ పబ్లికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. 700 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని. ఎలక్ట్రోల్ రోల్ ను ఇప్పటికే ఏర్పాటు చేశామని, ఒకే కుటుంబానికి చెందిన వారందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఎలక్షన్ కమిషన్ నుండి



స్పష్టమైన ఆదేశాలు అందిన వెంటనే పోలింగ్ బూత్, నియోజక వర్గాల వారీగా ఓటర్ల జాబితా సాఫ్ట్, హార్డ్ కాపీలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వివరాలు స్పష్టంగా ఉండాలని, అభ్యంతరాలను స్వీకరించి వాటిపై చర్యలు తీసుకుంటామని, ఇంకా ఏవైనా అభ్యంతరాలు ఉన్నా వాటిని మా దృష్టికి తీసుకురావాలని, వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులకు వచ్చే అభ్యంతరాలను నమోదు చేసి ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, జడ్పీ సిఈఓ రమేష్, డిపిఓ దేవకీ దేవి, బిఆర్ఎస్ మోహన్ లాల్ , కాంగ్రెస్ గయాసుద్దీన్, ఇమ్మాముద్దీన్, బీఎస్పీ పార్టీ తిరుపతి, వైఎస్ఆర్ పార్టీ జగదీశ్వర్, బీఎస్పీ పార్టీ బి. సదన్‌లు పాల్గొన్నారు.

# రియామ్ పరిశ్రమ నుంచి కలుషిత నీరు వాగులోగి..

- పరిశ్రమ వదిలే కలుషిత పొగతో ప్రజలు ఇబ్బందులు
- మృతి చెందుతున్న చేపలు, రోగాల బారిన పశువులు
- రియామ్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు



సంగారెడ్డి, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) : సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని చిన్న చల్మెడ గ్రామ శివారులో గల రియామ్ పరిశ్రమ వాగులోకి వదులుతున్న కలుషిత జలాలతో చేపలు మృతి చెందడమే కాకుండా పశువులు రోగాల బారిన పడుతున్నాయని చిన్న చెల్మెడ, హైదల్లపూర్ గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. కలుషిత నీరు వదులుతున్న రియామ్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని మునిపల్లి ఉప తాహాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రమేష్ గౌడ్, హైదల్లపూర్ గ్రామ నాయకులు విటల్



, బక్కన్న మాట్లాడుతూ.. చిన్న చల్మెడ గ్రామ శివారులో గల రియామ్ పరిశ్రమ కుదురుతున్న వ్యర్థ జలాలతో వాగులోని చేపలు మృతి చెందడమే కాకుండా పశువులు రోగాల బారిన పడుతున్నాయని వారన్నారు. వాగులోని నీరు కాలువ ద్వారా సింగూరు డ్యామ్ లోకి కలుస్తున్నాయని సింగూర్ డ్యాం నీరు కూడా కలిసితమయ్యే అవకాశం ఉందని వారన్నారు. అలాగే పరిశ్రమ వదులుతున్న కలుషిత పొగతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్నట్లు ఆరోపిస్తున్నారు. గ్రామాలలోని బోరు నీళ్లు కూడా కలుషితమయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రియామ్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని మునిపల్లి మండల ప్రజావాణిలో డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హైద్లాపూర్ గ్రామ నాయకులు విజయ్, నగేష్, ఆనందం, సిద్ధులు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు మార్గదర్శకులు ఉపాధ్యాయులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** భావితరాలకు మార్గదర్శకులు ఉపాధ్యాయులని విద్యార్థుల్లో జ్ఞాన జ్యోతులను వెలిగించి దేశానికి ఉపయోగ పడే ప్రయోజకులుగా తీర్చిదిద్దే ఘనత ఉపాధ్యాయులదని మహిళలు అన్ని రంగాల్లోరాణించాలని ఆర్టివో మేఘ గాంధీ మున్సిపల్ కమిష్ నర్ నర్సయ్య ఎస్సై గాయత్రి అన్నారు సోమవారం ఎస్ఆర్ గార్డెన్‌లో లయన్స్ క్లబ్ అఫ్ నారాయణ పేట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్స్ డే సందర్భంగా జిల్లాలోని 50మంది మహిళా ఉపాధ్యాయులను పూల మాల శాలువ జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి ప్రశంస పత్రలను అందించారు.ఈ కార్యక్రమంలో భూనీడ్ ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ జోన్ చేర్మెన్ గందె ఉమాకాంత్ కార్యదర్శి సాయినాథ్ కోశాధికారి రాధ సదానంద్ చారి రావిగౌడ్ జనార్ధన్ ఆత్మ రాం ఏడికే సత్యనారాయణ డాక్టర్ సచిన్ గోవర్ధన్ శ్రీనివాస్ లాహోటి కృష్ణ మూర్తి మోహన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రాఫ్ట్ ఓటర్ల, పోలింగ్ స్టేషన్ల జాబితా సిద్ధం



**నంగునూరు, సెప్టెంబరు 8 (జనం సాక్షి) :** మండలంలో పెరిగిన ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీఓ వేణుగోపాల్ తెలియజేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఓటరు జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నంగునూరు మండలం మొత్తం ఓటర్లు 31,924 కాగా పురుషులు 15,682. స్త్రీలు 16,241.ఇతరులు ఒకరు ఉన్నారు. ఒక జడ్పీటీసీ స్థానం, 11 ఎంపీటీసీ స్థానాలు, ఎన్నికలకు 56 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డ్రాఫ్ట ఓటర్లు, పోలింగ్ స్టేషన్లు జాబిత ను రాజకీయ పార్టీల ముందు ప్రవేశపెట్టారు. ఈ నెల 10వ తేదీన తుది ఓటరు జాబితా విడుదల అవుతుందన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తుమ్మకోలు మహేందర్ రెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు, చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి, చెలికాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

**చేర్యాల, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం విదేశీ పత్తి దిగుమతులపై సుంకాలను తొలగించి మన దేశ పత్తి రైతుల పై ఆంక్షలు విధిస్తూ కనీస మద్దతు ధరను ప్రకటించకుండా పత్తి రైతులను మోసగించే చర్యలు మానుకోవాలని పత్తి రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని( ఏఐకేఎస్) తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చేర్యాల తహసిల్దార్ దిలీప్ నాయక్ కి పత్తి రైతుల పలు డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ రైతులను అన్ని విధాల ఆదుకుంటాం రైతుల కష్టాల్లో అడ్డుగోడగా నిలుస్తాం అని ప్రగల్ బాలు పలుకుతూనే భారతదేశంలోని 60 లక్షల కుటుంబాల పత్తి సాగు చేసే రైతులను నట్టేట ముంచే పత్తి రైతులకు వ్యతిరేకమైన చర్యలు చేపడుతున్నాడని వెంటనే ఈ



విధానాన్ని మానుకోవాలని ఇప్పటికే పత్తి సాగు చేస్తున్న రైతులు నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల తోను మరియు వాతావరణం అనుకూలించక, గిట్టుబాటు ధర లేక, పంటకు పెట్టిన పెట్టుబడి తిరిగి రాక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వీరిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వము నరేంద్ర మోడీ అనేక వాగ్దానాలు పలుకుతూ ఏ ఒక్కటి ఆచరణలోకి తీసుకురాకుండా విదేశీ మార్కెట్ నుండి పత్తిని దిగుమతి చేసుకునే దాని శుంకాలను తగ్గించి పత్తి దిగుమతికి మరింత సరళ తరం చేస్తున్నాడని విదేశీ పత్తి భారతదేశానికి దిగుమతి కావడం వల్ల స్వదేశీ పత్తి రైతులు పండించే పత్తికి డిమాండ్ లేకుండా పోతుందని కనీస మద్దతు ధర దిగుబడి ఖర్చులపై 50శాతం చెల్లించాలని స్వామినాథన్ కమిషన్ ప్రకటించిన ప్రకారంగా ప్రతి కింటాలుకు 10075 రూపాయలు మద్దతు ధరను ప్రకటించడంలో మోడీ ప్రభుత్వం సానుకూలంగా లేదని, గిట్టుబాటు ధర లేక పెట్టుబడి ఖర్చులు అధికమై అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా రైతుల కుటుంబాలను ఆదుకోవడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కుటుంబానికి ఇవ్వాలని, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ద్వారా పత్తి కొనుగోళ్ళు చేపట్టి కొనుగోలు చేసిన ఎనిమిది గంటల్లోపు రైతులకు డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పత్తి రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు మోకు ఇంద్రం, ఎన్. కనకయ్య, తుప్పతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు



**చిలప్‌చేడ్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** మండలంలోని చిట్కుల్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ప్రారంభించిన ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్యార్థులు వివిధ క్రీడలలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి పి.విట్టల్ విజేతలకు బహుమతులు పంపిణీ చేసి, క్రీడలు విద్యార్థుల శారీరక దృఢతతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ క్రీడల్లో అత్యుత్తమంగా ప్రదర్శన చేసిన క్రీడాకారులను జిల్లాలో జరిగే క్రీడా పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.విటల్ అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుడే మార్గదర్శి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి మంచి భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయుడు మార్గదర్శిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య లతో కలిసి ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమైనదని అన్నారు. ప్రతి మనిషి జీవితంలో ప్రశాంత జీవనం గడిపేందుకు స్థిరాస్తి, ఆర్థిక స్తోమత ఉపయోగపడుతుందని, ఇవేమీ లేకుండా ఉన్నత విద్య కలిగి ఉంటే అన్నింటిని సంపాదించుకోవచ్చుని, ప్రశాంతంగా జీవించవచ్చని తెలిపారు. తెలంగాణ ఉపాధి కల్పనకు ప్రాధాన్యత అందించే రాష్ట్రమని, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి విద్యలలో నైపుణ్యతను అందించి ఆర్థికంగా స్థిరపడేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దేశంలోనే ముందంజలో ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కఠోర శ్రమ, క్రమశిక్షణ, ఏకాగ్రతతో పని చేయడం ద్వారా ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించి, జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 71 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- తమ హక్కుల కోసం పోరాడుతుంట ముందస్తుగా అక్రమ అరెస్టులా.....!
- జాతీయ మాల మహానాడు పొలిట్ బ్యూరో సభ్యుడు చిట్టి మల్ల సమ్మయ్య



**మంగపేట సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** తమ హక్కుల కొరకు పోరాటం చేయడం కొరకై జిల్లా లోని నియోజక వర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి జాతీయ మాల మహానాడు పిలుపు మేరకు ముట్టడికి వెళుతున్న సమయంలో ముందస్తు అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గపు చర్య అని జాతీయ మాల మహానాడు పొలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ మాల మహానాడు పిలుపు మేరకు అన్ని నియోజకవర్గాల్లో క్యాంపు కార్యాలయాలను ముట్టడి సందర్భంగా బయలుదేరిన తరుణంలో తమను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తరలించడం ప్రభుత్వ వైఖరి సరైంది కాదని వారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో నెంబర్ 99 ను సమరించి రోస్టర్ పాయింట్ లలో 22 నుండి 16 పాయింట్లు తగ్గించి మాల కులస్తుల విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. తమ హక్కులకై పోరాటం చేస్తున్న తరుణంలో ఇలా నిర్బంధించి ఆపినంత మాత్రాన ఉద్యమం ఆగదని మళ్లీ జాతీయ మాల మహానాడు పిలుపుమేరకు పెద్ద ఎత్తున ఉద్యమించి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నిమ్మగడ్డ ప్రవీణ్, జిల్లా అధ్యక్షులు కర్రీ శ్యాం బాబు, మండల అధ్యక్షులు మంచాల నాగేంద్ర కుమార్, జిల్లా నాయకులు కర్రీ శ్రీను, బియ్యం శ్రీను, గంగేర్ల వెంకటేశ్వర్లు, జానపట్ల జయరాజు అరెస్టయ్యారు.

# అన్నారం బ్యారేజీలో పడవ బోల్తా

**గోదావరిలో ఒకరు గల్లంతు**



**మహదేవపూర్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** అన్నారం (సరస్వతీ) బ్యారేజీ లోచేపలుపటే నాటు పడవ బోల్తా పడి గోదావరిలో ఒకరు గల్లంతు మరొకరు సురక్షితముగా బయటకి రావడం జరిగింది. వివరాల్లోకి వెళ్లితే మహారాష్ట్ర సిరివంచ తాలూకా మండలపురం గ్రామానికి చెందిన గడ్డం వెంకటేష్, కృష్ణ స్వామి, అను ఇద్దరు మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం పొక్కుర్ గ్రామం నుంచి వారి వృత్తి రీత్యా చేపలు పట్టేందుకు నాటు పడవను కొనుగోలు చేసి గోదావరి నది ద్వారా పడవ నడుపుతూ మహారాష్ట్ర సిరోవంచకు లో గోదావరి మార్గమధ్యలో నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహించడంతో అన్నారం బ్యారేజీ వద్ద గేట్లకు తగిలి నాటు బొల్తాపడడంతో ఒక్కరు గోదావరిలో గల్లంత య్యారు. మరొకరు సురక్షితముగా బయటకు రావడం జరిగింది.గోదావరిలోనే ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

# సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి

- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 08(జనంసాక్షి) :** పారిశుద్ధ కార్మికుని ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యనేనని దీనికి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ఆరోపించారు. ఈ మేరకు సోమవారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బడే నాగజ్యోతి కార్యకర్తలతో కలిసి ఏరియా హాస్పిటల్ నుండి బస్టాండ్ వరకు భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఐదు నెలల నుండి వేతనం అందించడం లేదని ములుగు మున్సిపాలిటీ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు మైదం మహేష్ అధికారులను కోరిన కూడా జీతం ఇవ్వలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మైదం మహేష్ ఆత్మహత్య కు కారణం కాంగ్రెస్ సర్కార్ రే కారణమని విమర్శించారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క బాధ్యత వహిం చి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన సర్కార్ మహేష్ మరణం పై దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. మంచినీళ్లు అను కొని పురుగుల మందు తాగినట్టు చెప్పి ఒక ఫేక్ వీడియోను సృష్టించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆదుకోవాల్సిన సర్కారీ ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టిందని మండి పడ్డారు. తప్పుడు చర్యలతో ప్రభుత్వ ఘోర వైఫల్యం కప్పు పుచ్చుకోలేరని బడే నాగజ్యోతి హెచ్చరించారు. మైదం మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడం లేదని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టమని, కార్యక్రమం ద్వారా వచ్చిన మొత్తాన్ని వారి కుటుంబానికి అందిస్తామని బడే నాగజ్యోతి తెలియజేశారు. మైదా మహేష్ కుటుంబానికి న్యాయం జరిగే దాకా ప్రభుత్వంపై పోరాట చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్ పాల్గొన్నారు.

# అధిక పని భారంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాం

- ఆన్లైన్ ప్రోగ్రాంల నుండి ఏఎన్ఎంలను మినహాయించాలి



**మంగపేట సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** ఎన్సిడి, స్క్రీనింగ్ వంటి ఆన్లైన్ కార్యక్రమాలతో అధిక పని భారంతో తీవ్ర వత్తిడీలకు, మానసిక సమస్యలకు గురి అవుతున్నామని ఆన్లైన్ ప్రోగ్రాంల నుండి ఏఎన్ఎం లను మినహాయించాలని సోమవారం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి స్వప్నిత కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ (ఎన్సిడి) ప్రోగ్రాంలో ఏఎన్ఎం లతో స్క్రీనింగ్ టెస్ట్ చేసి వాటితో పాటు ఆఫ్లైన్లో రిపోర్టు చేయాలని మాత్రమే గతంలో వెల్లడించారు. అదేవిధంగా రిపోర్టర్ ను తయారు చేస్తున్నాం. కానీ ఇప్పుడు ఆఫ్ లైన్ తో పాటు ఆన్లైన్ కూడా చేయాలని ఒత్తిడి చేయడం సరైంది కాదని అసలు ఆన్లైన్ ప్రక్రియ ఏఎన్ఎం లకు ఎటువంటి సంబంధం లేదని వారు వెల్లడించారు. ఇప్పటికే చాలా ఆన్లైన్ యాప్స్ ఉండడం కారణంగా తీవ్ర పని ఒత్తిడికి గురై అనేక మానసిక రుగ్మతలకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి ఎన్సీడీ, స్క్రీనింగ్ వంటి ప్రోగ్రామ్ ల నుండి ఏఎన్ఎం లను మినహాయించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లు జమున రాణి, మమత, ఎర్రమ్మ, లలిత, జయమ్మ, సులోచన, తిరుమల, నాగ శిరీష, నాగ లక్ష్మి, జయలు పాల్గొన్నారు.

# 10న ప్రాదేశిక ఓటర్ల తుది జాబితా



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ఓటరు జాబితా ప్రదర్శన చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్తు సి ఈ ఓ రామిరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు. తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని వినతి



**నస్పూర్ (జనంసాక్షి):** బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల ద్వారా బెస్ట్ అవైలబుల్ స్కూల్ అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి అర కొర నిధులు విడుదల చేయడంతో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.బెస్ట్ అవైలబుల్ పాఠశాలల నిర్వాహకులు కూడా బడ్జెట్ రాక విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసే పరిస్థితి నెలకొంటుంది. అంతే కాకుండా బడ్జెట్ రాక విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొంది కాబట్టి తక్షణమే ప్రభుత్వం దీనిపై స్పందించి పెండింగ్ ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయిలు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రగతిశీల ప్రదేశం విద్యార్థి సంఘంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు పి. సికిందర్ ,కే.కార్తీక్ పాల్గొన్నారు.

### ఏజెంట్ల పోరాట ఫలితమే..

# ఎల్ఐసి పాలసీలపై జీఎస్టీ తొలగింపు



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** గల్లీ నుండి ఢిల్లీ దాకా ఏజెంట్ల సంఘం ఏజెంట్స్ ఆర్గనైజేషన్ అఫ్ ఇండియా(ఏవోఐ) ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగానే నేడు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి జీవిత బీమా పై జీఎస్టీని రద్దు చేసిందని ఏవోఐ కరీంనగర్ డివిజన్ కన్వీనర్ పాలమాకుల రాజబాబు రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాడు మంచిర్యాల పట్టణంలోని ఎల్ఐసి ఆఫీస్ ఆవరణలో జీఎస్టీ రద్దు నిర్ణయాన్ని హర్షిస్తూ ఎల్ఐసి ఏజెంట్లు మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజా బాబు రెడ్డి మాట్లాడుతూ.... జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏజెంట్ల సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పోరాటాలు చేపట్టామని వారు తెలిపారు. ఈనెల 22 నుండి జీఎస్టీ విధింపు లేని కారణంగా జిల్లాలోని పాలసీదారులు, సామాన్య ప్రజలు విరివిగా ఎల్ఐసి పాలసీలు తీసుకుని బీమా రక్షణ పొందాలని వారు పిలుపునిచ్చారు. ఏజెంట్ల పోరాటానికి మద్దతునిచ్చిన ఐసీఈయూ , సిఐటియు సంఘాల నాయకులకు, ఏఓఐ అఖిలభారత నాయకత్వానికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓఐ రాష్ట్ర నాయకులు గాదాసు శ్రీనివాస్, విశ్వనాధుల వెంకటేశ్వర్లు, కుమారస్వామి, మహేష్, జక్కుల కుమార్, ఆశీర్వి్లసన్, లక్ష్మీనారాయణ, ముత్తె రమేష్, మాధవ్, నల్ల శ్రీనివాస్, భూమయ్య ఐసీఈయూ నాయకులు రంగు రాజేశం, మోతె రామదాసు ఇతరులు పాల్గొన్నారు.

# వినతులను సత్వరమే పరిష్కరించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- 136 ఫిర్యాదుల స్వీకరణ



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమానికి 136 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 60, జిడబ్ల్యూ ఎంసీ 21, విద్యాశాఖ 11, సహకార శాఖ 9, గృహ నిర్మాణ శాఖ 7, వైద్య ఆరోగ్య శాఖ, ఉపాధి కల్పన శాఖలకు 3 చొప్పున, ఇతర శాఖల కు సంబంధించిన 22 ఫిర్యాదులు వచ్చా యి .అర్జీదారుల దర ఖాస్తుల లో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, మానవతా దృక్పథంతో పరిష్కరించుటకు తగి న చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు .ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరి స్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, డిఆర్ ఓ విజయ లక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అను రాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబ శివరావు, హౌసింగ్ పీడీ గణపతి, , ఆర్సివో అపర్ణ, వివిధశాఖల జిల్లా అధికారులు, విభాగాల పర్యవేక్షకులు, పాల్గొన్నారు.

# ఐటీడీఏ గిరిజన దర్బార్‌లో గిరిజనుల వినతులు



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** ఐటిడిఏ సమావేశ మంది రంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరి ంచి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (16) దరఖాస్తులు చిత్ర మిశ్ర కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం రాజ్ కుమార్ పరిపా లన అధికారి, ఎం సురేష్ బాబు ఎస్ఓ -ఓడి ఐటిడిఏ, వాని డిఎం జిసిసి, శ్వై కిషోర్ కుమార్ డిప్యూటి తహసి ల్దార్ ఆర్ఓఎఫ్ఆర్, ఏ అనిల్ డిప్యూటి తహసిల్దార్ ఎస్డీసి, ఆర్ మహేందర్ ప్రోగ్రాం ఆఫీసర్ డిప్యూటి డిఎం హెచ్వో ఐటిడిఏ, కె క్రాంతి కుమార్ డిప్యూటి డిఎం హెచ్వో, కొమురం ప్రభాకర్ పేసా కో ఆర్డినేటర్, అల్లెం కిషోర్ జియాలజిస్ట్, ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆర్ఐటిఐ ఏటూరునాగారం, మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

### భూమి సాగు చేసుకుంటున్నాం

# సర్వే చేసి పట్టాలు చేయండి



**మహా ముత్తారం సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** భూమిపై చెమటూర్చి కాయ కష్టంతో భూమిని సాగు చేసుకుంటున్నాం సార్ సర్వే చేసి మాకు పట్టాలు చేయాలని ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ కు మండలంలోని నిమ్మగూడెం భూములకు సంబంధించిన గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను సాగు చేసుకుంటున్నా వారికే పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. నిమ్మగూడెం గ్రామంలో 1956వ సంవత్సరంలో రెవెన్యూ అధికారులు అడవి శాఖ అధికారులు సర్వే చేసిన భూమిని 900 ఎకరాలైతే ఆనాటి అడవి శాఖ అధికారి గ్రామ ప్రజలకు తెలుపకుండా నిజాంబాద్ కు చెందిన అడవి శాఖ అధికారి సుమారుగా 600 ఎకరాలు వారి వారి బంధువుల పట్ల భూమిని పట్టాలు చేసినట్టు గ్రామ రైతులు ప్రజా సంఘ నాయకులు వినతి పత్రంలో తెలియజేశారు. ఇప్పుడు భూభారతి చట్టం ద్వారా సాగు చేసుకుంటున్న భూమిని దుక్కి దున్నే వాడిదే భూమి అన్నట్టు రైతులు సాగు చేసుకుంటున్న భూమిని ఆ రైతులకు న్యాయం చేస్తూ పట్టాలు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.

# నిరుపేద చిన్నారి చదువుకు చేయూత



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 8(జనంసాక్షి):** వ్యాక్ ఫౌం డేషన్ జనరల్ సెక్రటరీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ వ్యాక్ ఫౌండేషన్ ద్వారా 17 సంత్సరాలు నుండి పలు సామజిక కార్యక్రమాలలో పాల్గొంటు,పేదవారికి ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈరోజు 35 వ డివిజన్ మైసయ్య నగర్ పేద కుటుంబానికి సంబంది ంచిన కొంగ అరుష్, తండ్రి రాజు విద్యార్థికి ఫౌండేషన్ నుండి 10,000/- హార్థిక సహాయం చేసారు. ఈ సం దర్భంగా వన్నాల మాట్లాడుతూ గత పదిహేడు సంవత్సరాలనుండి మా ఫౌండేషన్ పలు సామజిక సేవ కార్యక్రమాలలో పాల్గొంటు పేదప్రజలకు భరోసా ఇస్తూ అండగా ఉంటున్నాం. భవిష్యత్తులో కూడా సామజిక సేవలో, పేదప్రజలకు అండగా మా ఫౌండేషన్ ఉంటుం దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా,, వన్నాలతో పాటు బిజెపి వరంగల్ తూర్పు నియోజకవర్గం ఐటీ సోషల్ మీడియా కన్వీనర్ ఇనుముల అరుణ్, శివనగర్, కాశిబుగ్గ మండలం అధ్యక్షులు ఎండి. రఫీ, అపురూప రజనీష్, శివనగర్ మండల ప్రధానకార్యదర్శి వైట్ల గణేష్ , స్థానికులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఉదారత



**పాలకుర్తి, సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** మండల కేంద్రంలో గల జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు పూర్వపు విద్యార్థులు బీరువాను బహూకరి ంచారు. సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరిం చుకొని 2004- 2005 సంవ త్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పా యం శోభరాణితో పాటు ఉపాధ్యా యు లను శాలువాలతో ఘనంగా సత్కరించి పాఠశాలకు బీరువాను బహూకరిం చారు. సందర్భంగా ప్రధానోపాధ్యాయు లు శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకొని ఏ స్థాయిలో కన్నా తల్లిదండ్రులనం,ఉన్నఊరును, చదువుకున్న పాఠశాలను మరచి పోకూడదన్నారు. వారు చదువుకున్న పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. పాలకుర్తి పాఠశాలలో 2004- 2005 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలకు బీరువాను బహూకరించడం అభినందనీ యమని అన్నారు. ఈ పూర్వ విద్యార్థులు ముస్కు నిశాంత్, సముద్రాల ఆంజనేయులు,జీడి నరేందర్, రాపాక అనిల్, గాదేపాక కిరణ్,ఎండి నసీరుద్దీన్ ,నరేష్, నాగేందర్, చారగొండ్ల రవి, కట్యూరి సరిత. పాల్గొన్నారు.

# తండాల లింకు రోడ్ల అభివృద్ధికి మహర్దశ

- పాలకుర్తి నియోజకవర్గానికి 21 కోట్లు మంజూరు
- పాలకుర్తి నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** పాలకుర్తి. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రుల సహాయ సహకారాలు తీసుకుంటున్నానని, అభివృద్ధిలో నియోజకవర్గం అగ్రభాగాన ఉండేవిధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు భరోసా ఇచ్చారు. సోమవారం హైదరాబాదులో గల మైనారిటీ లు సంక్షేమ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను కలిసి పాలకుర్తి నియోజకవర్గం లోని తండాలు, ఆవాస ప్రాంతాలకు లింకు రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన మంత్రి లక్ష్మణ్ తండాలు, ఆవాస ప్రాంతాల లింకు రోడ్ల అభివృద్ధికి 21 కోట్ల నిధులను మంజూరు చేశారని ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి తెలిపారు. గత పది సంవత్సరాలుగా తండాలు, గూడాలకు లింకు రోడ్లు అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. తండాలకు, ఆవాస ప్రాంతాలకు లింకు రోడ్డు అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాయని మంత్రికి వివరించారని తెలిపారు. స్పందించిన మంత్రి 21 కోట్ల నిధులను మంజూరు చేస్తానని ఆమె ఇచ్చారని తెలిపారు. నిధుల మంజూరుతో తండాలకు, ఆవాస ప్రాంతాల లింకు రోడ్లకు మహర్దశ వచ్చిందని తెలిపారు. లింకు రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల మంత్రి లక్ష్మణ్ కు పాలకుర్తి నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## రాజీమార్గమే రాజమార్గం..



**దేవరకొండ, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితాంతం కొనసాగుతాయని, అందుకు రాజీమార్గమే రాజ మార్గమని సీనియర్ సివిల్ జడ్జి కమ్,దేవరకొండ మండల న్యాయ సేవ సంస్థ అధికారి సంస్థ చైర్మన్ కే.అనిత అన్నారు. సోమవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవా సంస్థ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ లోక్ అధాలత్ ను సద్వియోగం చేసుకోవాలని అన్నారు. ఈనెల 13వ తారీకు స్థానిక కోర్టులో సర్కిల్ పరిధిలో బాధితులు రాజీ పడదగిన క్రిమినల్,సివిల్ కేసులతోపాటు భూ తగాద, అక్రమ మద్యం,అమ్మకం, పేకాట మరియు దొంగతనాల కేసులు,రోడ్డు ప్రమాద, కుటుంబ తగదాలతో, ఆస్తి పంపకాలు, భార్యాభర్తల గొడవలతో పాటు ట్రాఫిక్ కేసులను సంబంధించి డ్రంక్ అండ్ డ్రైవ్,మైనర్,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ కేసులు మరియు వివిధ కేసులలో రాజీమార్గంలో పరిక్షించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయస్థానాల చుట్టూ తిరగకుండా కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. క్షణికావేశంలో భార్యాభర్తల మధ్య,అన్నదమ్ముల మధ్య జరిగిన అభివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని, అలాగే ఒకే గ్రామంలో నివాసముండేవారు కేసులతో గొడవలు పెట్టుకోవద్దని, పంథాలకు పోకుండా రాజీమార్గం ఉత్తమమైందని, రాజీమార్గం ద్వారా సఖ్యతగా ఉండాలని జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్ లో పరిష్కారమ్మైన కేసులకు పూర్తి చట్టబద్ధత ఉంటుందని అన్నారు. ఈనెల 13వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్ లో కక్షిదారులు అధికంగా పాల్గొని రాజీ మార్గం ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. న్యాయవాదులు, పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ,కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు కలసి కట్టుగా రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరు వర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్టు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కెవిఎస్ హరిష్ బాబు, పోలీస్ శాఖ అధికారులు, న్యావాదులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి

- జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## మంత్రి కోమటిరెడ్డితో ఎమ్మెల్యే మనోమర్ రెడ్డి భేటి

- ఆర్అండ్‌బీ రోడ్లపై ప్రత్యేక దృష్టి
- పనులు పూర్తయ్యేందుకు సహాకారం
- నియోజకవర్గ రోడ్ల పనులపై సమీక్ష.



**తాండూరు, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** నియోజకవర్గంలో ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నామని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వెల్లడించారు. సోమవారం హైదరాబాద్ లో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా తాండూరు నియోజకవర్గంలో ఆర్అండ్‌బీ ద్వారా చేపడుతున్న రోడ్ల అభివృద్ధి పనులపై సమీక్షించారు. రోడ్ల అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు సహకారం అందించాలని మంత్రిని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరారు. ఇందుకు మంత్రి వెంకట్ రెడ్డి స్పందిస్తూ రోడ్ల ప్రగతికి పూర్తి సహాకారం అందిస్తామని భరోసా అందించినట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ శాఖ సీఈ మోమన్ నాయక్ తదితరులు ఉన్నారు.

## భూములు కోల్పోయిన భూ బాధిత రైతులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**కొండాపూర్ సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** మండల పరిధిలో ని తోగర్ పల్లి గ్రామంలోని 418 సర్వే నంబర్లు గల 116 మంది రైతుల అసైన్డ్ భూమిని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆయంలో రైతుల దగ్గర నుండి తీసుకోవడం జరిగింది రైతులకు ఎకరాకు రెండు లక్షల యాభై వేల రూపాయల చొప్పున ధర నిర్ణయించి రైతుల వద్ద నుండి కొనుగోలు చేసింది. రైతులకు డబ్బులతో పాటు ఒక ప్లాటు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు ఎటువంటి సెంటు భూమి కూడా రైతులకు ఇవ్వలేదు గతంలో రైతులకు ఇచ్చినటువంటి హామీ మేరకు 121 గజల ఇండ్ల స్థలాలను ఇవ్వాలని తొగరపల్లి టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎర్రోళ్ల రవి, టిఆర్ఎస్ కార్యకర్తలు భూ బాధితులతో కలిసి సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్కు భూమి కోల్పోయిన రైతులకు వెంటనే ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలని రైతుల సమక్షంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో రైతులతో కలిసి తాసిల్దార్ బి అశోక్ కు వినతి పత్రం ఇచ్చారు. రైతులకు ఇచ్చినటువంటి హామీ మేరకు తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు కోరారు.

# ఏటీసీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

- కలెక్టర్ జితేష్ వి పాటిల్

**మణుగూరు, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** ప్రభుత్వం కల్పించే అవకాశాలను యువత అందిపుచ్చుకొని తమ భవిష్యత్తును బలోపేతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలోని ఏటీసీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీసీ భవన సముదాయాన్ని పరిశీలించారు. ఐటిఐ లను ఆధునీకరించే క్రమంలో ఏటీసీలను ఏర్పాటు చేశామని, వీటిలో శిక్షణ పొందిన విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఏటీసీ శిక్షణ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి వివిధ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. విద్యార్థులు శిక్షణ కాలంలో కష్టపడి చదివి సంపూర్ణ నైపుణ్యాన్ని పొందాలని, వారికి కావలసిన పుస్తకాలను ఉచితంగా అందజేస్తామని, ఆలాగే అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు పరికరాలు కల్పించాలని దానికి



అవసరమైన ప్రణాళికలు రూపొందించి నివేదికలు అందజేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

### ఎన్‌సిసి క్యాంప్ సందర్శన

మణుగూరు లో తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో తెలంగాణ 11వ ఎన్‌సిసి ఖమ్మం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్సిసి క్యాంపును సందర్శించారు. ఇవాళ ప్రారంభమైన ఎన్ సి సి క్యాంపు ఈ నెల 17 తేది నుంచి పది రోజులు పాటు 700 మందితో ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంప్ కమాండెంట్ కల్నల్ సంజయ్ కుమార్ భద్ర, క్యాంప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవులను కలిసి క్యాంపు వివరాలు, శిక్షణ, శిక్షణానంతరం ఉద్యోగ అవకాశాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంపు సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. క్యాంపు ప్రదేశంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్సిసి శిక్షణ ద్వారా క్రమశిక్షణ, నాయకత్వం దేశ సేవ వంటి విలువలు పెరుగుతాయన్నారు. జిల్లాలో రథం గుట్ట వంటి సహజ సౌందర్య ప్రదేశాలను ఎన్సిసి అడ్వెంచర్ క్యాంపులకు వినియోగించుకోవచ్చని, దీని ద్వారా జిల్లా పర్యాటక రంగంలో మరింత ప్రాధాన్యతను పొందుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ వెంకటేశ్వరరావు ఐటిఐ సూపరింటెంట్ జ్యోతిరాణి, ఏటీవోలు జీ.వీ కృష్ణారావు, వేణుగోపాల్ మరియు ఏటీసీ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలియజేయాలి



**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** రానున్న జడ్పీటిసి,ఎంపీటీసీ ఎన్నికల దృష్ట్యా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్లపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కోరారు.సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రచురణ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 6న జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలకు చెందిన ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా ప్రచురించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో 23 జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, 235 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలలో మొత్తం 6,94,815 మంది ఓటర్లు ఉన్నారని,1272 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ విషయంలో సెప్టెంబర్ 8న జిల్లా స్థాయి లో,మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా ఎంపిడిఓ లకి తెలియజేయాలని, సెప్టెంబర్ 9న అభ్యంతరాలు,రాజకీయ పార్టీల సూచనలు పరిష్కరించటం జరుగుతుందని అన్నారు. ఈ నెల 10న తుది ఓటరు జాబితాను పబ్లిష్ చేయటం జరుగుతుందని తెలిపారు.బిఎల్ఓలు క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం ఓటును బదిలీ చేయటం, తొలగించటం పకడ్బందీగా ఆమోదం తెలపటం జరుగుతుందని అన్నారు.చనిపోయిన ఓటర్ల వివరాలను మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు కుటుంబ సభ్యుల ఆమోదం తీసుకొని ఫారం -7 ద్వారా తొలగిస్తామని తెలిపారు.ఈ సమావేశం లో జడ్పి సీఈవో వివి.అప్పారావు, డిపిఓ యాదగిరి,జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష,డిఎల్పిఓ నారాయణరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రాజేశ్వరరావు, నర్సింహా, అబీద్,గోపి, బిక్షం, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు,రమేష్, డేవిడ్ కుమార్, సైదులు,చంద్రశేఖర్, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శివన్నగూడలో ఏర్పాటు చేయాలి

**మర్రిగూడ, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** మర్రిగూడ మండలంలో నిరుపయోగంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శివన్నగూడ గ్రామానికి తరలించాలని సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్, మర్రిగూడ మండల ప్రజల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని గత రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేయడం జరిగింది, ఓపి పెరుగుతుండడంతో గత కొన్ని రోజుల క్రితం30 పడకల ఆసుపత్రిని కాంగ్రెస్ ప్రభుత్వం 50 పడకలుగా పెంచుతూ జీవో జారీ చేయడం జరిగింది. రెండు వైద్య కేంద్రాలు ఒకేచోట ఉండడం చట్ట విరుద్ధం అని భావించిన అప్పటి ప్రజాప్రతినిధులు అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శివన్న గూడ గ్రామానికి తరలించినట్లయితే పరిసర గ్రామాలైన ఖుదాబక్ష్ పల్లి, వెంకే పల్లి, చర్లగూడెం,అంతంపేట ఇందుర్తి,కొట్టాల,నామపురం, సరంపేట, లెంకలపల్లి గ్రామాలలో సుమారుగా 30 వేల మంది పేద ప్రజలకు వైద్య సదుపాయం అందుతుందనే ఉద్దేశంతో



శివన్నగూడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. అప్పటి అధికారులు ఉత్తర్వులు జారీ జారీ చేశారు. అంతలోనే ప్రభుత్వం మారడంతో ఇప్పటివరకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేకపోయారు ఇప్పటికైనా పై విషయాన్ని పరిశీలించి వీలైనంత తొందరగా శివన్నగూడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** ప్రజావాణి ఫిర్యాదులను జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ద పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరెట్‌లో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాలను సమీక్షిస్తూ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్న శాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.భూములకు సంబంధించి 26 ఫిర్యాదులు, ఎంపీడీవోలకు 10, వైద్య ఆరోగ్య శాఖకు 4, మున్సిపల్ కమిషనర్లకు 3, ఇతర అధికారులకు 20 ఫిర్యాదులు, మొత్తం 63 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని



పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవ్, డిఆర్డిఓ పిడి వివి అప్పారావు, డిపిఓ యాదగిరి, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిసీఓ పద్మ, డిఈఓ అశోక్, డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్, డిఎస్ఓ మోహన్ బాబు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, సూపరింటెండెంట్లు ,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** సమసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ తట్టి అన్నారం తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీతా వేణుగోపాల్ రెడ్డి అన్నారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తట్టి అన్నారం ప్రాథమిక పాఠశాలలో పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులు రూప్ సింగ్, వసంతలక్ష్మీ లతో పాటు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా బాచారం ప్రాథమిక పాఠశాల నుండి బదిలీపై వచ్చిన డి.విశ్వప్రసాద్ లను సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేవిడి గీతా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలోని ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని చెప్పారు. చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వస్తారని, వారికి సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వేలాదిమంది భవిష్యత్తును సన్మార్గంలో నడిపే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు వంద శాతం పాఠశాలకు హాజరైతే విద్యార్థుల హాజరు కూడా అదేవిధంగా హాజరవుతారని చెప్పారు. విద్యార్థులు ఇంటిలో కంటే పాఠశాలలోనే ఎకువ సమయం గడుపుతారని తద్వారా గురువుతో అనుబంధం పెరుగుతుందన్నారు. గురువుల సూచనలు పాటించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఎల్లవేళలా సహాయ,సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షులు కొండల్ రెడ్డి, రజినికాంత్ రెడ్డి, పావని, దివ్య, అభినవ్ రెడ్డి, భ్రమర తేజ, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలు పరిష్కారానికి కృషి



**కాప్రా, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** నాగారం మున్సిపల్ పరిధి తొమ్మిదవ వార్డ్ విజయపురి కాలనీ, అనురాగ్ సిరి రెసిడెన్సిలో ఉన్న డ్రైనేజ్, వాటర్ సమస్యలను పరిష్కరించాలని కాలనీ అసోసియేషన్ సభ్యుల సోమవారం నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మంగళవారం మున్సిపల్ డిఈ సంతోష్ తో కలిసి కాలనీలను పర్యటించారు. సానుకూలంగా స్పందించిన డిఈ సంతోష్ కమిషనర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం అయ్యేటట్టు చేస్తానని అసోసియేషన్ సభ్యుల తెలిపారు.

# యూరియా కోసం మండుటెండలో అన్నదాతలు

- ఉదయం నుంచి క్యూ లైన్‌లో నిలిచినా కనీసం టోకెన్ ఇవ్వలేదని ఆగ్రహం
- సాగర్ రోడ్ పై రాస్తారోకో
- భారీగా ట్రాఫిక్ జామ్

**హాలియా, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. అవసరానికి తగ్గట్టు యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు. వానకాలం సీజన్ ప్రారంభమై పంటలు సాగుచేసిన రైతులు యూరియా కొరత ఏర్పడడంతో ప్రతిరోజు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని కొత్తపల్లి సహకారం కేంద్రం వద్ద సోమవారం యూరియా కోసం రైతులు ఉదయం నుంచే భారీ సంఖ్యలో క్యూ కట్టారు. ఆధార్ కార్డులు చేత పట్టుకొని తమ వంతు కోసం గంటలకొద్దీ నిరీక్షించారు. ఉదయం నుంచి 10 గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో రైతులు రావడంతో మధ్యాహ్నం ఒంటి గంట కే యూరియా అయిపోయిందని అధికారులు చేతులెత్తేశారు. దీంతో ఆగ్రహించిన రైతులు సాగర్ రోడ్ పై రాస్తారోకో నిర్వహించారు. ట్రాఫిక్ జామ్ భారీగా కావడంతో సంఘటనా స్థలానికి హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ చేరుకొని రైతులను శాంతింప చేశారు. క్యూలో నిలబడ్డ మాకు టోకెన్ ఇవ్వాలని రైతులు పట్టుపట్టారు. రేపు లైన్‌లో నిలబడితే మా పరిస్థితి ఇదే కదా అని వాపోయారు.



రాస్తారోకో చేస్తున్న రైతులతో ఎస్సై మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు.







# ఓయో ఇక.. ప్రిజం

## ఐపీఓ ముంగిట పేరు మార్చుకున్న కంపెనీ

**జనంసాక్షి:**గ్లోబల్ ట్రావెల్ టెక్ ప్లాట్ ఫామ్ ఓయో కంపెనీ పేరు మారింది. ఐపీఓ ముంగిట ఓయో మాతృసంస్థ ఒరావెల్ స్టేస్ తన పేరును 'ప్రిజం'గా మార్చుకుంది. ఇది దాని అన్ని వ్యాపారాలకు గొడుగు సంస్థగా పనిచేస్తుంది. తమ ప్లాట్ ఫామ్‌కు సంబంధించిన వివిధ బ్రాండ్లను ఏకతాటిపైకి తీసుకు రానుంది. అయితే ఒక బ్రాండ్‌గా ఓయో పేరు మాత్రం కొనసాగుతుందని కంపెనీ వెల్లడించింది. ఒరావెల్ స్టేస్ ఇకపై 'ప్రిజం లైఫ్' సంక్షిప్తంగా 'ప్రిజం'గా కొత్త కార్పొరేట్ గుర్తింపును కొనసాగిస్తుందని ఓయో షేర్ హోల్డర్లకు పంపిన లేఖలో బోర్డు చైర్మన్, వ్యవస్థాపకుడు రితేష్ అగర్వాల్ పేర్కొన్నారు."ప్రిజం మన విభిన్న వ్యాపారాలన్నింటికీ గొడుగులా పనిచేస్తుంది,



మరింత సమర్థవంతంగా పనిచేయడానికి, మనం ఎవరో స్పష్టంగా తెలియజేయడానికి మనకు సహాయం డుతుంది. ఇది మన వేర్వేరు బ్రాండ్లను విడిపోకుండా కలుపుతుంది" అని అగర్వాల్ లేఖలో పేర్కొన్నారు. మాతృ సంస్థ పేరు మార్చాలని నిర్ణయించిన యాజమాన్యం కొత్త పేరు సూచించాలని ప్రపంచస్థాయిలో ఓ పోటీ పెట్టింది. ఇందులో 6,000 లకు పైగా వచ్చిన సూచనల్లో నుంచి ప్రిజం పేరును ఎంపిక చేసింది. అగర్వాల్ 2012లో స్థాపించిన ఓయో 35 దేశాల్లో 100 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలు అందిస్తోంది. ఓయో, మోటెల్ 6, టౌన్ హౌస్, సండే, ప్యాలెట్ వంటి బ్రాండ్ల కింద హోటళ్లను ఈ గ్రూప్ పోర్ట్ ఫోలియో విస్తరించింది. వెకేషన్ హోమ్స్ విభాగంలో బెల్విల్లా, డాన్ సెంటర్, చెక్ మైగెస్ట్, స్టూడియో ప్రెస్టీజ్ వంటి వివిధ బ్రాండ్లను నిర్వహిస్తోంది. అమెరికాలోని జీ6 హాస్పిటాలిటీ ద్వారా దక్కించుకున్న స్టూడియో 6 ఈ ఎక్స్టెండెడ్ స్టే కేటగిరీకి ప్రాతినిధ్యం వహిస్తోంది. అదనంగా, పోర్ట్ ఫోలియోలో వర్క్ స్పేస్ లు, సెలబ్రేషన్ స్పేస్ లు ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భాగస్వామ్య సాధనాలు, డేటా సైన్స్ ప్లాట్‌ఫామ్‌లతో సహా ఆతిథ్య సాంకేతిక పరిష్కారాలను కూడా ఈ గ్రూప్ అందిస్తుంది.




## రూ.7 లక్షలు తగ్గిన క్యూ8 ధర

**న్యూఢిల్లీ,జనంసాక్షి:**జర్మన్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి సోమవారం (సెప్టెంబర్ 8) భారతదేశంలోని అన్ని మోడళ్లలో ధరల తగ్గింపును ప్రకటించింది. జీఎస్టీ తగ్గింపు తరువాత కంపెనీ ఈ ప్రకటన చేసింది. ఇది ఆడి కార్ల కొనుగోలుదారులకు కొంత ప్రయోజనం చేకూరుస్తుంది. 2.0 అమలు తర్వాత 'ఆడి ఇండియా' తన ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియో అంతటా సవరించిన ధరలను ఒక ప్రకటనలో ప్రకటించింది. ధరల తగ్గుదల తరువాత మోడల్‌ను బట్టి రూ. 2.6 లక్షల నుంచి రూ. 7.8 లక్షల వరకు ప్రయోజనాలను పొందవచ్చు. సరికొత్త ధరలు త్వరలోనే అందుబాటులోకి వస్తాయి. పండుగ సీజన్‌కు ముందు కస్టమర్ డిమాండ్‌కు ధరల తగ్గింపు ఊతం ఇస్తున్నాయని ప్రకటన పేర్కొంది.

## లాభాల్లో స్టాక్‌మార్కెట్..

### దూసుకెళ్లిన టాటా మోటర్స్ షేర్లు

**జనంసాక్షి:**బెంచ్ మార్క్ ఇండియన్ ఈక్విటీ సూచీలు సెషన్ ముగిసే సమయానికి లాభాలు కొంత తగ్గినప్పటికీ సోమవారం సానుకూలంగానే ముగిశాయి. ఇంట్రాడేలో 81,171.38 పాయింట్ల గరిష్టాన్ని తాకిన బీఎస్ఈ సెన్సెక్స్ సోమవారం సెషన్లో 76.54 పాయింట్లు (0.09 శాతం) పెరిగి 80,787.30 వద్ద ముగిసింది.నిఫ్టీ 50 32.15 పాయింట్లు (0.13 శాతం) పెరిగి 24,773.15 వద్ద స్థిరపడింది. నేటి ట్రేడింగ్ లో సూచీ 24,885.50 నుంచి 24,751.55 మధ్య కదలాడింది. విస్తృత మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 సూచీలు వరుసగా 0.50 శాతం, 0.16 శాతం లాభాలతో ముగిశాయి. భారత్ ఫోర్జ్, అశోక్ లేలాండ్, మదర్సన్ సుమి, టాటా మోటార్స్ నేతృత్వంలో నిఫ్టీ ఆటో ఇండెక్స్ 3.30 శాతం లాభాలతో స్థిరపడింది. మరోవైపు నిఫ్టీ ఐటీ 0.94 శాతం నష్టపోయింది. పెర్సిస్టెంట్ సిస్టమ్స్, ఎల్ టిఐ, టెక్ మహీంద్రా టాప్ లూజర్స్ గా నిలిచాయి.ఎన్ఎస్ఈలో ట్రేడైన 3,144 షేర్లలో 1,749 షేర్లు లాభాల్లో ముగియగా, 1,285 షేర్లు నష్టాల్లో ముగిశాయి. 110 షేర్లలో ఎలాంటి మార్పు లేదు. మొత్తం 114 స్టాక్స్ 52 వారాల గరిష్టాన్ని తాకగా, 50 స్టాక్స్ 52 వారాల కనిష్టానికి పడిపోయాయి. ఎన్ఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ 5.07 ట్రిలియన్ డాలర్లుగా ఉంది.

## హైదరాబాద్‌లో టీవీఎస్ 150 సీసీ స్కూటర్ ఆవిష్కరణ..

**హైదరాబాద్,జనంసాక్షి:**టీవీఎస్ మోటార్ హైపర్ స్పోర్ట్ స్కూటర్ 'ఎన్‌టార్క్ 150'ను హైదరాబాద్‌లో ఆవిష్కరించింది. స్పోర్టీ, ప్రీమియంలుక్‌తో ఈ మోడల్ రెండు వేరియంట్లలో లభిస్తుందని కంపెనీ తెలిపింది.ఎక్స్‌షోరూం వద్ద బేస్ వేరియంట్ ధర రూ.1,19,000, అధునాతన టీఎఫ్‌టీ వేరియంట్ ధర రూ.1,29,000గా ఉంటుందని కంపెనీ పేర్కొంది. అయితే ఈ ధరల్లో ఇటీవలి జీఎస్టీ శ్లాబుల సరళీకరణను పరిగణించలేదని, సెప్టెంబర్ 22 తర్వాత కొత్త ధరలు అప్‌డేట్ అయ్యే అవకాశం ఉందని సంస్థ అధికారులు స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో ఈ స్కూటర్ ఆవిష్కరించిన నేపథ్యంలో కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్(హెడ్ కమ్యుటర్, ఈవీ బిజినెస్ అండ్ హెడ్ బ్రాండ్ మీడియా) అనిరుద్ధా హల్దార్ మాట్లాడుతూ..'అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించిన ఈ స్కూటర్‌ను జెన్‌జీ(2000 తర్వాత జన్మించినవారు) యువత ఎంతో ఇష్టపడుతారు. ఈ స్కూటర్ పర్ఫార్మెన్స్, ఫ్యుచరిస్టిక్ డిజైన్‌కు



సంబంధించి మెరుగైన అనుభవాన్ని ఇస్తుంది. ఇందులోని టీఎఫ్‌టీ వేరియంట్‌లో స్మార్ట్ ఫీచర్లు ఉన్నాయి. అలెక్సా, స్మార్ట్ వాచ్ అడాప్టబిలిటీ, టర్న్-బై-టర్న్ నావిగేషన్, ఎస్ఎంఎస్/కాల్ అలర్ట్‌లు వంటివి ఉన్నాయి' అని చెప్పారు.రైడ్ మోడ్‌లు, భద్రతకు సంబంధించి కూడా ఇందులో జాగ్రత్తలు వహించినట్లు కంపెనీ తెలిపింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..ఇందులో రేస్ మోడ్, స్ట్రీట్ మోడ్ అనే డ్యూయల్ రైడ్ మోడ్స్ ఉన్నాయి. పరిస్థితులుకు తగినట్లు ఏదైనా వాడుకునేందుకు వీలుంటుంది. క్రాష్ అలర్ట్, థెఫ్ట్ హెచ్చరిక, ఎమర్జెన్సీ బ్రేక్ వార్నింగ్, లైవ్ వెహికల్ ట్రాకింగ్, పార్క్ చేసిన ప్రదేశం, సింగిల్ ఛానల్ ఏబీఎస్ వంటి ఫీచర్లు ఉన్నాయని కంపెనీ పేర్కొంది.కంపెనీ వివరాల ప్రకారం.. 149.7సీసీ ఇంజిన్.. గరిష్టంగా 7,000 ఆర్‌పీఎం వద్ద 13.2 పీఎస్ పవర్, 5,500 ఆర్‌పీఎం వద్ద 14.2 ఎన్‌ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. కేవలం 6.3 సెకన్లలో 0 నుండి 60 కి.మీ వేగాన్ని అందుకోగలదు. గంటకు 104 కి.మీ వేగం ప్రయాణించలదు.

## ఖరీదైన అపార్ట్‌మెంట్‌లు.. బాలీవుడ్ నటులకు భారీ లాభాలు

**ముంబై,జనంసాక్షి:**ముంబైలోని ఖరీదైన అపార్ట్‌మెంట్‌లు బాలీవుడ్ నటులకు భారీ లాభాలు తెచ్చిపెట్టాయి. బాలీవుడ్ నటి మలైకా అరోరా ముంబైలోని అంధేరీ వెస్ట్ లో ఉన్న తన విలాసవంతమైన అపార్ట్ మెంట్ ను రూ.5.30 కోట్లకు అమ్మేసింది.ఆన్‌లైన్ రియల్ ఎస్టేట్ ప్లాట్‌ఫామ్ స్క్వేర్ యార్డ్స్ ప్రకారం.. ఈ లావాదేవీ 2025 ఆగస్టులో ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ (ఐజీఆర్) వద్ద నమోదైంది. అంధేరి వెస్ట్ లోని లోఖండ్ వాలాలో ఉన్న రన్వాల్ ఎలిగంటే అనే హై ఎండ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లో ఈ ప్రాపర్టీ ఉంది.మలైకా ఈ అపార్ట్‌మెంట్‌ను 2018 మార్చిలో



రూ.3.26 కోట్లకు కొనుగోలు చేశారు. అంటే ఆమె దీనిపై 62 శాతం రూ.2.04 కోట్ల లాభాన్ని ఆర్జించారు. ఈ అపార్ట్మెంట్ కార్పెట్ ఏరియా 1,369 చదరపు అడుగులు, బిల్టప్ ఏరియా 152.68 చదరపు మీటర్లు. ఈ సేల్ లో ఒక కారు పార్కింగ్ స్పేస్ కూడా ఉంది. స్టాంప్ డ్యూటీ కింద రూ.31.08 లక్షలు, రిజిస్ట్రేషన్ చార్జీల కింద రూ.30 వేలు చెల్లించా రు.స్క్వేర్ యార్డ్స్ డేటా ప్రకారం.. 2024 సెప్టెంబర్ నుంచి 2025 ఆగస్టు మధ్య రన్వాల్ ఎలిగెంట్ ప్రాజెక్టులో మొత్తం రూ.109 కోట్ల విలువైన 22 రిజిస్టర్డ్ ప్రాపర్టీ లావాదేవీలు జరిగాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్టులో సగటు ప్రాపర్టీ ధర చదరపు అడుగుకు రూ.33,150గా ఉంది. అంధేరి వెస్ట్ ముంబైలో అత్యంత డిమాండ్ ఉన్న నివాస ప్రాంతాలలో ఒకటి. లగ్జరీ అపార్ట్‌మెంట్లు, ఎంటర్టైన్మెంట్ హబ్‌లకు ఇది ప్రసిద్ధిగాంచిది.మరో బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ముంబైలోని ఖర్ లో ఉన్న తన విలాసవంతమైన అపార్ట్ మెంట్ ను విక్రయించాడు. 2025 సెప్టెంబర్లో రిజిస్ట్రేషన్ పూర్తయింది. ఈ అపార్ట్ మెంట్ అత్యాధునిక రుస్తుంజీ పారామౌంట్ ప్రాజెక్టులో భాగం. దీని కార్పెట్ ఏరియా 1,989.72 చదరపు మీటర్లు, బిల్టప్ ఏరియా 2,189 చదరపు మీటర్లు. ఈ ఫ్లాట్ లో మూడు కార్ పార్కింగ్ స్థలాలు ఉండటం గమనార్హం.2018లో టైగర్ ఈ ప్రాపర్టీని రూ.11.62 కోట్లకు కొనుగోలు చేశాడు. 2025లో రూ.15.60 కోట్లకు విక్రయించి రూ.3.98 కోట్ల లాభం, పెట్టుబడిపై 34.25 శాతం రాబడి వచ్చింది. ఈ లావాదేవీకి రూ.93.60 లక్షల స్టాంప్ డ్యూటీ, రూ.30 వేల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించారు. ఈ అపార్ట్‌మెంట్ వెస్టన్ ఎక్స్‌ప్రెస్ హైవే, రాబోయే మెట్రో మార్గాలతో బాగా అనుసంధానమై ఉంది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్, లోయర్ పరేల్, ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి కీలక ప్రదేశాలకు ఇది దగ్గరగా ఉంది.



# ట్రంప్‌కు 'సుప్రీం' టెన్షన్..

## తీర్పు వ్యతిరేకంగా వస్తే వసూలు చేసిందంతా కక్కాల్సిందే!

వాషింగ్టన్: ప్రపంచ దేశాలపై పన్నులు విధిస్తూ ఎంజాయ్ చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కొత్త టెన్షన్ పట్టుకున్నట్టు తెలుస్తోంది. సుంకాల విషయంలో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో తీర్పు వస్తే.. ఇప్పటి వరకు వచ్చిన బిలియన్ డాలర్ల ఆదాయం రీఫండ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇదే విషయాన్ని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ వెల్లడిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తాజాగా మీట్ ది ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాల విషయమై సుప్రీంకోర్టులో తీర్పు రావాల్సి ఉంది. కోర్టు తీర్పును ట్రంప్‌కు అనుకూలంగా వస్తే మంచిదే. ఒకవేళ సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే మాత్రం.. మేము దాదాపు సగం సుంకాలకు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ఇది అమెరికా ట్రెజరీకి భయంకరంగా మారుతుంది. తిరిగి చెల్లింపులను జారీ చేయడానికి పరిపాలన సిద్ధంగా ఉందా లేదా? అనేది తేలాలి. అదే జరిగితే పలు దేశాల నుంచి ముక్కు పిండి వసూలు చేసిందంతా అమెరికా కక్కాల్సి ఉంటుంది. అయితే, సుప్రీంకోర్టులో ట్రంప్ అనుకూల తీర్పు



వస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. ఇక, 1977 అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద ట్రంప్‌కు భారీ సుంకాలను విధించే అధికారం లేదని రెండు ఫెడరల్ కోర్టులు తేల్చిన తర్వాత బెసెంట్ ఇలా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.ఇదిలా ఉండగా.. ప్రపంచ దేశాలపై పన్నులు విధించేందుకు బ్రేకులు పడుతుండటంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యంత్రాంగం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఫెడరల్ చట్టం ప్రకారం అధ్యక్షుడికి దిగుమతులపై సుంకాలు విధించే హక్కు ఉందని పేర్కొంటూ ఈ కేసును అత్యవసరంగా విచారణ జరపాలని కోరింది. ఎమర్జెన్సీ అధికార చట్టం ప్రకారం ట్రంప్ సుంకాలు విధించారని ఇటీవల అప్పీల్స్ కోర్టు తీర్పునిచ్చింది. ఆ సుంకాలు చట్టవిరుద్ధమని పేర్కొనడంతో ట్రంప్ యంత్రాంగం సుప్రీం తలుపుతట్టింది.నవంబర్ ప్రారంభంలోనే ఈ కేసుపై వాదనలు వినాలని సొలిసిటర్ జనరల్ డి.జాన్ సావర్ న్యాయమూర్తిని కోరారు. 'అప్పీల్స్ కోర్టు నిర్ణయం అధ్యక్షుడు ఐదు నెలలుగా విదేశాలతో కొనసాగిస్తున్న చర్చలను అనిశ్చితిలోకి నెడుతుంది. ఇప్పటికే పూర్తయిన చర్చలను, జరగబోయే చర్చలను ప్రమాదంలో పడేస్తుంది' అని వ్యాఖ్యానించారు. ఈ వాదనను లిబర్టీ జస్టిస్ సెంటర్ వ్యాజ్య డైరెక్టర్, సీనియర్ న్యాయవాది జెఫ్రీ ష్వాబ్ తోసిపుచ్చారు. 'చట్టవిరుద్ధమైన సుంకాలు చిన్న వ్యాపారాలకు తీవ్ర హాని కలిగిస్తున్నాయి. వాటి మనుగడ ప్రమాదంలో పడుతోంది. ఈ కేసులో మా క్లయింట్లకు సత్వరం పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నాం' అని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై వ్యాపార వర్గాలు ఇప్పటికే రెండు న్యాయస్థానాల్లో పైచేయి సాధించాయి.


## 'బందీ ఒప్పందం'పై హమాస్‌కు ట్రంప్ తుది హెచ్చరిక

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా హమాస్‌కు తుది హెచ్చరిక జారీ చేశారు. గాజా నుండి బందీలను విడుదల చేయడానికి ఉద్దేశించిన ఒప్పందాన్ని అంగీకరించాలని ట్రంప్ పాలస్తీనా మిలిటెంట్ గ్రూపు హమాస్‌ను కోరారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సెప్టెంబర్ ఏడున 'ఇజ్రాయెల్ ప్రజలు నా నిబంధనలను అంగీకరించారు. హమాస్ కూడా అంగీకరించాల్సిన సమయం ఆసన్నమైంది' అని తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్ పోస్ట్‌లో రాశారు.'ఒప్పందాన్ని అంగీకరించకపోతే వచ్చే పరిణామాల గురించి ఇప్పటికే హమాస్‌ను హెచ్చరించాను. ఇది నా తుది హెచ్చరిక, మరొకటి ఉండదు' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇదేవిధంగా విలేకరులతో మాట్లాడిన ఆయన గాజా ఒప్పందానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. 'గాజాపై మనం త్వరలోనే ఒక ఒప్పందం కుదుర్చుకోబోతున్నాం. బందీల తిరిగి తెచ్చుకుంటామని ఆశిస్తున్నాను. గాజా యుద్ధం మేము పరిష్కరించాలనుకుంటున్న పెద్ద సమస్య' అని ట్రంప్ అన్నారు.గాజాలో మిగిలిన బందీల గురించి ట్రంప్ మాట్లాడుతూ యుద్ధం 23వ నెలలోకి అడుగుపెడుతున్నందున అక్కడ మిగిలిన బందీల సంఖ్య 20 కంటే తక్కువగా ఉండవచ్చన్నారు. వారిలో చాలామంది చనిపోయి ఉండవచ్చన్నారు. కాగా ఈ ఒప్పందం ప్రకారం హమాస్ దగ్గర మిగిలిన 48 మంది బందీలను ఇజ్రాయెల్ జైలులో ఉన్న వేలాది మంది పాలస్తీనా ఖైదీలకు బదులుగా కాల్పుల విరమణ మొదటి రోజునే విడుదల చేయాలి. కాల్పుల విరమణ సమయంలో యుద్ధాన్ని ముగించడానికి చర్చలు జరపాలి. కాగా ట్రంప్ ప్రతిపాదనను ఇజ్రాయెల్ పరిశీలిస్తోందని ఆ దేశ విదేశాంగ మంత్రి గిడియాన్ సర్ అ?న్నారు. హమాస్ బందీలను విడుదల చేసి, ఆయుధాలను వదిలివేస్తే గాజాలో యుద్ధం ముగించవచ్చన్నారు.

**మల్లెపూలు తీసుకెళ్లినందుకు.. మలయాళ నటి నవ్య నాయర్‌కి ఆస్ట్రేలియాలో రూ.1.14 లక్షల జరిమానా**

# ఆస్ట్రేలియాలో మూరెడు మల్లెపూలే కాదు.. వీటితోనూ తంటాలే!

మల్లెపూలు తీసుకెళ్లినందుకు.. మలయాళ నటి నవ్య నాయర్‌కి ఆస్ట్రేలియాలో రూ.1.14 లక్షల జరిమానా విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మూరెడు మల్లెపూలు..అదీ బ్యాగులో ఉన్నందుకే ఆమెకు ఆ ఫైన్ పడింది. ఈ చేదు అనుభవంపై ఆమె సెటైర్లు వేసుకుంటోంది కూడా. అయితే..ఆస్ట్రేలియా మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టుకు ప్రపంచంలోని అత్యంత కఠినమైన బయోసెక్యూరిటీ చట్టాలు ఉన్న విమానాశ్రయాంగా పేరుంది. కేవలం మల్లపూలే కాదు.. మరికొన్ని వస్తువులను కూడా అక్కడికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరని మీకు తెలుసా?.. ఓనం ఈవెంట్‌కు హాజరయ్యేందుకు వెళ్లిన మల్లూ బ్యూటీ నవ్య నాయర్‌కు చేదు అనుభవం ఎదురైంది. తన తండ్రి తచ్చిన మల్లెపూల మూరను ఆమె బ్యాగులో ఉంచుకుని ఎయిర్‌పోర్టులో దిగారు. అయితే.. మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టులో వాటిని గుర్తించిన సిబ్బంది అధికారులకు సమాచారం ఇవ్వడంతో.. అక్కడి అధికారులు ఆమెకు రూ.1.14లక్షల జరిమానా వేశారు. 28 రోజుల్లో ఆ జరిమానా కట్టాలని ఆమెకు స్పష్టం చేశారు. మల్లెపూల తరహాలో మూరెడున్న వంద కేటగిరీల వస్తువులపై అక్కడ నిషేధం అమల్లో ఉంది. అందులో.. తాజా, ఎండిన పూలు, తాజా పండ్లు, కూరగాయలు, మూలికలు, మసాలా దినుసులు, గింజలు, పాల సంబంధిత ఉత్పత్తులు, బర్ఫీ.. రసగుల్లా, రసమలై, గులాబ్‌జామూన్, మైసూర్ పాక్, సోన్‌పాపిడి ఇలా.. స్వీట్లు, బియ్యం, టీ, ఇంటి భోజనం, తేనే, పెంపుడు జంతువుల ఆహారం.. ఈకలు, ఎముకలు, చర్మం (సంబంధిత వస్తువులు కూడా!), చెట్లు.. జంతువుల నుంచి తయారు చేసిన మందులు, చివరకు.. విమాన, నౌకల ప్రయాణాల నుంచి తెచ్చుకున్న ఆహారాన్ని కూడా అనుమతించరంతే.ప్రయాణికులు వీటిని తీసుకెళ్లడం అక్కడ నిషిద్ధం. వాటివల్ల ప్రయాణికులకు వివిధ రకాల వ్యాధులు, తెగుళ్లు సులభంగా వ్యాపించే అవకాశం ఉండడంతో ఈ నిబంధన పెట్టారు. పైగా వాటి వల్ల పర్యావరణానికి హాని అని భావిస్తున్నారు. చివరకు.. మన పండుగలు పబ్బాలు ఉన్నాయని విజ్ఞప్తులు చేసుకున్నా కూడా వాళ్లు వినరు. అయితే మాపుల్ చెట్ల నుంచి తయారు చేసిన షుగర్ సిరప్‌కు మాత్రం ఎందుకనో అనుమతిస్తారు!.నవ్య మెల్‌బోర్న్ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం అక్కడి కస్టమ్స్ అధికారులు ఆమె బ్యాగ్‌లో మల్లెపూలును తీసుకువచ్చినందుకు జరిమానా విధించారు. అనంతరం మెల్‌బోర్న్‌లో జరిగిన ఓనం కార్యక్రమంలో మాట్లాడుతూ.. నటి నవ్య తనకు ఎదురైన అనుభవాన్ని చెప్పడంతో ఈ విషయం బయటకు వచ్చింది. తాను తీసుకువచ్చిన పూలు లక్ష రూపాయలు ఖరీదైనవని జరిమానా విధించేవరకు తనకు తెలియదని చమత్కరించింది. కానీ,ఆస్ట్రేలియా సరిహద్దుల్లో నిషేధిత వస్తువులపై కఠిన నియమాలు అమలవుతున్నాయి. ఆస్ట్రేలియా బయోసెక్యూరిటీ చట్టాల ప్రకారం.. నిషేధిత/ప్రకటించని వస్తువులు (ఆహారం, మొక్కలు, జంతు ఉత్పత్తులు, ఔషధాలు) సరిహద్దులో పట్టుబడితే.. వెంటనే వాటిని ధ్వంసం చేస్తారు. ప్రయాణికులకు తక్షణ జరిమానాలు విధిస్తారు. విషయం తీవ్రమైందిగా భావిస్తే.. వీసా రద్దు చేస్తారు. మరింత తీవ్రమైందిగా అనుకుంటే.. తీవ్ర ఉల్లంఘనల కింద పరిగణించి జైలు శిక్ష కూడా విధించవచ్చు. అందుకే ప్యాసింజర్ కార్డులో వాటి గురించి తప్పనిసరిగా పేర్కొనాలి. అప్పుడు.. అనుమతించని వస్తువులు తీసేసినా జరిమానా ఉండదు. లేకుంటే.. నవ్య నాయర్‌లా 15 సెం.మీ. మల్లెపూలకు లక్ష రూపాయల జరిమానా చెల్లించాల్సి వస్తుంది.నవ్యా నాయర్(ధన్య వీణ) 1985 అక్టోబర్ 14న కేరళలోని అలప్పుశా జిల్లాలో జన్మించారు. 2001లో ఇష్టం అనే చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేశారు, ప్రధానంగా మలయాళ సినిమాల్లో.. ఆడపాదడపా తమిళ, కన్నడ చిత్రాల్లో కూడా నటించారు. పృథ్వీరాజ్ సుకుమారన్‌తో జంటగా నటించిన నందనం అనే సినిమాలో నటనకు కేరళ రాష్ట్ర ఉత్తమ నటి అవార్డు లభించింది. ఆమె క్లాసికల్ డాన్స్‌లో శిక్షణ పొందిన నర్తకి, పలు స్టేజ్ షోలు కూడా చేశారు. 2010లో వ్యాపారవేత్త సంతోష్ మెనన్ను వివాహం చేసుకున్నారు.. ఈ జంటకు ఓ కుమారుడు. యాక్టింగ్‌తో పాటు టీవీ షోలు, రచనల ద్వారా కూడా ప్రేక్షకులను ఆమె ఆకట్టుకుంటున్నారు.




## మళ్లీ వీసా కావాలంటే స్వదేశానికి వెళ్లాల్సిందే..

### భారతీయులకు అమెరికా మరో షాక్..



వాషింగ్టన్(జనంసాక్షి):భారతదేశంపై ప్రతీకార సుంకాలను విధించడంతో.. అమెరికా శాంతించడం లేదు. రోజుకో ప్రతిపాదన చేస్తూ ప్రపంచ దేశాలను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇప్పుడు తాజాగా నాన్-ఇమిగ్రెంట్ వీసా(ఎన్ఐవీ)ల కోసం దరఖాస్తు చేసుకునేవారు.. ఇకపై మరో దేశంలో ఇంటర్వ్యూకు హాజరయ్యే అవకాశం లేదని తేల్చి చెప్పేసింది.ఇప్పటి వరకు షార్ట్ టర్మ్ వీసాదారులు గడువు తీరిన తర్వాత అమెరికాలోనే.. మళ్లీ వీసా కోసం దరఖాస్తు చేసుకునే వీలుండేది. ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ నాన్-ఇమ్మిగ్రెంట్ వీసా (ఎన్ఐవీ) దరఖాస్తుదారుల నిబంధనలను కఠినతరం చేసింది. వీసాల ఇంటర్వ్యూ కోసం.. తమ సొంత దేశంలోని అమెరికా రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్‌లో ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్‌లను షెడ్యూల్ చేసుకోవాలని కోరింది.ఈ కొత్త సూచనలు వెంటనే అమలులోకి వస్తాయి. విద్యార్థులు, వ్యాపార కార్యకలాపాలకు సంబంధించినవారు, తాత్కాలిక కార్మికులు, పర్యాటకులతో సహా అన్ని వర్గాల వలసేతర వీసాదారులకు ఈ కొత్త రూల్.. ప్రపంచవ్యాప్తంగా వర్తిస్తుందని స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది.అమెరికా కొత్త నిబంధనలు భారతీయులకు సమస్యగా మారుతుంది. కొత్త నియమాల కారణంగా ఎన్ఐవీ వీసా ఇంటర్వ్యూ కోసం మళ్లీ స్వదేశాల బాట పట్టాల్సి ఉంది. మహమ్మారి సమయంలో.. చాలామంది తమ వీసా ఫార్మాలిటీలను పూర్తి చేయడానికి బ్యాంకాక్, సింగపూర్ వంటి సమీప కేంద్రాలకు మాత్రమే కాకుండా.. ఫ్రాంక్‌ఫర్ట్, రియో డి జనీరో, చియాంగ్ మాయి వంటి సుదూర గమ్యస్థానాలకు కూడా ప్రయాణించారు. ఇకపై ఆ అవకాశం లేదు.



# రైతన్న వెన్నెముక విరుస్తున్న పాలకులు

## కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే రైతులకు ఈ ఇబ్బందులు

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్**



కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సరిపడా యూరియాను ముందుగానే అంచనా ప్రకారం కేటాయించకపోవడం వల్లనే నేడు రైతన్నలు యూరియా కోసం ఉదయం నుండి క్యూ లైన్‌లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని వెంటనే రైతన్నకు సరిపడా యూరియా ను అందించాలని డిమాండ్ చేస్తున్నాం

### యూరియా కోసం రైతన్నల అగచాట్లు.. రోడ్లపై ఆందోళనలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** దేశానికి రైతే వెన్నెముక్క రైతన్ననే దేశానికి ఆహారం అందించడంలో కీలకం రైతాంగం కోసం పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించి వ్యవసాయానికి అవసరమైన సంస్కరణలు తీసుకొస్తున్న మని పార్లమెంట్ అసెంబ్లీ సమావేశాల్లో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న పాలకులకు క్షేత్రస్థాయిలో ప్రస్తుతం గమనిస్తే మాత్రం పరిస్థితులు పాలకులు చెప్పే మాటలకు రైతన్నలు పడుతున్న ఇబ్బందులకు మరోరకంగా కనిపిస్తున్నాయి నేడు యూరియా కోసం రైతన్నలు అగచాట్లు పడుతున్నారు తెల్లవారుజామున 4 గంటల నుండి ఆధార్ కార్డులు చెప్పులు క్యూ లైన్ లో పెట్టి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు ఆగ్రహానికి గురైన రైతన్నలు చివరికి రోడ్లపై ఆందోళనకు దిగారు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది.. ముందస్తుగా రైతన్నకు సరిపడ యూరియాను అంచనా వేయడం లో వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక లేక పూర్తిగా విఫలమైనట్టు తెలుస్తుంది రైతన్నకు యూరియా రాష్ట్రానికి తెప్పించి రైతుల కు అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని దాని కారణాల వల్లనే రైతులు క్యూ లైన్ లో నిలబడి పడిగాపులు కాస్తున్నారని రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై మండిపడుతున్నారు తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడం కోసమే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యూరియాను పూర్తిస్థాయిలో సరఫరా చేయకుండా కుట్ర పన్నుతోందని ఆరోపిస్తున్నారు ఖరీఫ్ సీజన్లో రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని రాష్ట్రానికి ఖరీఫ్ కోసం అవసరపడే యూరియా కేటాయింపుల నిర్లక్ష్యం వల్లనే రాష్ట్రానికి రావలసిన యూరియా రాలేకపోయిందని కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని రైతులకు సరిపడ యూరియాను విడుదల చేయాలని రైతులకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఖరీప్ సీజన్ ప్రారంభంలో పంటలకు సరిపడ వర్షాలు లేకపోవడంతో రైతులు ఆరుతడి పంటలకు బదులుగా మొక్కజొన్న జొన్న



ప్రత్తి లాంటి ప్రత్యామ్నాయ పంటలు వేయడంతో అలాంటి పంటలకు యూరియా అత్యంత కీలకం కావడంతో రైతాంగానికి ప్రస్తుతం యూరియా పెద్ద ఎత్తున అవసరం ఉండడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారనీ ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతన్నకు అందాల్సిన యూరియాను పూర్తిస్థాయిలో అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## దేశానికి అన్నం పెట్టే రైతన్న నేడు రోడ్డు మీద ఆందోళనలు చేయాల్సిన దుస్థితి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య**



దేశానికి స్వాతంత్ర్యం 70 ఏళ్లు గడుస్తున్న దేశానికి అన్నం పెట్టే రైతన్నకు వ్యవసాయానికి అవసరమయ్యే యూరియా కోసం రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్న దుస్థితి నెలకొందని రైతుకు అవసరపడే యూరియాను అందించ డంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని వెంటనే రైతన్నకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేస్తున్నాం..





# కేజీబీవీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**శ్రీశ్రీ విద్యార్థులకు పాఠాల బోధించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మిక తనకి చేపట్టారు. వంటగది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆర్ ఓ ప్లాంట్ వినియోగంపై ఆరా తీశారు. తరగతి గదుల్లో బోధన కొనసాగుతుండగా పరిశీలించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది హాజరుపై తెలుసుకున్నారు. సీఇసీ విద్యార్థులకు ఎకనామిక్స్ పాఠాలు బోధించి పలు ప్రశ్నలు వేసి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. విద్యాలయం ఆవరణలో గడ్డి ఇతర వ్యర్థాలు వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు.

# 10న తుది ఓటరు జాబితా

**నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 08 (జనం సాక్షి) :** జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధిం చి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డిప్యూటీ సీ.ఈ.ఓ సాయన్న, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు నిజామాబాద్‌కు మంత్రి సీతక్క రాక

**డీసీఈబీ సెక్రటరీ బి. సీతయ్య**

**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించనున్న ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి, పంచాయతిరాజ్, రూరల్ డెవలప్మెంట్, రూరల్ వాటర్ సప్లై, వుమెన్, చైల్డ్ వెల్ఫేర్ శాఖామాత్యులు దనసరి అనసూయ (సీతక్క) విచ్చేస్తున్నట్లు నిజామాబాద్ డీసీఈబీ సెక్రటరీ భి. సీతయ్య తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 40 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమానికి మంత్రి సీతక్కతో పాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, అదేవిదంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో పాటుగా జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఈవో అశోక్ హాజరవుతున్నట్లు సీతయ్య తెలియజేశారు.

# గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులకు కొదవలేదు

**ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**




**కమ్మర్పల్లి 08 సెప్టెంబర్ (జనంసాక్షి) :** మండల స్థాయి క్రీడోత్సవాలు 2025-26 విద్యా సంవత్సరా నికి గాను ఎంపిహెచ్ఎస్ అమీర్ నగర్ పాఠశాలలో సోమవారం రోజున ప్రారంభించడం జరిగిందని. మండల విద్యాశాఖ అధికారి ఆంధ్రయ్య తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు ప్రస్తుత బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కి విద్యార్థులు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయి క్రీడలు నిర్వహించడం ద్వారా గ్రామస్థాయి క్రీడాకారులకు మంచి గుర్తింపు లభిస్తుందని గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తే జాతీయ స్థాయికి క్రీడా పోటీలలో పాల్గొని గ్రామానికి చదువుతున్న పాఠశాలకు గుర్తింపు తీసుకువస్తారని అన్నారు. ప్రతి క్రీడాకారుడు కూడా జట్టు గెలుపు కోసం ఆత్మవిశ్వాసంతో క్రీడా పోటీల్లో తన ప్రతిభను కనబరచాలని సూచించారు.క్రీడా పోటీలలో ఓడిపోతే అసంతృప్తికి లోనవకుండా మనో ధైర్యంతో ఉండాలని క్రీడాకారులు గెలుపు,ఓటమిని సమానంగానే తీసుకోవాలని ముందుకు సాగాలని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల మార్చి ఫస్ట్ లో మొదటి స్థానం చౌటుపల్లి పాఠశాలకు రెండవ బహుమతి కొనసముందర్ మరియు బషీరాబాద్ మూడవ స్థానంలో ఆహకొత్తూరు పాఠశాలు నిలిచాయి.మరియు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచిన అమీర్ నగర్ పాఠశాలకు ఉత్తమ ప్రతిభా షీల్డ్ ను కైవసం చేసుకుంది.వీరికి ముఖ్యఅతిథిచ్చే బహుమతులు అందజేయడం జరిగింది.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య,వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, ప్రధానోపాధ్యాయులు కిరణ్ రాజ్,విలేజ్ ఆర్గనైజేషన్ కమిటీ అధ్యక్షులు క్యాతం గంగారెడ్డి, విడిసి అధ్యక్షులు పుప్పల గంగాధర్ అన్ని పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# ప్రజావాణి పిర్యాదులను పెండింగ్ పెట్టొద్దు

- ప్రజావాణికి 114 ఫిర్యాదులు
- కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** ప్రజావాణి పిర్యాదులను ఎట్టిపరిస్థితిలో కూడా పెండింగ్‌లో ఉండకూడదని, ప్రజావాణి కార్యక్ర మానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరం లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 114 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీల న జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరి ంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# నగరంలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

- బొంబాయి స్కూల్ నుంచి శాంతి ర్యాలీ మొదలై కరీముల్లా షా దర్గా వద్ద ముగింపు
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** మహ్మద్ ప్రవక్త జన్మించి సుమారు 1500 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, మహమ్మద్ ప్రవక్త జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించు కొని నగరంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను, మర్కజి మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఖాళీదే గుల్షన్ బొంబాయి స్కూల్లో ఆసారే ముబారక్ దర్శనం అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. హుస్సేనీపుర బొంబాయి స్కూల్ నుంచి ఉదయం 10 గంటలకు మొదలై నాకా చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, డిఎఫ్ఎ చౌరస్తా, గీతా భవన్ చౌరస్తా బస్టాండ్, వన్ టౌన్ పోలీస్ స్టేష న్ ఎదురు నుంచి తెలంగాణ అమర వీరుల స్థూపం మీదుగా రాజీవ్ చౌక్ కరీ ముల్లాషా దర్గా వద్ద సాయంత్రం ముగిసింది. మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఫరీదా బాబా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి సరేందర్ రెడ్డిలు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో హిందూ, ముస్లింల ఐక్యతను చాటుతూ గంగా జమున తెహజీబ్‌లను కాపాడ టంలో ఎప్పుడూ ముందుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవాళికి ఆదర్శమని, ఆమహనీయుడు చూపిన బాటలో నడిచి ప్రతి ఒక్కరూ జీవితాన్ని పునీతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వేడుకల సందర్భంగా నగరంలో ముస్లింలు ర్యాలీ తీయగా సీపీ గౌష్ ఆలం ర్యాలీ సరళిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మౌలానా నదీమ్, కాంటెస్ట్ ఎమ్మెల్యే పురుమల్ల శ్రీనివాస్, కాంగ్రె స్ నాయకులు సమద్ నవాబ్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ అక్బర్ హుస్సేన్, షేఖ్ యూసుఫ్, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్, బీఆర్ఎస్ నేత జమీలో ద్దీన్, సుప్రీం జావిద్, ఆఫ్జల్, రజాక్, అబ్బాస్ షమీ తదితరులు పాల్గొన్నారు.

## మంథని పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ

**మంథని, (జనంసాక్షి) :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంథని పోలీస్ స్టేషన్ ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనీతీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి రికార్డ్ లను పరిశీలించారు.

పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను సీఐ రాజు, ఎస్ఐ రమేష్‌ని అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శిం చాలని, గోదావరి పరివా హక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.

# వెలిచాల రాజేందర్ రావుపై ఈగ వాలినా తేనెటీగలమవుతాం

- అభిమానుల పేరిట ముద్రించిన ఫ్లెక్సీలో ప్రోటోకాల్ పాటిస్తారా..?
- రాజకీయ లబ్ధికే ఫ్లెక్సీపేరిట లేనిపోని రాద్ధాంతం.
- విలేఖర్ల సమావేశంలో దళిత సంఘాల నాయకుల వివరణ



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** అభిమానులు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలో ప్రోటోకాల్ పాటించలేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావుపై కొంతమంది విష ప్రచారం చేయడం సరైనది కాదనీ, దీన్ని ఖండిస్తున్నామని కరీంనగర్ దళిత సంఘాల నాయకులు, మాజీ కార్పొరేటర్లు పేర్కొన్నారు. రాజేందర్రావుపై పత్రికల్లో, సోషల్ మీడియాలో పిచ్చిపిచ్చి ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఖబర్దార్ అని హెచ్చరించారు. కొంతమంది కుట్రదారులు వెలిచాల అభిమానుల ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో డిసిసి అధ్యక్షుడి ఫోటో లేదంటూ హైడ్రామా చేస్తూ దళితులను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. సోమవారం కరీంనగర్ లోని మైత్రి హోటల్‌లో దళిత సంఘాల నాయకులు, మాజీ కార్పొరేటర్లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కొంతమంది వెలిచాల రాజేందర్ రావుపై చేసిన ఆరోపణలను దళిత సంఘాల నాయకులు ఖండించారు. ఇవీ పూర్తిగా అర్ధరహితమైన ఆరోపణలు అనీ, కొంత మంది రాజేందర్రావు అభిమానులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే అందులో ప్రోటోకాల్ పాటించాలని నానా యాగి చేయడం సరైనది కాదన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల్లో తప్పకుండా ప్రోటోకాల్ పాటించాల్సి ఉంటుందని వినాయక నవరాత్రి ఉత్సవాల వేల అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో డిసిసి అధ్యక్షుడి ఫోటో, పిసిసి అధ్యక్షుడు ఫోటో లేదు అంటూ నిరసనలకు దిగడం దళితులను కించపరుస్తు.. అవహేళనగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. వెలిచాల రాజేందర్ రావు దళితుల పక్షపాతి అనీ, వారింటికి నిత్యం దళితులు ఎంతోమంది వెళ్తుంటారని వారితో సమానంగా భోజనానికి పిలిచి తింటారని అలాంటి నేతపై సోషల్ మీడియాలో పత్రికల్లో ఇష్టారాజ్యంగా ఆరోపణలు చేయడం దారుణమన్నారు. డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ కొంతమంది ట్రాప్ లో పడిపోయి వాస్తవాలను నమ్మడం లేదనీ, ఇకనైనా వాస్తవాలను గమనించాలని వారు సూచించారు. కొంతమంది చెంచా గాళ్ల చెప్పుడు మాటలు విని కవ్వంపల్లి సత్యనారాయణ మోసపోవద్దనీ, అసలు విషయాలు తెలుసుకొని మసులుకోవాలని సూచించారు. రాజేందర్ రావు పై కొంతమంది విషయం చిమ్ముతూ పోస్టులు పెడుతున్నారని ప్రజలంతా వారిని గమనిస్తున్నారని ఎవరేమిటో ప్రజలకు తెలుసు అని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. అభిమానులు చేసిన తప్పిదం వల్ల ఫ్లెక్సీలో ఫోటో పెట్టలేకపోయారని దానికి రాజేందర్ రావు స్పందించి వివరణ ఇచ్చారని తెలిపారు. అయినా కూడా వినకుండా రాద్ధాంతం చేయడం తగదని ఈ విషయంలో పట్టు విడుపులకు పోవద్దని సూచించారు. సోషల్ మీడియాలో రాజేందర్రావును కించపరిచినట్టు పోస్టులు పెట్టిన వారిపై పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని దళిత సంఘాల నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో దళిత సంఘాల నాయకులు, మాజీ కార్పొరేటర్లు అర్ష మల్లేశం, సుద్దాల లక్ష్మణ్, లింగంపల్లి శ్రీనివాస్, గంట శ్రీనివాస్, సముద్రాల అజయ్ తాంద్ర శంకర్ బాబు, సరిల్ల ప్రసాద్, కళ్లేపల్లి బాలరాజు, గోస్కి శంకర్, గంది రాజేశ్వర్, సరిల్ల రతన్ రాజు, కొలిపాక కనకరాజు, లింగంపల్లి శేఖర్, కాసారపు కిరణ్ కుమార్, గండి గణేష్, గసికంటి కుమార్ మైసని మనోహర్ రమేష్, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దళితులను ఎవరికించపరచలేదని అలా మాట్లాడడం తగదని ఎక్కడా దళితులకు అన్యాయం జరిగినా తాము ముందుండి పోరాడుతామని దళిత సంఘాల నాయకులు స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఓటర్ జాబితాపై కలెక్టర్ సమీక్ష





- ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ
- గురుపూజోత్సవంలో ఉపాధ్యాయుల పాత్ర గుర్తింపు
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం స్థానిక సంస్థల ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ 10న తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని ప్రకటించారు. ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల కోసం డ్రాఫ్ట్ ఓటర్ జాబితా మరియు పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేసినట్లు తెలిపారు. 650 ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు, మున్సిపాలిటీల్లో విలీనం కారణంగా మూడు ఎంపీటీసీ స్థానాలు తగ్గాయని, ప్రస్తుతం 137 ఎంపిటిసి, 13 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే ఎంపీటీసీ స్థానంలో ఓటర్లుగా ఉండేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. డ్రాఫ్ట్ జాబితా మరియు పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు సెప్టెంబర్ 8 సాయంత్రం లోపు అందజేయాలని, సెప్టెంబర్ 9న అవి పరిష్కరించి తుది జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన కొత్త ఓటర్లను రెవెన్యూ డివిజన్ అధికారులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సహాయంతో చేర్చాలని సూచించారు. ఈ సమావేశంలో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణులితో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారాన్ని వేగంగా చేపట్టి, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యం ఇచ్చి పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ మార్కండేయ కాలనీ నివాసి వి.గోవర్ధన్ దివ్యాంగుల పెన్షన్ కోసం దరఖాస్తు చేయగా, డి.ఆర్.డి.ఓకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జూలపల్లి మండలానికి చెందిన ఏ.పోషయ్య తన కుమారుల నుండి సక్కరగా చూసుకోలేదని, న్యాయం కోరుతూ దరఖాస్తు చేయగా, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారికి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హనుమంతునిపేట గ్రామానికి చెందిన తీగల కొమురయ్య సర్వే నంబర్ 34/ఏలో 39 గుంటల భూమిలో 36 గుంటలు మాత్రమే పాస్‌పుస్తకంలో నమోదైనట్లు తెలిపి, మిగిలిన భూమిని తన పేరు మీద నమోదు చేయాలని కోరగా, తహసీల్దార్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో టీచర్స్ డే సందర్భంగా గురుపూజోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. స్వాగత నృత్యంతో ప్రారంభమైన కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఒక ఉపాధ్యాయుడు విద్యార్థి జీవితాన్ని మార్చే సామర్థ్యం ఉందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనను ఆరు నెలల్లో పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కీలక బాధ్యతలు నిర్వర్తించాలని కోరారు.

పెద్దాపూర్ గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు డి.విజయను కలెక్టర్ కోయ శ్రీ హర్ష తన చాంబర్‌లో సన్మానించారు. సెప్టెంబర్ 5న హైదరాబాద్ శిల్పారామంలో జరిగిన గురుపూజ మహోత్సవంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆమె గౌరవం పొందారు. ఆదర్శ పాఠశాలను ఆధునీకరించడం, 2024లో ధాన్యం సేకరణలో అగ్రస్థానం, స్కూల్ యూనిఫామ్‌ల పంపిణీ, సంక్షేమ పథకాల అమలు, వనమహోత్సవం, అక్షరాస్యత కార్యక్రమాల్లో అద్భుతమైన కృషి కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆమెను సన్మానించింది. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ కాలిందిని, అడిషనల్ డి.ఆర్.డి.ఓ రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుకు వెనుకాడని సామాన్యులు

## హైడ్రా ప్రజావాణిలో 36 ఫిర్యాదులు




**హైదరాబాద్, సెప్టెంబరు 08 (జనంసాక్షి) :** పార్కులు, రహదారులు, చెరువులు.. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల కబ్జా విషయంలో ఫిర్యాదు చేయడానికి సామాన్యులు కూడా వెనుకాడడంలేదు. అర్థబలం, రాజకీయ అండదండలున్నవారని మనకెందుకు అనుకోవడంలేదు. పార్కులు కబ్జా అవుతున్నా, తామెళ్లేందుకు వీలు లేకుండా రహదారులు ఆక్రమణలకు గురౌతున్నా ఊరుకోవడంలేదు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణిలో మొత్తం 36 ఫిర్యాదులు అందాయి. పార్కు స్థలాన్ని ఇష్టాను సారం వినియోగిస్తున్నారని.. చెరువుల్లోకి మురుగు నీరు చేరడంతో తమ నివాసాలు ముంపునకు గురౌతున్నాయని ఫిర్యాదులందాయి. రహదారులు, పార్కులు కబ్జా కాకుండా చూడాలని పలువురు ఫిర్యాదులు అందజేశారు. నాలాలపై అక్రమ కట్టడాలున్నాయని.. ఆఖరకు విద్యుత్ హై టెన్షన్ వైర్ల కింద కూడా నిర్మాణాలు జరుగుతున్నాయని పలువురు పేర్కొన్నారు. తమ ఇంటికి దారి బంద్ చేశామని ఒకరు, రోడ్డును ఆక్రమించేశారని మరొకరు ఫిర్యాదులు చేశారు. పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కళ్ల ముందే కబ్జాలకు గురి అవుతున్నాయని వాపోయారు. ఇలా వచ్చిన ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. ఫిర్యాదుదారుల సమక్షంలోనే గతంలో ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉందో గూగుల్, శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా వివరించి.. సంబంధిత అధికారులకు ఆ సమస్యల పరిష్కార బాధ్యతలను అప్పగించారు.

# ఎలుకలు కొరికి విద్యార్థులకు అస్వస్థత

- రాత్రి సమయంలో హాస్టల్లో ఎలుకల బెడద
- పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాత వివరణ ఇస్తానన్న ప్రిన్సిపాల్



**రేవల్లి, సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** ఎలుకలు కొరికి విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన గోపాల్ పేట్ మండలంలోని బుద్దారం గ్రామ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో చోటుచేసుకుంది. కాగా విద్యార్థులు పదవ తరగతి చదువుతున్న ఏడు మంది విద్యార్థినులు వనపర్తి జిల్లా లక్ష్మీదేవిపల్లికి చెందిన శశిరేఖ, నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి కి చెందిన భవాని, కొల్లాపూర్ నియోజకవర్గం మైలారం కు చెందిన జ్యోత్స్న, వనపర్తి జిల్లా చీమనగుంట పల్లికి చెందిన కీర్తన, వనపర్తి జిల్లా పామిరెడ్డపల్లికి చెందిన స్నేహ, గద్వాల జిల్లా కొత్తపల్లి కి చెందిన ప్రసన్న, కొల్లాపూర్ కు చెందిన సౌమ్య లకు ఆదివారం రాత్రి పడుకున్న సమయంలో ఏదో కరిచినట్టు అనిపించగా, విద్యార్థినిలు నిద్ర నుంచి చేరుకొని చూడగా ఎలుకలు కనిపించాయి. విషయం సోమవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో ప్రిన్సిపాల్ ఆరోగ్యం కు తెలుపగా ఆర్.బి.ఎస్.కె సిబ్బందితో వైద్యం అందించినట్లు తెలిపారు. విషయం బయటికి తెలియడంతో మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో గోపాల్ పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించారు. ఈ విషయమై సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ జనం సాక్షి విలేఖరి వివరణ కోరగా నాకు ఇంకా పూర్తి వివరాలు తెలియలేదు. తెలుసుకున్న తర్వాత చెబుతానని నేను సోమవారం ఉదయం 8:30 గంటలకు హాస్టల్ నుంచి బయటికి వచ్చానని ప్రిన్సిపాల్ ఆరోగ్యం తెలిపారు.

# 2025 యూఎస్ ఓపెన్ విజేతగా అల్కరాజ్

- రూ.44 కోట్ల ప్రైజ్ మనీ సొంతం
- రెండోసారి యుఎస్ ఓపెన్ టైటిల్ సొంతం
- జానిక్ సిన్నర్‌ను మట్టికరిపించిన అల్కరాజ్

యూఎస్ ఓపెన్ 2025 టైటిల్‌ను గెలుచుకున్న స్పెయిన్ కుర్రాడు కార్లోస్ అల్కరాస్, ట్రోఫీతో పాటు భారీ ప్రైజ్ మనీ సొంతం చేసుకున్నాడు. 6-2, 3-6, 6-1, 6-4తో జానిక్ సిన్నర్‌ను ఓడించి తన కెరీర్‌లో రెండోసారి యుఎస్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఇది అతడి ఆరో గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. న్యూయార్క్‌లోని గ్రాండ్ స్లామ్ విక్టరీ సెప్టెంబర్ 2023 తర్వాత మొదటిసారిగా కార్లోస్ అల్కరాస్?ను నెంబర్ 1 ర్యాంకింగ్ స్థానానికి తిరిగి తీసుకువచ్చింది. 22 ఏళ్ల కార్లోస్ అల్కరాస్, ఓపెన్ ఎరాలో అత్యధిక సార్లు పురుషుల సింగిల్స్ ఛాంపియన్లను గ్రాండ్ స్లామ్ ఫైనల్స్‌లో ఓడించిన అతి పిన్న వయస్సు ఆటగాడిగా నిలిచాడు. 2011లో నోవాక్ జోకోవిచ్ తర్వాత ఘనత సాధించిన మొదటి ఆటగాడుగా నిలిచాడు. ఇప్పుడు యుఎస్ ఓపెన్ ట్రోఫీతో పాటు ఏకంగా రూ.44 కోట్లు ఖాతాలో వేసుకున్నాడు. రన్నరప్ గా నిలిచిన సినర్ రూ.22 కోట్లు దక్కించుకున్నాడు. రెండోసారి యూఎస్ ఓపెన్ ఛాంపియన్‌గా నిలిచిన అల్కరాస్‌కు గతంలో కంటే 39 శాతం ఎక్కువ ప్రైజ్ మనీ లభించింది.

# మరోట్రోఫీ గెలిచేందుకు టీమిండియా సిద్ధం



ఆసియా కప్ 2025లో మరోట్రోఫీ గెలిచేందుకు భారత జట్టు సిద్ధంగా ఉంది. టోర్నమెంట్ మంగళవారం (సెప్టెంబర్ 9) ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ఒక రోజు అంటే బుధవారం నాడు భారత జట్టు తన మొదటి మ్యాచ్‌ను యూఏఈతో ఆడనుంది. 14వ తేదీన, పాకిస్తాన్ తో, 19వ తేదీన ఒమన్‌తో తలపడనుంది. టోర్నమెంట్‌లో ట్రోఫీని గెలుచుకునేందుకు భారత జట్టు ఓ బలమైన పోటీదారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కాగితంపై మిగతా జట్లు జట్లు బలహీనంగా కనిపిస్తున్నాయి. కానీ క్రికెట్‌లో ఎప్పుడైనా అపజయాలు జరగవచ్చు. ముఖ్యంగా దిగ్గజ జట్లకు కూడా ఊహించని షాక్ తగలవచ్చు. ఇప్పటికే ఇలాంటి ఓటముల బారిన పడిన జట్లు కూడా ఉన్నాయి. ఒమన్ ఆల్ రౌండర్ సుఫియాన్ మహమూద్ తన జట్టు ఆసియా కప్‌లో కొన్ని ఆటుపోట్లను సృష్టించగలదని నమ్ముతున్నాడు. ఆసియా కప్‌లో తొలిసారి పాల్గొంటున్న ఒమన్ జట్టు సెప్టెంబర్ 12న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పాకిస్థాన్‌తో తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఒమన్ సెప్టెంబర్ 15న యూఏఈతో, సెప్టెంబర్ 20న భారత్‌తో తలపడనుంది. మహమూద్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తన జట్టు ప్రత్యర్థులకు సమస్యలు సృష్టించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. "ఇలాంటి టోర్నమెంట్‌లో ఆడుతున్నప్పుడు, నిర్భయంగా ఉండాలి. ఎందుకంటే కోల్పోవడానికి ఏమీ లేదు. మీ ప్రతిభను ప్రదర్శించడానికి, మీరు భయాన్ని అధిగమించాలి. మనం ప్రస్తుతం ఆడుతున్నట్లుగా, మంచి క్రికెట్ ఆడటం కొనసాగిస్తే, మనం నిరాశను కూడా ఎదుర్కోగలమని నేను నమ్ముతున్నాను. ఇది ఒక పెద్ద ప్రకటనలా అనిపించవచ్చు, కానీ ఈ టోర్నమెంట్‌లో మేం బలమైన ప్రభావాన్ని చూపగలమని నాకు పూర్తిగా నమ్మకం ఉంది" అని ఆయన అన్నారు. గత సంవత్సరం టీ20 ప్రపంచ కప్ తర్వాత ఒమన్ క్రికెట్ బోర్డుతో కాంట్రాక్ట్ వివాదాల కారణంగా వారి మొదటి ఎంపిక ఆటగాళ్లలో ఎక్కువ మంది అందుబాటులో లేరు. కాబట్టి, ఆసియా కప్‌లో ఒమన్ రెండవ శ్రేణి జట్టును కలిగి ఉంటుంది. ఈ టోర్నమెంట్ వారికి చాలా ముఖ్యమైనదని, ముఖ్యంగా భారత్, పాకిస్తాన్ వంటి భారీ జట్లతో మ్యాచ్‌లు ఆడాలని మహమూద్ నొక్కి చెప్పుకొచ్చాడు. ఆసియా కప్ గురించి ఒమన్ కెప్టెన్ జితేంద్ర సింగ్ తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశాడు. ఇది తనకు భారతదేశంలోని కొంతమంది అత్యుత్తమ స్టార్లతో సంభాషించే అవకాశాన్ని ఇస్తుంది. గత సంవత్సరం పురుషుల ఎమర్జింగ్ ఆసియా కప్‌లో అభిషేక్ శర్మతో ఆడాడు. శుభ్‌మాన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, అభిషేక్‌లను మళ్ళీ కలవడానికి అతను చాలా ఉత్సాహంగా ఉన్నాడు. ఈ ఆటగాళ్లతో సంభాషించాలని, వారి మనస్తత్వాన్ని అర్థం చేసుకోవాలని, వారు తమ ప్రణాళికలను ఎలా సిద్ధం చేస్తారో, అమలు చేస్తారో తెలుసుకోవాలని కోరుకుంటున్నానని జితేంద్ర సింగ్ అన్నాడు.

### ఆసియా కప్ 2025 టోర్నీకిగా అంతా సిద్ధం

#### యూఏఈ వేదికగా టీ20 ఫార్మాట్

గత రెండు నెలలుగా ధనాధన్ బ్యాటింగ్ కోసం వేచి చూస్తున్న అభిమానుల నిరీక్షణకు తెరపడే సమయం ఆసన్నమైంది. ఐపీఎల్ 20 25 సీజన్ ముగింపుతో మూగబోయిన బ్యాట్లు.. ఇక సిక్సర్లు, బౌండరీల మోతతో దద్దరిల్లనున్నాయి. అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్న ఆసియా కప్ 2025 టోర్నీకి మంగళవారం తెరలేవనుంది. యూఏఈ వేదికగా టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నీ కోసం ఆసియా క్రికెట్ దేశాలు సిద్ధమయ్యాయి. ఆతిథ్య యూఏఈతో పాటు భారత్, పాకిస్థాన్, ఒమన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, హాంగ్ కాంగ్‌లు బరిలోకి దిగుతున్నాయి. భారత కాలమానం ప్రకారం మ్యాచ్‌లన్నీ రాత్రి 8 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఈ నెల ఆసాంతం జరగనున్న ఈ టోర్నీ అభిమానులకు కావాల్సిన అసలు సిసలు మజా అందివ్వనుంది. అఫ్గానిస్థాన్, హాంగ్ కాంగ్ మధ్య అబుదాబి వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఇరు జట్లు యూఏఈకి చేరుకున్నాయి. అఫ్గానిస్థాన్ ఇక్కడ ట్రై సిరీస్ కూడా ఆడింది. ఫైనల్లో పాకిస్థాన్ చేతిలో ఓడినా.. లీగ్ దశలో ఆ జట్టును ఓడించింది. భారత్ తర్వాత పటిష్టంగా కనిపిస్తోంది.




# జీతం అడిగితే బదిలీ చేశామన్నారు

- చైర్మన్ చేసిన అవినీతి మాటేంటి...?
- ఆకాశ రామన్న ఉత్తరంతో సస్పెండ్ చేసిన వైనం
- కార్యదర్శి వర్సెస్ అధ్యక్షుల మధ్య నలుగుతున్న నాగవరం పీఏసీఎస్

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 8 జనం సాక్షి :** ఉద్యోగి జీతం అడిగితే బదిలీ చేస్తారా అని, ఏఐసిసి కోఆర్డినేటర్ తిరుమలేష్ నాయుడు ప్రశ్నించారు. సోమవారం నాడు నాగవరం అమ్మవారి దేవాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వనపర్తి జిల్లా పరిధిలోని నాగవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సంఘంలో, ఐదు సంవత్సరాలుగా అధ్యక్ష కార్యదర్శుల మధ్య వైరం కొనసాగుతూనే ఉందని, కార్యదర్శి రవీందర్ ఎక్కువ జీతం తీసుకున్నారన్న, నెపంతో ఆకాశా రామన్న ఇచ్చిన ఫిర్యాదు ను, ప్రాతిపదికన తీసుకొని, గత ప్రభుత్వంలోని ఓ మంత్రి అండదండలతో, అతనికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, కమిటీ దృష్టికి తీసుకురాకుండా, సొంత నిర్ణయంతో సస్పెండ్ చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. గతంలో ఇదే చైర్మన్ మధుసూదన్ రెడ్డి వనపర్తి డిసిసిబి కాంప్లెక్స్‌ల అద్దెలతో ఆరు లక్షల రూపాయలను తీసుకున్నారని అతనిపై చర్యలు తీసుకోవాలని రైతులు మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో తిరిగి చెల్లించవలసిందిగా మంత్రి చెప్పడంతో అతడు చెల్లించారు ఈయన చేసిన ఈ అవినీతి భాగవతానికి ఏ శిక్ష విధించాలని సూటిగా ప్రశ్నించారు. ఇక్కడ ఇద్దరు హైకోర్టు సుప్రీంకోర్టు మెట్లు ఎక్కారని, రవీందర్ కు అనుగుణంగా సుప్రీంకోర్టు లో అతన్ని విధుల్లోకి, తీసుకోవాలని కేసును డిస్మిస్ చేస్తూ ఆర్డర్ కాపీ ఇచ్చారన్నారు. ఈ ఆర్డర్ కాపీని అమలు చేయవలసిందిగా డిసిఓ రాణి తన ఉత్తర్వుల ద్వారా పిఎసిఎస్ నాగవరం అధ్యక్షులకు పంపించారని. సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేస్తూ అతనికి బాధ్యతలు ఇస్తూ సస్పెన్షన్ కాలానికి అంతం ముందు ఆరు నెలలకు మొత్తం కలిపి అతని జీతం చెల్లించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని , పంపిన ఆర్డర్ కాపీలో పేర్కొన్నారని గుర్తు చేశారు. ఇది ఇలా ఉండగా అతని సుప్రీంకోర్టు ఆర్డర్తో విధుల్లోకి తీసుకొని 16 నెలలుగా అతనికి ఎలాంటి బాధ్యత అప్పగించకుండా అతని జీతం చెల్లించకుండా తీవ్ర ఇబ్బందుల గురి చేస్తూనే వచ్చారు. నా జీతం నాకు చెల్లించాలని నాకు బాధ్యతలు అప్పగించాలని అడగడంతో చేసేదేమీ లేక అతన్ని బదిలీ చేస్తున్నట్లు తెలిపారన్నారు. సొసైటీ ఎవరి సొంతం కాదని అది ప్రజలకు రైతులకు సంబంధించిందని, ఇది కేవలం కక్ష సాధింపు చర్యలో భాగంగానే ఈ విధంగా చేయడం సబబు కాదని అతనికి న్యాయం జరగకుంటే ఎంత దూరమైనా వెళ్తామని హెచ్చరించారు. సీఈఓ రవీందర్ మాట్లాడుతూ నాకు 54 నెలలుగా జీతం ఇవ్వకుండా, ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, నాకు బాధ్యతలు అప్పగిస్తే తను చేసిన అభివృద్ధి ఆరోపణలు బయటపడతాయనే భయంతో, ఈ విధంగా ఇబ్బందుల గురిచేస్తూ కాలయాపన చేసుకుంటూ సొసైటీ పరిధిలోని డబ్బులను కోర్టు ఖర్చులకు వాడుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు నాకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని ఈ సందర్భంగా తెలిపారు జీతం లేక ఐదు సంవత్సరాలుగా నానా ఇబ్బందులు పడుతున్నానని ఇతని రాక్షస చర్యల వల్ల మనోవేదన గురయ్యానని బాధపడ్డారు. నాకు బాధ్యతలు అప్పగించకుండా జీతం ఇవ్వకుండా కోర్టు ఆర్డర్ ను అమలుపరచకపోవడంతో మళ్లీ హైకోర్టును ఆశ్రయించానని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కలెక్టర్ చొరవ తీసుకొని బాధ్యునికి న్యాయం జరిగేటట్లు చూడాలని సుప్రీంకోర్టు ఆర్డర్ను అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని వివిధ గ్రామాల రైతులు ప్రజలు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్ చిన్నారెడ్డి మాజీ సర్పంచ్ సుధాకర్ మాజీ సర్పంచ్ రాములు రైతులు నాగేశ్వర్,వెంకటేష్ గౌడ్, నరేష్, రామస్వామి,పెద్ద ముక్కల, రవి,మన్యం, నారాయణరెడ్డి , సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్‌లో మల్లన్న దేవాలయాన్ని చేర్చకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం



**చేర్యాల సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన కొమురవెల్లి మల్లన్న దేవాలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో చేర్చకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని ప్రధాన ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి కోసం భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ అమలుకు శ్రీకారం చుట్టిందని, కానీ ప్రతి ఏటా కొమురవెల్లి మల్లన్న ఖజానా నుంచి రూ.6 కోట్లు సీజీఎం రూపంలో సర్కారు పన్ను వసూలు చేస్తున్నప్పటికీ, రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఒకటైన కొమురవెల్లి మల్లన్న దేవాలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో చోటు ఇవ్వకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక గర్వకారణమైన ఈ పవిత్ర క్షేత్రాన్ని విస్మరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కోట్లాది భక్తులు దర్శనం కోసం వచ్చే ఈ ఆలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో చేర్చకుండా పక్కన పెట్టడం, భక్తుల మనోభావాలను అవమానపరచడమేనని అన్నారు. ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ ఆలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో తక్షణమే చేర్చాలని డిమాండ్ చేస్తూ, లేకపోతే భక్తుల ఆగ్రహాన్ని ఎదుర్కొనే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏర్పడుతుందని హెచ్చరించారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

- చించోలి, మహబూబ్ నగర్ హైవేపై గంటలు తరబడి ధర్నా
- ఒరినట్లు వేసి నెల గడిచిపోతుంది



**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** వరినాట్లు వేసి నెల రోజులు గడిచిపోతున్న ఇప్పటికీ పైరకు యూరియా చేయలేకపోవడంతో ఫైర్ ఎపుగా పెరగడం లేదని రైతులు ఆదోలన చెందుతున్నారు. సోమవారం ఉదయం 4గంటల నుండి యూరియా కోసం పడిగాపులు గసిన రైతులు యూరియా రాకపోవడంతో రోడ్ ఎక్కారు. ఉదయం 6 గంటల నుండి వెంకటరెడ్డి పల్లి గేటు దగ్గర దాదాపు రెండు గంటలుపాటు ధర్నా చేశారు. మరోవైపు నంచర్ల గేట్ లో పడిగాపులు గాసిన రైతులు దీంతో గంటలు తరబడి రైతులు రోడ్లపై బేస్మించుకు కూర్చోవడంతో రోడ్డుకు ఇరువైపులా వందలాది వాహనాలు నిలిచి ప్రయాణికులకు మరోవైపు ఉద్యోగులకు వెళ్లే ఉద్యోగులు విద్యార్థులు నాన్న అవస్థలువలచి వచ్చింది. నిత్యం మండలానికి యూరియా వస్తున్న ఎంత మేరకు సరిపోతుందని అధికారులు అంచనా వేయలేకపోతున్నారు. చివరకు సాయంత్రం 2 లారీల యూరియా రావడంతో కొంతమంది రైతులకు పంపిణీ చేశారు. మూడురోజులుకు సరిపడు రైతుల నుండి టోకెన్లు తీసుకున్నట్లు తెలుపుతున్నారు.

### భూ క్రయ, విక్రయాల ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన జారీ చేయడం ఏమనగా.. నేను **అమర్ ఖాన్ తండ్రి మోహిన్ అహ్మద్ ఖాన్,** ఆధార్ నెంబర్ 4003 2976 8756, గ్రామం గుంజేటి, మండలం న్యాల్ కల్, జిల్లా సంగారెడ్డి, తెలంగాణ. నా పేరున గల సర్వే నెం 107 ఓ లో 1 ఎకరా, 107 ఓ 2 లో 1 ఎకరా, 107 ఓ 3లో 10 గుంటల పట్టా భూమిని.. **శ్రీమతి షబానా బేగం భర్త గులాం అసద్ అహ్మద్,** పట్టణం / పంచాయతీ జల్పల్లి, ఇంటి నెంబర్ 2-246/1, ఆధార్ నెంబర్ 7273 2893 4573, జిల్లా కే.వి రంగారెడ్డి, తెలంగాణ వారికి విక్రయించడం జరిగింది. క్రయ విక్రయాల నేపథ్యంలో ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ చరవాణి నెంబర్ 7799877571కు నేరుగా సమాచారం లేదా ఫిర్యాదు చేసుకోవడంలో ఇలాంటి అభ్యంతరం లేదని ప్రకటనను జారీ చేయడం జరిగింది.

# ఏసీబీ వలలో మద్దూరు రెవెన్యూ అధికారి

**నారాయణపేట జిల్లా/బ్యూరో/ మద్దూరు సెప్టెంబర్ 8 (జనం సాక్షి)**



మద్దూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీస్ లో రెనివట్ల గ్రామానికి చెందిన ఒక రైతుకు సంబంధించిన ఐదు గుంటల భూమిని పాసుబుక్కులో ఎక్కించడానికి ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి 5000 లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు ఎంత వేడుకున్నా డబ్బులు ఇస్తే గాని పని జరగదు అని తెల్చి చెప్పగా, రైతు ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చారు. పక్కా ప్రణాళిక ప్రకారం సోమవారం మహబూబ్‌నగర్ ఏసీబీ డిఎస్పి బాలకృష్ణ, వారి సిబ్బంది కలిసి లంచం తీసుకుంటుండగా ఆర్ఐని పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు.

# భారీ శబ్దంతో పేలిన గ్యాస్ సిలిండర్

## పూర్తిగా ధ్వంసమైన ఇంటి పైకప్పు




**కౌడిపల్లి సెప్టెంబర్ 8,(జనంసాక్షి) :** గ్యాస్ సిలిండర్ లీకై స్లాబ్ బిల్డింగ్ నేలమట్టమైన సంఘటన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని ముట్రాజ్ పల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆకుల శ్రీనివాస్, అమ్మ శారదబాయ్, మృతి చెంది ఏడు నెలలు అవుతుంది ప్రతి నెల, నెలమాశికం జరిపే మాదిరిగా ఈనెల సోమవారం జరపడానికి బంధువులు సుమారు 20, 30 మందిని పిలిచి కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరిపనుల్లో వాళ్ళు నిమగ్నమయ్యారు ఇంతలో ఉన్నట్టుండి గ్యాస్ సిలిండర్ లీక్ అయింది. గ్యాస్ లీక్ ను గుర్తించిన శ్రీనివాస్, ఇంట్లో నుంచి అందరినీ బయటకు పంపించాడు. పంపించిన ఐదు నిమిషాలకే భారీ శబ్దంతో గ్యాస్ సిలిండర్ భారీ శబ్దంతో పైనున్న స్లాబ్ ని ఢీ కొట్టింది. గ్యాస్ పేలుడు దాటికి ఇంటి స్లాబ్ గజం పైకి లేచింది ఇంటి పైకప్పు సైడ్ గోడలు పేలుడు దాటికి కింద పడ్డాయి. ఇంట్లో ఫ్యాన్లు కరెంటు విచ్చినమయ్యాయి. బియ్యపు సంచులు వంట సామాగ్రి చెల్లాచెదురుగా ఎగిరి పడ్డాయి. పేలుడు శబ్దానికి ఇరుగుపొరుగు వారు భయంతో ఇండ్లలో నుంచి పరుగులు తీశారు. గ్యాస్ లీక్ అయిన శబ్దం అర కిలోమీటర్ వరకు వినిపించిందని గ్రామస్తులు తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ ఆస్తి నష్టం జరగడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాము నివాసం ఉంటున్న ఇల్లు కూలిపోవడంతో కుటుంబ సభ్యులు ఆవేదనకు గురవుతున్నారు. ఘటన స్థలానికి నర్సాపూర్ నుంచి ఫైర్ సిబ్బంది, కౌడిపల్లి నుంచి తాసిల్దార్ కృష్ణ, పోలీసులు వచ్చి గ్యాస్ పేలుడును పరిశీలించారు.

# కాంగ్రెస్ దురాశ వల్లనే యూరియా కష్టాలు

- బిజెపి కాంగ్రెస్ యూరియా ఇస్తే, రైతులు రోడ్ల మీదికొస్తురా?
- బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




**ఆసిఫాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణలో రైతులకు యూరియా కష్టాలకు కారణం కాంగ్రెస్ పార్టీ నాయకుల దురాశే కారణమని,వారి అత్యాశవల్లనే యూరియా సరఫరా సక్రమంగా జరగడం లేదని బి ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. కాగజ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు రైతులు యూరియా ఇవ్వాలని రోడ్డు పై బైఠాయించి నిరసన తెలుపుతుండగా,ప్రవీణ్ కుమార్ వారికి మద్దతుగా నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జులై,ఆగస్టు నెలలో టోకెన్లు ఇచ్చి ఇప్పటి వరకు యూరియా పంపిణీ చేయకపోతే రైతులు ఏమై పోవాలని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో రోజంతా పొలాల్లో పనిచేసుకోవాల్సిన రైతులు,రోడ్ల మీద,ఆఫీసుల ముందు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ యూరియా ఇచ్చామని, కాంగ్రెస్ పార్టీ యూరియా సరఫరా చేస్తున్నామని అబద్దాలు చెబుతున్నారని, యూరియ అందిన తర్వాత రైతులు రోడ్ల మీదికి ఎందుకొస్తారని ప్రశ్నించారు .కాంగ్రెస్ బిజెపి పార్టీలు అద్దాలతో రైతులను ఇంకెంతకాలం మోసం చేస్తారని నిలదీశారు.రైతులకు సక్రమంగా యూరియా పంపిణీ చేయకుండా, కాంగ్రెస్ బిజెపి నాయకులు రూ.700లకు ఒక యూరియా బస్తా బ్లాక్ లో అమ్ముకుంటూ దందాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ బ్లాక్ దందాలో వచ్చిన డబ్బుల మూటలను రేవంత్ సర్కార్ ఢిల్లీకి పంపుతుందన్నారు. యూరియా లారీ లోడ్ వచ్చినా,అది యూరియా కాదని అబద్దాలు చెప్పడం వెనుక బ్లాక్ దందాలే కారణమన్నారు.కనీసం రైతులకు అధికారులు తాగునీరు,షామియానాలు వేయించకుండా అధికారులు కుట్రపూరితంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు.యూరియా లారీలు వచ్చినా,మెషిన్స్ లేవని ఇవ్వడం లేదని,రైతులందరూ టోకెన్లు పట్టుకొని వచ్చారని జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడారు. రైతులకు యూరియా ఇచ్చేవారు ఇక్కడనుంచి కదిలేది లేదని స్పష్టం చేశారు.టోకెన్లు పట్టుకొని వచ్చిన రైతులందరికీ అందుబాటులో ఉన్న యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.రైతులందరితో కలిసి కార్యాలయంలోకి వెళ్లి వెంటనే యూరియా సరఫరా ప్రారంభించాలని కోరారు. అనంతరం రైతులతో మాట్లాడి యూరియా ఇస్తామని అధికారులు ఒప్పుకున్నారని,అందరూ ఓపికగా యూరియా తీసుకోవాలని సూచించారు.

కేసిఆర్ హయాంలో రైతులకు ఇలాంటి బాధలు ఎన్నడూ రాలేదన్నారు. బిఆర్ఎస్ రైతుల కంటికి నీరు రాకుండా సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకున్నదని గుర్తు చేశారు. మళ్లీ కేసిఆర్ పాలన వస్తేనే రైతులు సంతోషంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్,లెండుగురె శ్యాం రావు,కొంగ సత్యనారాయణ, మండల కన్వీనర్ పార్వతి అంజన్న,నియోజకవర్గ యూత్ కన్వీనర్ కాశిపాక రాజు,గోలెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు రాష్ట్రాల ఎంపీలు ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో

## సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వండి

**ఎంపీ మల్లు రవి**



**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** తెలుగు రాష్ట్రాల ఎంపీలు ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని ఎంపీ మల్లు రవి కోరారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు లోక్ తాంత్రిక్ అధ్యక్షులు ఎంపీ హనుమాన్ బెనివల్, అలాగే ఆజాద్ సోషలిస్టు కాసిరం పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ లు జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు పలికారని ఆయన తెలిపారు. మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఎంపీ.లు మన రాష్ట్రానికి చెందిన సుదర్శన్ రెడ్డి గారికి మద్దతు ఇస్తున్న నేపథ్యంలో మన తెలుగు వారికి తెలుగు ఎంపీ లు రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని మల్లు రవి కోరారు..

# అందుబాటులోకి కోకాపేట్ నియోపోలీస్ ట్రంపెట్

- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** కోకాపేట వద్ద నియో పోలీస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్‌ను సోమవారం నాడు సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. హెచ్ఎండీఏ నిర్మించిన నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాన్ని ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్ట్ చేస్తూ ట్రంపెట్‌ను నిర్మించారు. నియో పోలీస్ ప్రాంతంలో భారీగా రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులు నిర్మితమవుతున్నాయి. దీంతో నియోపోలిస్, కోకాపేట ప్రాంతంలో భారీగా ఐటీ కంపెనీలు తరలి రానున్నాయి. ఫ్యూచర్ ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ ట్రంపెట్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ ట్రంపెట్ జంక్షన్‌తో మోకిల్ల, శంకర్‌పల్లి ప్రాంతాలకు ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. నియో పోలీస్ నుంచి ట్రంపెట్ ద్వారా 20 నిమిషాల్లో ఎయిర్ పోర్ట్ చేరుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. అలాగే నియోపోలిస్ నుంచి పైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలికి ఈజీగా కనెక్టివిటీ- ఉంటుందని పేర్కొంటు-న్నారు. ఓఆర్ఆర్‌కు కనెక్ట్ చేసేందుకు నియోపోలిస్ వద్ద ట్రంపెట్‌కి రెండు చోట్ల టోల్ గేట్స్ ఏర్పాటు చేశారు. ఈ నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో.. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. కోకాపేట వద్ద నియో పోలీస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానికులు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో ఆయన వారికి అభివాదం తెలిపారు.

## సిఎం రేవంత్ రెడ్డిపై పరువునష్టం కేసు

- బీజేపీ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** సిఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పరువునష్టం దావా కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ భాజపా దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్‌రెడ్డి ప్రచారం చేయడంపై భాజపా పిటిషన్ దాఖలు చేసింది. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ ఉత్తర్వులను భాజపా సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా వాదనలు విన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని పేర్కొంది. కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వ్యాఖ్యానించింది.

## మహిళా ఆర్చర్ చికితకు సిఎం రేవంత్ అభినందన

- బంగారు పతకం సాధించేలా శిక్షణకు హామీ



**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** మహిళా ఆర్చరీ ఛాంపియన్ చికిత తనిపర్తిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. సోమవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చికిత తనిపర్తి మర్యాదపూర్వ కంగా కలిశారు. కెనడాలో జరిగిన 2025 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున బంగారు పతకం గెలుచుకున్న తొలి మహిళగా చికిత తనిపర్తి రికార్డు సృష్టించారు. ఈ నేపథ్యంలో సీఎంను ఆమె కలిశారు. ఒలింపిక్స్‌లో పతకం సాధించేందుకు ప్రభుత్వం తరపున పూర్తి శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చికితకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఇటీవల చైనాలోని షాంఘైలో జరిగిన సీనియర్ వరల్డ్ కప్ జట్టు రజత పతకాన్ని ఆమె సాధించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావు, శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, రాజేందర్ రావు తదితరులు చికిత వెంట ఉన్నారు.

### రోడ్డు విస్తరణలో భాగంగా

## సీఎం ఇంటి కాంపౌండ్ కూల్చివేత

**అందరికీ ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి**

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారు. రోడ్డు విస్తరణలో భాగంగా సీఎం ఇంటి కాంపౌండ్‌ను అధికారులు కూల్చారు. ఇందుకు సీఎం అడ్డుచెప్పక పోగా.. ఒక్క మాట కూడా మాట్లాడలేదు. సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం అయిన కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి ఇంటి కాంపౌండ్‌ను కూల్చారు. ఇంటి చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ మొత్తంను పడగొట్టారు. ఇందుకు సీఎం సహా ఆయన కుటుంబ సభ్యులు ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ విరీడియా వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జనాలు రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి అందరికీ ఆదర్శం', 'సీఎం తల్చుకుంటే అక్కడ రోడ్డు వేయడాన్నే ఆపేవారు, కానీ ఆలా చేయలేదు', 'ప్రజల శ్రేయస్సే సీఎం కోరుకున్నారు' అని కామెంట్స్ చేస్తున్నారు.

### వాహన కొనుగోలుదారులకు

# దసరా బొనాంజా

- జిఎస్టీ తగ్గించడంతో ఆగిపోయిన క్రయవిక్రయాలు
- దసరా నాటికి కొత్త వాహనాల కోసం ఎదురు చూపు

**ముంబై, ఆగస్ట్ 8 (జనంసాక్షి) :** అధిక ధరలతో ఆందోళన చెందుతున్న సామాన్యులకు కేంద్రం సవరించిన జీఎస్టీ భారం ఊరట కలిగిస్తుంది. కొత్తగా జీఎస్టీ మూడు స్లాబులుగా విభజించారు. పాత విధానంలో ఉన్న 12శాతం, 28శాతం స్లాబులను పూర్తిగా తీసివేస్తూ.. 5శాతం, 18శాతంతో పాటు విలాసవంతమైన వాటిపై 10శాతం జీఎస్టీని చేర్చుతూ కొత్త సంస్కరణలకు కేంద్రం తీసుకువచ్చింది. దీంతో వాహనరంగంలో మార్పులు కానరానున్నాయి. ప్రధానంగా అనేక రకాల వాహనాల ధరలు భారీగా తగ్గనున్నట్లు ఆటో మొబైల్ రంగ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. నిత్యావసర వస్తులపై పన్నుల భారాన్ని భారీగా తగ్గించింది. ప్రధానంగా హెయిర్ ఆయిల్ షాంపులు, నెయ్యి, చీజ్, నామ్కిన్లు, వంట పాత్రలు, తదితర వాటిపై ఉన్న 12శాతం, 18 శాతం జీఎస్టీని తగ్గించి 5శాతం జీఎస్టీ స్లాబులో చేర్చారు. అలాగే ఆరోగ్య జీవిత బీమాలపై గతంలో 18శాతం ఉన్న జీఎస్టీని పూర్తిగా తొలిగించి జీరో జీఎస్టీగా మార్చటం కూడా ప్రజలకు ఊరట కలిగించేవే. అలాగే ఆరోగ్యానికి సంబంధించిన దయాగ్నస్టిక్ కిట్లు, గ్లూకోమీటర్లు కళ్లద్దాలు కూడా జీరో జీఎస్టీ పరిధిలోకి రావటం మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరటగా చెబుతున్నారు. అలాగే విద్యకు సంబంధించిన మ్యాప్‌లు, పుస్తకాలు, క్రేయాన్‌లు, ఎరేజర్‌లు తదితర విద్య, విద్యార్థులకు సంబంధించిన వాటిపై గతంలో ఉన్న 5శాతం 12 శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించి, జీరో జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావటం పేద విద్యార్థులకు ఊరట కలిగించే అంశం. ఇక వీటితోపాటు అనేక ఎలక్ట్రికల్ ఉత్పత్తులతో పాటు ఇతర నిత్యావసర వస్తువులపై జారీగా జీఎస్టీ తగ్గింపులు చేస్తుండటంతో 22తేదీ కోసం కొనుగోళుదారులు ఎదురు చూస్తున్నారు.

# నేత్రదానానికి టీజీఎస్ ఆర్టీసీ తోడ్పాటు

- ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా కార్నియాల తరలింపు
- సరోజినిదేవి కంటి ఆసుపత్రితో టీజీఎస్ఆర్టీసీ ఒప్పందం




**హైదరాబాద్ (జనంసాక్షి) :** సామాజిక బాధ్యతలో భాగంగా నేత్రదానానికి టీజీఎస్ఆర్టీసీ తోడ్పాటు అందిస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సేకరించిన నేత్రాలను ఉచితంగా తమ బస్సుల్లో హైదరాబాద్‌కు తరలించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే 'నెట్‌వర్క్ టు సైట్' పేరుతో సరోజిని దేవి కంటి ఆసుపత్రితో టీజీఎస్ఆర్టీసీ ఒక ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్ మెహిదిపట్నంలోని సరోజిని దేవి కంటి ఆసుపత్రి ప్రాంగణంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఒప్పంద పత్రాలపై టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్.. ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి పరస్పరం మార్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం.. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నేత్రదాతల నుంచి సేకరించిన కార్నియాలను ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా హైదరాబాద్‌కు పంపిస్తారు. సేకరించిన కార్నియాలను ఐస్ బాక్స్‌లో భద్రపరిచి ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో వైద్య సిబ్బంది అందజేస్తారు. వాటిని తమ బస్సుల్లో హైదరాబాద్‌కు ఆర్టీసీ డ్రైవర్లు తీసుకువస్తారు. బస్సులు హైదరాబాద్ చేరుకోగానే సరోజిని కంటి ఆసుపత్రి సిబ్బంది వచ్చి వాటిని తీసుకుని ఐ బ్యాంక్‌లో భద్రపరుస్తారు. టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనర్ మాట్లాడుతూ.. పవిత్రమైన ఈ దాతృత్వ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని అన్నారు. 'నెట్‌వర్క్ టు సైట్' పై ఆర్టీసీ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. మృతి చెందాక అత్యంత విలువైన అవయవాలను మట్టిపాలు చేసేకన్నా అంధత్వంతో లోకాన్ని చూడలేని వారికి చూపునీయడం గొప్పకార్యమని ఆయన అన్నారు. భారతదేశంలో ప్రతి ఏటా 3 లక్షలకు పైగా మంది నేత్రాల కోసం ఎదురుచూస్తుంటే.. కేవలం 18 వేల మార్పిడిలు మాత్రమే జరుగుతున్నాయని గుర్తుచేశారు. మరణాంతరం నేత్రదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సరోజిని దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని మాట్లాడుతూ.. ఉచితంగా కార్నియాలను బస్సుల్లో ఉచితంగా తరలించేందుకు ముందుకువచ్చిన టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా కార్నియాలను సరోజిని కంటి ఆసుపత్రికి తీసుకువచ్చి రోగులకు అమర్చుతామని ఆమె చెప్పారు.

**నేత్రదాన ప్రతిజ్ఞ చేసిన సజ్జనర్**

ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనర్ నేత్రదాన ప్రతిజ్ఞ చేశారు. నేత్రదాన ప్రతిజ్ఞా పత్రంపై సంతకం చేసి సరోజిని దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదినికి అందజేశారు. అంతకుముందు నేత్రదానంలో కీలకపాత్ర పోషిస్తోన్న జీవన్‌దాన్ కోఆర్డినేటర్లు రియాజుద్దీన్, విశ్వరలింగం, అరుణ, శ్రీలతలను సన్మానించారు. ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లకు కార్నియాలను తరలించే ఐస్ బాక్స్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు, ఎన్‌పీసీబీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కళావతి, ప్రభుత్వ ఆసుపత్రి సిద్దిపేట సూపరింటెండెంట్ డాక్టర్ సంగీత, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ చీఫ్‌కు అలయ్ బలయ్ ఆహ్వానం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను హర్యానా మాజీ గవర్నర్, మాజీ ఎంపీ బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వకంగా కలిసి తన ఆత్మకథ 'ప్రజలే నా ఆత్మకథ' పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అక్టోబర్ 3న ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే 'ఆలయ్ బలయ్' కార్యక్రమానికి టీపీసీసీ చీఫ్‌ను దత్తాత్రేయ ఆహ్వానించారు. ప్రేమ, ఆప్యాయత, సోదరభావాన్ని చాటే ఈ ప్రత్యేక సాంస్కృతిక సమ్మేళనం ఎంతో గొప్పదని మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు.

## ట్రంప్ పాదరసం లాంటి వాడు

- ఎప్పుడు ఎలా మాట్లాడుతాడో చెప్పలేం
- ట్రాంప్ వ్యాఖ్యలపట్ల జాగ్రత్తగా ఉండాలి
- కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ సూచన



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** ట్రంప్ పాదరస స్వభావం కలిగిన వ్యక్తి అని థరూర్ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అభివర్ణించారు. అధ్యక్షుడు, ఆయన సిబ్బంది చేసిన అవమానాలు చాలా ఉన్నాయన్నారు. భారత్, అమెరికా సంబంధాలపై ట్రంప్ సానుకూలంగా మాట్లాడగానే ప్రధాని నరేంద్రమోదీ స్పందించ డంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని త్వరగా స్పందించినప్పటికీ, రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు చేయాల్సిన తీవ్రమైన మరమ్మతులు మిగిలే ఉన్నాయన్నారు. ట్రంప్ కొత్త స్వరాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నామని తెలిపారు. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం అనే ప్రాథమిక సంబంధం గురించి విదేశాంగ మంత్రి కూడా నొక్కి చెప్పారు. అది ఇప్పటికీ అలాగే ఉంది. అదే మనం ఇవ్వాల్సిన ముఖ్యమైన సందేశం. రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు కలిసి పరిష్కరించుకోవాల్సిన తీవ్రమైన అంశాలు కొన్ని ఉన్నాయని నేను భావిస్తున్నాను. ట్రంప్ కొత్త స్వరాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నాను. భారతీయులు ఎదుర్కొన్న వాస్తవ పరిణామాలు చాలా ఉన్నాయి. కాబట్టి అంత త్వరగా క్షమించలేరు. ఆ పరిణామాలను అధిగమించాల్సి ఉందని థరూర్ మాట్లాడారు. భారత్ విషయంలో తప్పు చేశానని ట్రంప్‌నకు అర్థమైంది కాబట్టే స్వరం మార్చారని ఇండియా మాజీ దౌత్యవేత్త కేపీ ఫాబియన్ అన్నారు. దూకుడుగా ముందుకెళ్లి తప్పు చేసినట్లు ట్రంప్ గ్రహించారని పేర్కొన్నారు. రష్యా చమురుకొంటే 25 శాతం అదనపు సుంకం విధించడం ట్రంప్‌నకు ఆశించిన ఫలితం ఇవ్వలేదన్నారు. 'ట్రంప్ వ్యాఖ్యలకు తగినట్లుగా ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. కానీ, దీనితోనే వివాదం ముగిసిపోయిందనే నిర్ధరణకు రాకూడదు' అని ఫాబియన్ చెప్పారు.

### ఉపరాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా బిజెపి ఎంపిలకు దిశానిర్దేశం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్8 (జనంసాక్షి) :** ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బిజెపి పక్కా ప్లాన్‌తో సిద్దమయ్యింది. తమ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ఓటేసే అభ్యర్థల జాబితాతో కసరత్తు చేసింది. మంగళవారం ఎన్నక జరగబోతున్న తరుణంలో భాజపా నాయకత్వం ఆ పార్టీ ఎంపీలకోసం ఆదివారం పార్లమెంటు-ఆవరణలోని జీఎంసీ బాలయోగి ఆడిటోరియంలో వర్క్‌షాప్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీతోపాటు-భాజపాకు చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలంతా పాల్గొన్నారు. మోదీ సాధారణ ఎంపీ తరహాలో చివరి వరుసలో కూర్చొని సీనియర్ నేతలు చెప్పిన విషయాలను శ్రద్ధగా ఆలకించారు. జీఎస్టీ రేట్లు తగ్గించి సామాన్యులకు ఊరట కల్పించినందుకు ఎంపీలు ఆయన్ను అభినందిస్తూ తీర్మానం చేశారు. ఎంపీల ప్రశంసలను వినమ్రంగా స్వీకరిస్తూ.. తాను కూడా అందరిలానే సాధారణ కార్యకర్తనని ప్రధాని తెలిపారు. సామాజిక మాధ్యమాలను బలంగా ఉపయోగించుకోవడం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంపై దృష్టి సారించాలని ఎంపీలకు సీనియర్ నేతలు సూచించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఎన్డీయే ఎంపీలను సిద్ధం చేసేందుకు మాక్ పోలింగ్ కూడా భాజపా నిర్వహించనుంది. పరాష్ట్రపతి ఎన్నిక మంగళవారం జరగనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలో ఓటు వేయాల్సిన పద్ధతిని, పాటించాల్సిన విధివిధానాలను వివరించనున్నారు.

## మావాడు రాజకీయాల్లో వస్తున్నాడు

- కొడుకుతో కలసి ఉల్లి మార్కెట్ సందర్శించిన షర్మిల

**కర్నూలు, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** అవసరమైనప్పుడు తన కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తేల్చేశారు. కర్నూల్ ఉల్లి మార్కెట్ సందర్శించిన సందర్భంలో షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. క్వింటా ఉల్లి రూ.600 ధర కూడా పలకడం లేదన్న షర్మిల.. గతం సంవత్సరం క్వింటా ఉల్లి రూ. 4500 ఉందని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా రూ. 1200 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం చెప్తోందని.. అయితే రైతులు ఆరు వందలకే ఎందుకు అమ్ముకుంటున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. క్వింటా ఉల్లి రూ. 1200 లకు ఏ ఒక్క రైతు నుంచి కొనుగోలు చేయడం లేదని షర్మిల అన్నారు. ప్రభుత్వం క్వింటా ఉల్లి 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నంకు పాల్పడిన ఇద్దరు ఉల్లి రైతులపై కేసులు పెట్టారని షర్మిల ఎద్దేవా చేశారు. ఇలా ఉండగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్న షర్మిల, తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి సైతం రాజకీయ రంగంలోకి ప్రవేశించనున్నట్లు- ప్రకటించారు. ఈ ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ముఖ్యంగా వైసీపీ పార్టీ మీద ఈ ప్రకటన ప్రభావం బాగానే చూపుతోంది.

# క్రీడలను విస్మరించిన కార్పోరేట్ స్కూళ్లు

- ఇరుకు గదుల్లో బోధనతో మానసిక ఒత్తిడి



**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. క్రీడలకు అవకాశం లేకుండా చదువులు కొనసాగుతున్నాయి. పైరవీలుచేసి అనుమతులు తెచ్చుకుంటున్న కార్పోరేట్ విద్యాసంస్థలు అపార్ట్‌మెంట్ లాంటి గదుల్లో చదువులు కొనసాగిస్తూ, క్రీడలను విస్మరించాయి. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్స హించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలు లేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపించడం లేదు. దానికి కారణాలు కూడా లేకపోలేదు. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాలూ ఉన్నాయి. విద్యా సంస్థలు సైతం వీటిని ప్రోత్సహించడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి.

## ఎపిలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలు

- టిటిడి ఇవోగా మరోమారు అశోక్ కుమార్ సింఘాల్
- జిఎడి కార్యదర్శిగా శ్యామలారావు నియామకం

**అమరావతి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్‌లో 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ ఈఓ శ్యామలరావును బదిలీ చేసింది. ఆయన స్థానంలో టీటీడీ ఈఓగా అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించారు. గతంలోను సింఘాల్ టిటిడి ఇవోగా పనిచేశారు. మరోమారు ఆయనకు అవకాశం ఇవ్వడం గమనార్హం. ఇకపోతే శ్యామలరావును సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా నియమించారు. గవర్నర్ ప్రత్యేక కార్యదర్శిగా అనంత్‌రామ్‌ను బదిలీ చేశారు. రెవెన్యూశాఖ (ఎండోమెంట్) కార్యదర్శిగా ఎం.హరిజవహర్‌లాల్‌ను నియమించారు. ఆ స్థానంలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వాద్రేవు వినయ్ చంద్‌ను రిలీవ్ చేసింది. అటవీ, పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండేను నియమించింది. మైనార్టీ, సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్‌ను బదిలీ చేసింది. ఫ్యాక్టరీస్, బాయిలర్స్ అండ్ ఇన్సురెన్స్, మెడికల్ సర్వీసెస్ కార్యదర్శిగా ఎం.వి.శేషగిరి బాబు బదిలీ చేసింది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370